Vol. 1
No 2

22nd March, 1977
(Tuesday)
1 Chaitra, 1899 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 7 |
| Written Answers to Questions (Starred) | 34 |
| Condolence Motions | |
| re Demise of Shri Ali Yawar Jung, Governor of Maharashtra. | 35 |
| re Demise of Shri Kanchanapalli Venkata Rama Rao, Former Member of the A P. Legislative Assembly | 39 |
| re. Demise of Shri K Krishna Rao, Former Member of the Andhra Pradesh Legislative Assembly | 39 |
| Papers laid on the Table | |
| 1 The Andhra Pradesh Prevention of Begging Ordinance, 1976 | 42 |
| 2 The Andhra Pradesh Agricultural University (Third Amendment) Ordinance, 1976 | 42 |
| 3 The Andhra Pradesh Prohibition of Cow Slaughter and Animal Preservation Ordinance, 1976. | 42 |
| 4. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Ordinance, 1977 | 42 |
| 5 The Andhra Pradesh Board of Revenue (Replacement by Commissioners) Ordinance, 1977 | 42 |
| 6 The Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1977 | 42 |
| 7 The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Ordinance, 1976. | 43 |


[Contd on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1978

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Second Day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 22nd March, 1977

The House met at Half - past Eight of the clock

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Sitting up of a Training Centre to Train workers for the Steel Plant at Vizag

1—

*7880 Q—Sri P Sanyasi Rao (Visakhapatnam II) — Will the Chief Minister be pleased to state

(a) whether there is any proposal before the Government to set up a training centre to train workers for the steel plant at Visakhapatnam; and

(b) if so, when?

The Minister for Finance (Sri P Ranga Reddy) on behalf of the Chief Minister —(a) Yes Sir There is a proposal to provide necessary facilities to train workers for the Steel Plant at Visakhapatnam by the Steel Authority of India Limited.

(b) The commencement and phasing of training programme will be known after the Detailed Project Report is ready The Detailed Project Report is expected shortly

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుకొండ) :—అధ్యక్షా, విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ ప్రాజక్టు రిపోర్టు సబ్మిట్ కాలేదన్నారు దశాబ్దం పూర్తి అవుతుంది, అది వస్తుందా? ప్రభుత్వ సెక్టరులో పెద్ద యిండస్ట్రీస్ డిస్కరేజ్ చేస్తామనే డైరక్షన్

---

An asterisk before the name indicates confirmation by the Member

కనపడుతుంది, మరి ప్రభుత్వ వుద్దేశం ఏమిటి ? ఎప్పుడు కన్‌స్ట్రక్షన్ కొరకు ప్రారంభోత్సవం చేస్తారు ?

శ్రీ పి రంగారెడ్డి .—అది వస్తుంది. రావాలనే దానిలో ఎటువంటి సందేహం లేదు. ప్రాజక్టు రిపోర్టు తయారుచేయుడానికి స్టీలు అథారిటి ఆఫ్ యిండియా దస్తూర్ అండ్ కంపెనీవారిని (కన్సల్టేటివ్ యింజనీర్సు) పెట్టారు వారు డిటేల్డ్ రిపోర్టు సబ్మిట్ చేయవలసి వుంది అది త్వరలో పూర్తి అవుతుందనే ఆశ వుంది

శ్రీ పి సన్యాసిరావు అధ్యక్షా, వస్తుంది అన్నారు, నమ్ముదామండి అయితే యీలోగా వెంటనే శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రికమెండు చేస్తారా ? ఐ టి ఐలో 50 60 మందికి శిక్షణ యివ్వడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ పి. రంగారెడ్డి :—దస్తూర్ అండ్ కంపెనీవారు ప్రాజక్టు రిపోర్టు యిచ్చిన తరువాత ఏ ఏ ట్రేడ్సులో ఎటువంటి శిక్షణ యివ్వాలనేది తెలుస్తుంది, ఎంత మందికి యివ్వాలి అనేది తెలుస్తుంది, ఎక్కడ ఎవరు అవసరమయ్యేదికూడా అప్పుడు గ్రహించడానికి వీలు అవుతుంది అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని ట్రేనింగు కార్యక్రమం ఫేజుగా జరగాలి కొంతమందికి అక్కడవుండే ఐ టి ఐలో శిక్షణ యిచ్చే కార్యక్రమం స్టేటు గవర్నమెంటు తలపెడుతుందా అని అడిగారు, ఆ విషయం ఆలోచన చేద్దాము

శ్రీ యం నాగిరెడ్డి (గురజాల) ·—జనతా పార్టి ఎన్నికల ప్రణాళికలో కీ యిండస్ట్రీస్ హెవి యిండస్ట్రీస్ పబ్లిక్ సెక్టరులో రావని చెప్పారు, మరి అది అధికారములోకి వచ్చింది అందువల్ల విశాఖపట్నం స్టీలు ప్లాంటు కొరకు రాబోయే కేంద్ర ప్రభుత్వమునకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అది వచ్చేందుకు కృషి చేస్తుందా ?

శ్రీ పి. రంగారెడ్డి —అలు లేదు, చూలు లేదు, రావచ్చు వచ్చిన తరువాత వారి కార్యక్రమం తెలుస్తుంది

శ్రీ వంకా సత్యనారాయణ :—వారికి మెజారిటి వచ్చింది అలు లేదు, చూలు లేదు, ఏమిటీ, ప్రసవించడమే

Sri A Sriramulu (Eluru) —Sir, Selam Steel Plant sector has been given priority and the centre has made allocation of amounts also to it When that is the situation, what steps were taken by our State Government to impress upon the Centre for allocation of amount to the Steel Plant at Visakhapatnam ?

Sri P Ranga Reddy ·—We have been repeatingly asking the Centre to treat this plant on par with other Steel Plants in the country. What all steps that the State Government could possibly take, have been taken by our Government

Sri A Sriramulu:—What are those steps ?

శ్రీ యం. నాగిరెడ్డి —అలు లేదు, చూలు లేదు అని వదిలి వేశారు. నా ప్రశ్నకు జవాబు రాలేదు

Mr Speaker —All the steps that the State Government could take have been taken.

Sri A Sriramulu —Please let us know atleast one step that has been taken by the State Government

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురము) —అధ్యక్షా, మంత్రిగారు, దస్తూర్ అండ్ కంపెనీవారిని ప్రాజెక్టు రిపోర్టు కొరకు అడిగామన్నారు, యీ జెస్టేషన్ పీరియడ్ ఎన్నిరోజులు? దానికి డెడ్‌లైను ఏమైనా ఫిక్స్ చేశారా? ఎప్పుడు అడిగినా వస్తుందని చెబుతారు.

శ్రీ పి రంగారెడ్డి —అది మన ప్రభుత్వం చేసే కార్యక్రమం కాదు స్టీలు అథారిటీ ఆఫ్ యిండియా వారికి అప్పగించారు. వారు కన్సల్టేటివ్ యింజనీర్సు అయిన దస్తూరీ అండ్ కంపెనీ వారికి యిచ్చారు డెడ్‌లైన్ ఫిక్స్ చేసేది మన ప్రభుత్వానికి లేదు

Sri Kudipudi Prabhakara Rao —What is the latest position regarding the report of the Dastoor & Company?

Sri C V K Rao —As things stand, there is a possibility of forming a new Government at the Centre Will the Chief Minister go to Delhi and discuss with the new Government and finalise the Vizag Steel Plant issue? Could the Finance Minister assure us that way?

Sri P. Ranga Reddy —Whatever Government that may be at the Centre, this Government will take care of the interests of the State. This Government will take all possible steps for the early implementation of the sanctioned schemes viz, Steel Plant established at Vizag

శ్రీ సి హెచ్ పరశురామ నాయుడు (పార్వతీపుర): —అధ్యక్షా, దస్తూర్ అండ్ కంపెనీకి రెఫర్ చేశామన్నారు. ఎంతకాలం క్రిందట రెఫర్ చేశారు? ఎన్నాళ్ల నుండి పెండింగ్‌లో వుంది? యాక్షన్ తీసుకుంటున్నామన్నారు మొత్తంమీద చాలా కాలం అయింది కొన్ని స్టెప్స్ అయినా స్పెసిఫై చేస్తారా?

(No reply

Completion of Land Acquisition work for
Installation of Steel Plant at Vizag

2—

*9296 Q —Sri Nallapareddi Srinivasul Reddi — Will the Chief Minister be pleased to state

(a) whether the land acquisition work for installation of steel plant at Visakhapatnam has been completed

(b) whether the State Government have provided water, power and other infrastructural facilities; and

(c) when will the project be taken up and completed?

Sri P Ranga Reddy —

(a) No, Sir

(b) Active steps are being taken to provide water, and other facilities

(c) The Detailed Project Report under preparation is awaited by the Government of India Investment decisions and the construction schedule will be decided, only after the Detailed Project Report is received and examined by Government of India

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) —అధ్యక్షా, భూమి సేకరణ కార్యక్రమం 1975 మార్చిలో పూర్తి చేస్తామనే కేంద్ర ప్రభుత్వ వాగ్దానం వుంది మరి యిప్పటికి భూమి సేకరణ కార్యక్రమం పూర్తి కాకుండ వుండదానికి కారణాలేమిటి ?

శ్రీ పి రంగారెడ్డి :—భూమి సేకరణ కార్యక్రమం యిలా వుంది ఇంత వరకు 5,355 ఎకరాల 21 సెంట్లు భూమి ఎక్వాయిర్ చేయడం, స్వాధీనం చేయడం జరిగింది. అంతేగాకుండా 3477 ఎకరాల 18 సెంట్ల భూమి ప్రభుత్వ భూమి వుంటే అదికూడా యివ్వడం జరిగింది అదనంగా దానికి మించి యింకా 8,734 ఎకరాల 49 సెంట్లు అవసరముంటుందని చెప్పడం జరిగింది, దానిని యిప్పుడు ఎక్వాయిర్ చేసే ప్రోసెస్ జరుగుతున్నది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —నీరు, విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం విషయములో రాష్ట్ర ప్రభుత్వం యిప్పటివరకు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి ? ప్రాజక్టు సవరించబడిన అంచనాలు ఎంత ? ప్రాజక్టు రిపోర్టు ఎప్పుడు అందుతుంది ?

శ్రీ పి రంగారెడ్డి —అధ్యక్షా, నేను మనవిచేసాను, ఇంకా ఆ ప్రోజక్టు రిపోర్టు
8-40 a m తయారౌతున్నది అది పూర్తిగా తయారైన తరువాతే దాని అంచనా తెలుస్తుంది. భూమికి సంబంధించిన వివరాలు తెలియజేసాను గోదావరి డైవర్షన్ స్కీమును తయారు చేయడం జరిగింది, మొట్టమొదట 1975లో 13 40 కోట్ల రూపాయలు అవుతుందని అనుకున్నాము. కాని లేటెస్టు ఎస్టిమేట్సు ప్రకారము సుమారు 37 60 కోట్ల రూపాయల వరకు అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. వారి మంజూరు వచ్చిన అనంతరం దానిని చేపట్టడం జరుగుతుంది

శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్టణము-2) :—5355 ఎకరాల భూమి ఎక్వాయిర్ చేసినట్లు మంత్రిగారు చెప్పారు. వారికి అవార్డ్సు పాస్ చేసారు కాని మొత్తం రైతులందరికీ ఇచ్చారా ? ఇవ్వని కారణంచేత బ్యాంకులనుండి కాని ఇతరులనుంచి కాని అప్పులు దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి రైతులు కాని స్థానిక ఎమ్ ఎల్ ఎ. కాని మెమోరాండం ద్వారా తీసుకొని వచ్చారా ? స్టీల్ అథారిటీకి 3.477 ఎకరాల బంజరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసిందని మంత్రిగారు చెప్పారు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వలేదు. ఎక్విజిషనుకు సంబంధించి సెంట్రల్

గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బు ఇచ్చింది ఆ డబ్బులో ఎంత ఎక్విజిషను కోసం ఖర్చు పెట్టారు ?

శ్రీ పి రంగారెడ్డి —ఎక్వయిర్ చేసిన 5 వేల ఎకరాల చిల్లర భూమికి కంపెన్సేషన్ ఇచ్చారా అని గౌరవ సభ్యులు అడిగారు 1,12 85,300 రూపాయల వరకు లాండు ఎక్విజిషను కొరకు చెల్లించడం జరిగింది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన మొత్తమును చెల్లించడం జరిగింది ఎక్కడైనా ఒకరిద్దరు రైతులకు ఇవ్వలేదేమో.

శ్రీ పి సన్యాసిరావు — అధ్యక్షా మంత్రిగారు తప్పుడు రిపోర్టు ఇస్తున్నారు. వందల కొలది రైతులకు అవార్డ్సు పాస్ చేసి ఇవ్వలేదు మంత్రిగారు ఒకరిద్దరు రైతులు ఉన్నారేమో అంటున్నారు, కాని వందల కొలది రైతులు ఉన్నారు.

Sri P Ranga Reddy —The Government has released a sum of Rs 1,12 85,300 so far to meet the expenditure of land acquisition and that has been paid

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపురము):—అధ్యక్షా, మొదటినుంచి ఆంధ్రులు సేవ చేయడమే కాని ఫలితాలు అనుభవించడం లేదు మద్రాసువారు మాత్రం త్యాగాలు చేయకుండానే ఏదైనా సంపాదించుకొంటున్నారు కాబట్టి ఈ సేలం ప్రాజక్టు విషయంలో ఈ హౌసు ఒపీనియన్ తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎమ్ నాగిరెడ్డి — అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ మంత్రిగారు సమాధానం చెబుతూ ఏక్కడైనా ఒకరిద్దరు రైతులు ఉన్నారేమో అని అన్నారు. 200 పై చిలుకు రైతులు ఉన్నారు. దీనిని విచారిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— దీనిలో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ — 1972వ సంవత్సరంనుంచి ఒక కోటి పై చిలుకు డబ్బు ఇచ్చారు యాక్చువల్‌గా ఎంతమంది రైతాంగంయొక్క భూమిని తీసుకున్నాము, ఎంతమందికి అవార్డ్సు పాస్ చేసాము ఆ అవార్డ్సు ప్రకారం ఎంతమందికి డబ్బు ఇచ్చాము, ఇంకా ఎంతమందికి ఇవ్వాలి అనే వివరాలు చెబుతారా ?

శ్రీ పి రంగారెడ్డి — ఆ వివరాలకు ప్రత్యేకమైన ప్రశ్న అవసరం.

శ్రీ వంకా సత్యనారాయణ — పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా. క్వశ్చన్ అడ్మిట్ అయిన తరువాత దానికి సంబంధించిన సమాచారము సంతటిని సేకరించుకొని మంత్రిగారు హౌసుకు రావలసి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు.

Reorganisation of Traffic Police in the City

3—

*8940 Q —Smt J Eshwari Bai (Yellareddy):— Will the Chief Minister be pleased to state

(a) whether any steps have been taken by the City Police Commissioner to reorganise the Traffic Police in the City, and

(b) if so, the particulars of scheme?

Sri P Ranga Reddi -(a) Yes Sir The City Traffic Police Branch has been reorganised and orders issued

(b) The particulars of the scheme are as follows—

1 Change over of the post of an Assistant Commissioner of Police of Category-III to Category-II

2 Creation of new Traffic Circles called

i) Tank Bund Traffic Circle, and

ii) Nimboli Adda Traffic Circle

3 Renaming the existing Traffic Police Stations, Western Area Traffic Police Station as Bansilalpet Traffic Police Station, Eastern Area Traffic Police Station as Monda Market Traffic Police Station, Kachiguda Traffic Police Station as Nimboli Adda Traffic Police Station

4. Creation of new Traffic Police Station at Sanjeevareddy Nagar.

5. Creation of a Traffic Cell to study the road conditions and suggest improvements in traffic conditions area-wise

6 Creation of 2 posts of Inspectors Crime-I, and Crime-II for investigation of I P C cases and

7. Abolition of the posts of 11 Assistant Sub-Inspectors and 123 Police Constables and creation of posts of 3 Circle Inspectors, 22 Sub-Inspectors, 70 Head Constables and 3 Followers

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, అక్కడక్కడ కొత్త పోలీసు స్టేషన్లు తెరిచామని మంత్రిగారు చెప్పారు. 20 సంవత్సరాల క్రితం ఉన్న పోలీసు వారే ఇప్పుడు ఉన్నారు కాని జనాభా రేషియోలో ఈ పోలీసుల సంఖ్య పెరగడం లేదు. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారికి కూడా వ్రాసాను అక్కడక్కడ పోలీసు స్టేషను పెట్టడం కాకుండా జనాభా ప్రకారం పోలీసులను పెంచుతారా లేదా? ఇదివరకు ఉన్న పోలీసు స్టేషనులను మాత్రమే ఉంచుతారా?

శ్రీ పి. రంగారెడ్డి —అందుకనే పోలీసు కానిస్టేబుల్సును తగ్గించి ఆ డ్యూటీసును హెడ్ కానిస్టేబుల్సు మంచిగా చేయగలుగుతారనే ఉద్దేశ్యంతో వారికి అప్పగించడం జరిగింది ఈ రివైజు స్కీములో వారు కట్టుదిట్టంగా చేస్తారని ఆశిస్తున్నాము

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఒక పోలీసు స్టేషనులో ఎంతమంది కానిస్టేబుల్స్ ఉండాలి ?

Mr. Speaker :—All those details, he cannot give.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా జనాభా రేషియో ప్రకారం పోలీసు స్టేషనులను పెంచకపోతే ఎలాగ ?

(జవాబు లేదు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—టాంకు బండుమీద ఒక పోలీసు స్టేషను పెడతామని మంత్రిగారు అన్నారు. టాంకుబండును వన్ వే ట్రాఫిక్ చేసారు. టాంకుబండుకు క్రింద ఉన్నటువంటి 18 అడుగుల రోడ్డును టు వే ట్రాఫిక్ చేసారు. ఇలాగ 60 అడుగుల ఉన్న టాంకుబండ్ రోడ్డును వన్ వే ట్రాఫిక్ చేసి క్రింద ఉన్న 18 అడుగుల రోడ్డును టు వే ట్రాఫిక్ చేయడంవల్ల ఎక్కువ యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. అందుచేత టాంకుబండ్ రోడ్డును డబుల్ వే రోడ్డుగా చేయిస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇక్కడ రోడ్డు నిర్మాణం కార్పొరేషన్ చూస్తుంది. ట్రాఫిక్ కంట్రోల్ చేయడం పోలీసు చూస్తుంది. Any way I take that information Sir, and will look into it. 8-50 a.m.

శ్రీ జి. కోటయ్య (చీరాల):— అధ్యక్షా, చదువుకొన్న ఆడవాళ్లలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. ట్రాఫిక్ కంట్రోల్ కోసం ఆడ పోలీసులను నియమించే ఆలోచన ఏమైనా ఉన్నదా ?

శ్రీ పి. రంగారెడ్డి :—కొన్ని కొన్నిచోట్ల ఆడ పోలీసులను నియమిస్తున్నాము.

శ్రీ డి. వెంకటేశమ్ (కుప్పం) :—హైదరాబాదులో ట్రాఫిక్ రూల్సు బొత్తిగా పాటించడం లేదు. పోలీసులకు ప్రత్యేకమైన తర్ఫీదు ఇచ్చి రీ-ఆర్గనైజేషన్ చేసి ఏ పద్ధతిలో పెడితే బాగుంటుందో ఏమైనా స్టడీ చేసారా ?

శ్రీ పి. రంగారెడ్డి :—అటువంటి అభిప్రాయం కలిగింది. కనుకనే ప్రత్యేకంగా creation of a traffic cell to study the road conditions and suggest improvements in traffic conditions area wise" ఆ సెల్ ఆ కార్యక్రమాన్ని చేపడుతుంది. వారు ఇచ్చిన సూచనల ప్రకారం ఏమి చర్యలు తీసుకోవాలో అవి ప్రభుత్వం తీసుకొంటుంది.

Sri A. Sreeramulu :—One strange phenomenon is the presence of stray animals in busy thoroughfares. What is the action taken by the traffic police and is this reorganisation going to prevent atleast this, though not any thing else ?

Sri P. Ranga Reddy :—I hope that this reorganisation will certainly take that into consideration.

LINKING OF RIVERS GODAVARI, VAMSADHARA & NAGAVALI

4—

*8905 Q.—Sri P V Ramana (Anakapalli) —Will the Chief Minister be pleased to state ,

(a) whether there is any proposal to link the rivers Godavari, Vamsadhara and Nagavali,

(b) if so, whether the Government ordered for investigation

(c) the progress made in this regard, and

(d) if not the reasons therefor ?

The Minister for Medium Irrigation (Sri V. Krishna Murthy Naidu): (a) No, Sir

(b) Does not arise

(c) Does not arise.

(d) Does not arise

శ్రీ పి వి. రమణ — అధ్యక్షా, గోదావరి మళ్లించినప్పటికీ కూడా ఒక్క విశాఖపట్టణం జిల్లాలో రెండు తాలూకాలకు ఉపయోగపడుతుంది. లిమిట్ చేస్తే రెండు జిల్లాలకు ఉపయోగపడుతుంది దానిని ఏమైనా ఆలోచించారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— వంశధార కలపడం గురించి అడిగారు ఎక్స్ప్లొరేషన్ చేసిన తర్వాత పోలవరం వేరీజ నిర్మించిన తర్వాత గ్రాఫిక్ కెనాల్ 100 మైళ్లు దాటిన తర్వాత 100 అడుగుల లిఫ్టు చేసినట్లయితే విశాఖపట్టణం జిల్లా అంతా కలుస్తుంది శ్రీకాకుళం జిల్లాలో వేదవతి నది దగ్గరనుంచి హెచ్. ఎల్. పొరన్ కలుస్తుంది Proposals are under exmination and we are hopeful that we will succeed in it

MODERNISATION OF IRRIGATION SYSTEM

5—

*8546 Q —Sri A Sriramulu —Will the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to modernise the Irrigation system of the State with particular reference to Godavari and Krishna, and

(b) if so, the details of the scheme, the steps taken by the Government for its speedy implementation ?

Sri V Krishnamurthy Naidu —(a) & (b) Answer is placed on the table of the House

(a) Yes, Sir There is a proposal to review the following completed projects and prepare modernisation Project Reports for each of them:

1 Krishna Delta Irrigation system

2 Godavari Delta Irrigation system.

3 Kurnool-Cuddapah Canal Irrigation system.

4 Nizamsagar project , and,

Pennar system

Out of the above, modernisation of the Krishna and Godavari Systems were taken up in the first instance

(b) Out of the above five schemes ordered, action is being taken for preparing Modernisation reports of Krishna-Godavari Deltas in the first instance by creating a Modernisation Cell & utilising its services The proposal for modernisation of Krishna-Godavari Delta Systems mainly envisage the following aspects

(1) Conservation of Water (a) by minimsing conveyance losses through lining of the Irrigation canals and channels wherever found necessary and (b) by training farmers in judicious Water application to the crops on the field.

(2) Maximisation of Agricultural production from the available land and water resources, through improved agricultural practices and introduction of a multiple Cropping pattern to suit the Agro-climatic conditions in the Krishna-Godavari areas

(3) Improvements to the Irrigation system to supply adequate water in time to the increased ayacut areas of Krishna Godavari deltas and enable completion of transplantation sufficiently early to achieve optimum crop yields

(4) Conjuctive use of ground water with canal water and re-use of drainage water to augment canal supplies for raising early nurseries and advancing if transplantation operations particularly over the tail and ayacut areas of Krishna-Godavari Deltas

(5) Improvements to communication of facilities by formation of ayacut service roads and construction of Bridges wherever necessary in Krishna-Godavari Deltas

(6) Further improvements to the drinage system in Krishna-Godavari Deltas

(7) On-Farm development works through land levelling, provisition of necessary water courses and farm drains in Krishna-Godavari Delta areas

(8) Creation of infra-structure facilities such as, storage and marketting facilities, Agro based industries, floors, farm machinery etc.

The question of speedy implemantation will arise only after the project report is finalised and sanctioned

Sri A Sreeramulu — In the written answer we are told that a moderanisation cell has been created When was this set up and what is the time limit prescribed for preparation of this project report?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — అధ్యక్షా 1974 అగస్టు 20 వ తేదీన స్కీము సేంకన్ ఇచ్చారు అప్పటినుంచి మోడ్రనైజేషన్ సెల్ ఫారం చేసి ఒక ఎస్ ఇ.సి వేసి గోదావరి డెల్టాకు ఒక యూనిట్ కృష్ణా డెల్టాకు ఒక యూనిటు పెట్టారు, దాంట్లో వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరక్టరు దానికి సంబంధించిన స్టాఫు అంతా ఎక్స్‌పెరిమెంటు చేసారు కృష్ణా డెల్టా రిపోర్టు 60 కోట్ల రు లకు తయారు చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది

శ్రీ వై వెంకటరావు (వేమూరు) — అధ్యక్షా, నాగార్జునసాగర్ ఏరియాక్రింద దాదాపు 6, 7 లక్షల ఎకరాల మాగాణి ఉన్నప్పటికి మురుగు అంతా వచ్చి లేక్ లాగా తయారు అవుతోంది దానికి ఏమైనా సపరేట్‌గా డ్రయినేజ్ పథకం ఏర్పాటు చేసే ఆలోచన ఈ మోడ్రనైజేషన్‌లో ఉన్నదా ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — అయిదు ప్రాజక్టులు ఉన్నాయి కృష్ణా డెల్టా ఒకటి, గోదావరి డెల్టా ఒకటి, కడప కర్నూలు కాల్వ ఒకటి, నిజాంసాగర్ ఒకటి అన్నిటికి మోడ్రనైజేషన్ ఇంప్లిమెంటు చేయాలని ఉద్దేశ్యం కాని ప్రస్తుతం మాత్రం కృష్ణా, గోదావరి డెల్టాలు తీసుకొన్నాము

శ్రీ ఎమ్ నాగిరెడ్డి — అధ్యక్షా, మేజాబల్లమీద పెట్టిన ఈ జవాబులో చివర "creation of infra-structure facilities such as storage and marketing facilities, agro-based industries అన్నారు ఈ ధాన్యం నిల్వలు గోదాములలో పెట్టినప్పటికి గోదాము వాళ్లు ఇచ్చిన చీటీల మీద బ్యాంకు అప్పులు ఇవ్వడం లేదు బ్యాంకు అప్పులు ఇవ్వడానికి ఏమి చేస్తున్నారు ? ఇరిగేషన్ ప్రాజక్టు ఉన్నచోట్ల మేజర్, మీడియమ్, మైనర్ ఇరిగేషన్ అని మూడు రకాలుగా ఉండి అవి ఏవిషయాన్ని ఒక రకంగా ఆలోచించే పరిస్థితి లేదు కాబట్టి మేజర్ ప్రాజక్టు ఉండేచోట ఆ మూడింటిని ఒక హెడ్ క్రింద తీసుకువచ్చి వాటర్ ఫుల్ పెరిగేందుకు ఏమైనా చర్య తీసుకుంటున్నారా ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — ఇరిగేషన్ ప్రాజక్టు సిస్టం ఉంటే మేజర్, మీడియం మైనర్ ఇరిగేషన్‌లు ఆ సిస్టం క్రిందకు వస్తాయి దానిని ఆర్గనైజ్ చేస్తున్నాము మార్కెటింగ్ ఫెసిలిటీస్ అనేవి మోడనైజేషన్‌లో ఒక పార్టు. మోడ్రనైజేషన్ టేకప్ చేసిన తర్వాత ప్రాజక్టు రిపోర్టు పంపించాము ఆ స్కీము వచ్చిన తర్వాత టేకప్ చేస్తే అందులో ఇచ్చిన మార్కెటింగ్ ఫెసిలిటీస్ పెంచుతాము కాని ప్రస్తుతము ఉన్న మార్కెటింగ్ ఫెసిలిటీస్ మార్కెటింగ్ కమిటివారు చేస్తారు దానికి దీనితో సంబంధం లేదు

Sri C V K Rao:—Out of 5 completed projects, two projects, I is said are taken up for modernisation At what stage is that ? With regard to conservation of water by minimising conveyance loss through lining of the irrigation canals etc , how far has it been done in respect of the two contemplated modernisation schemes ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ప్రాజక్టు రిపోర్టు తయారు చేస్తున్నారు ఎక్స్పెరిమెంట్సు చేస్తున్నారు. కొన్ని ఎక్స్పెరిమెంట్సు చేస్తే గుడ్ రిజల్ట్సు వచ్చాయి. కృష్ణా డెల్టాలో ఎక్స్పెరిమెంట్సు చేస్తే గుడ్ రిజల్ట్సు వచ్చాయి. 50 శాతం వాటర్ తగ్గించుకోవడం జరిగింది 100 శాతం వాటర్ వచ్చిన చోట 50 శాతం వాటర్ ఇచ్చి 30 శాతం, 40 శాతం ఈల్డు ఇంక్రీజ్ చేసే పరిస్థితి ఉంది On account of applying this system we are getting good results. అందుచేత మేము 60 కోట్ల రూ॥ల ప్రాజక్టు రిపోర్టు పంపించడం జరిగింది, ఇంత వరకు టేకప్ చేసింది ఏమీ లేదు.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) — మోడ్రనైజేషన్‌లో రెండు భాగాలు ఉన్నాయి కెనాల్ లైనింగ్ ఉన్నది ఒక్కొక్క కాల్వ క్రింద వెయ్యి ఎకరాలు డ్రైజేన్ అవుతే రెండు వే- ఎకరాలు సాగు అవుతున్నది కనుక వాటి కెపాసిటీ పెంచవలసి ఉంది ఈ విషయం కాంప్రహెన్సివ్‌గా చూసి మీరు స్కీము ఏర్పాటు చేస్తున్నారా? లైనింగ్ కొన్నిచోట్ల కమెన్సు చేసినాటు తూములు పెంచి కెపాసిటి పెంచవలసి వచ్చినప్పుడు ఇదింతా వేస్టు అవుతుంది కదా? ఒక్కసారే మోడ్రనైజేషన్ టేకప్ చేసి అన్ని విషయాలు కాంప్రహెన్సివ్‌గా ఎందుకు చూడకూడదు? వచ్చే సంవత్సరంలో ఈ మోడ్రనైజేషన్‌కోసం బడ్జటులో ఎంత ప్రొవిజన్ పెట్టారు?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — మోడ్రనైజేషన్ స్కీమ్ ఇంకా ఇప్లిమెంటు చేయడం లేదు లైనింగ్ చేయడానికి ఈ స్కీమ్ రిపోర్టు పంపించి సాంక్షన్ వచ్చే వరకు వెయిట్ చేయడం కంటె రాష్ట్రప్రభుత్వం సంవత్సరానికి కోటి రూపాయలు పెట్టి లైనింగ్ చేస్తున్నాము వారు చెప్పిన పాయింట్స్ దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది కాని స్కీము మాత్రం టేకప్ చేయడం లేదు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — అధ్యక్షా, ఇవి ఎప్పుడో కాటన్ ప్రభువు కాలంలో అయిన కాల్వలు అప్పుడు ఉన్న వెంట్స్ మార్చవలసి ఉంటుంది ఆయకట్ కూడా బాగా పెరిగింది అది కూడా దృష్టిలో పెట్టుకుంటున్నారా? గోదావరి డెల్టా ఏరియాలో కొన్ని టేకప్ చేసాం అంటున్నారు, ఏ ఏరియాలో మోడ్రనైజేషన్ టేకప్ చేసారు? చేసినప్పుడు ఈ ఇష్యూస్ అన్నీ చూసారా? మీరు ఫిఫ్త్ ఐటమ్‌లో రోడ్సు గురించి చెప్పారు Improvements to communication facilities by formation of ayacut service roads etc, అన్నారు ఇప్పుడు గ్రామాలలో ఉన్నటువంటి రోడ్సును రిపేరు చేయడానికి అవి పంచాయితీల క్రింద ఉన్నాయి కాబట్టి వాటికి పంచాయితీలలో తగినంత నిధులు ఉండటం లేదు ప్లాను క్రింద నిధులు కావాలంటే ప్లానింగ్ కమిషన వాటిని అన్-ప్రొడక్టివ్ అంటారు. అటువంటప్పుడు ఇది సెల్ఫ్ అవుతుంది

Mr Speaker — It is a question or a speech ?

Sri Kudipudi Prabhakar Rao — It is not a speech It is a question pertaining to the problem of the people A contradictory statement has been made by the Government that investment on the roads will be made and at the same time they are saying that they are spending on

Mr Speaker —Your point may be quite relevant but I want you to put a brief question

Sri Kudipudi Prabhakar Rao — Only I am apprising the House, Sir

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు — అధ్యక్షా, మేము అన్సరులో కూడా ఇచ్చాము ఇప్పుడు గోదావరి డెల్టా సిస్టము క్రిందనూ, తరువాత కృష్ణా డెల్టా సిస్టము క్రిందను 100 సంవత్సరాలకు పైగా అయిపోయింది బ్యారేజీు కూడా కట్టడము జరిగింది ఇప్పుడు మోడరనైజేషన్ సిస్టము క్రింద అన్నిటినీ పూర్తిచేసి రికన్‌స్ట్రక్షన్

9 00 a m చేయడమో, రీమోడలింగు చేయడమో లేక రిపేరు చేయడమో టేకప్ చేయాలి. We are not waiting till that report is approved ప్రస్తుతము మనము గోదావరి డెల్టా సిస్టము గాని కృష్ణా డెల్టా సిస్టములో గాని ముందు ఏది టేకప్ చేయాలి అన్న ప్రశ్నే ఎరైజ్ అవదు అందుకంటె వీటిలో కొన్ని చేస్తున్నాము. ఇవి చేసిన తరువాత సి.పి.డబ్ల్యు అప్రూవ్ అయినా ఫండ్సు చూసుకొని అన్నీ ఒక ఫేజుడు సిస్టముగా చేయడము జరుగుతుంది

Sri A Sreeramulu — Two systems were taken up for modernisation and a cell was set up in 1974 How does Government propose to provide Rs, 60 crores in respect of Krishna system ?

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు — రెండూ సైమల్‌టేనియస్‌గా చేస్తున్నాము. ప్రస్తుతానికి మాత్రము కృష్ణా రిపోర్టు తయారు చేయడము జరిగింది రెండోది కూడా తయారు చేస్తున్నాము కొద్ది నెలల్లో ఇది పూర్తి అవుతుంది అందుచేతనే ఇప్పుడు మన ప్రభుత్వము దీని కోసము ప్రత్యేకంగా ఫండ్సు ప్రొవైడ్ చేయలేదు కాని ప్రస్తుతములో ఈ వాటర్ మేనేజ్‌మెంటు సరిగా ఉండపోవటమువల్ల కాలువలలో లైనింగు చేయడము అన్నది: కృష్ణా డెల్టా ప్రారంభించాము We are providing one crore every year. గోదావరి సిస్టముకి మాత్రము ప్రొవైడ్ చేయలేదు మేము అన్నింటిని కూడా చూసి అవసరమైనచో సాధ్యమైనంత వరకూ రీకన్‌స్ట్రక్టు చేస్తూ లైనింగు కూడా చేయడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తోంది కొంతవరకు ప్రొవైడ్ చేయడము కూడా జరుగుతుంది,

LAUNCHING OF QUALITT SEED PRODUCTION IN THE STATE

6—

*8779 Q —Sri M Nagi Reddy(Gurajala) —Will the Minister for Agriculture be pleased to state

(a) whether it is a fact that Andhra Pradesh State is one of the four states in the Country where a Centrally Sponsored Project to aid quality seed production and seed Research programme is to be launched

(b) if so, whether a copy of the said scheme be placed on the Table of the House

(c) when the said scheme will be commenced, and

(d) the estimated cost of the project ?

The Minister for Agriculture (Sri J Chokka Rao) —(a) Yes, Sir

(b) A note indicating the scheme briefly is placed on the Table of the House

(c) The Andhra Prades State Seeds Development Corporation taken up programme from Rabi 1976-77 and seed will be distributed from Kharif, 1977.

(d) Rs 445 lakhs (approximately)

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

1 The National Seeds Programme The Principal aim of the National Seeds Programme is to develop an infrastructure for seed Industry that is able to respond rapidly to fast chaging demands for seeds of all kinds with the least possible costs and disturbance. The object of the programme is also restructure the Seed Industry and improve the quality and quantity of seeds to be produced The World Bank has come forward to give assistance through Government of India for this Seed Development Programme

At present, the private seed industry in the country has an annual turn-over and seed output greater than that of National Seeds Corporation and the Tarai Development Corporation combined and it is the major producer of some crops It is proposed under National Seeds Programme to encourage the expansion and strengthening of the private seed production both as complementary to the State Seed Corporations, in that the small private producers can do some times better than a large corporation, and also as a source of competition in price and quality to the Corporations.

The Seed Project This project is in the first phase for development of National Seeds Project covering four states, viz., Andhra Pradesh, Haryana, Punjab and Maharashtra It would provide assistance to the National Seeds Corporation (NSC) to improve seed storage, investments for vegetable seed production, for inter-state marketing and for Reserve stock of seeds The Project provides assistance to establish and equip state Seeds Corporation (SSC) and to Agricultural Universities to improve Breeders and Foundation seed production and create or improve Seed Technology Research capabilities Assistance is also provided for equipping the State Seed Testing Labs and support to the Seed Certification Agencies, Training and Technical Assistance it offers opportunity for expansion of private sector Seed operations too

3. The Andhra Pradesh State Seeds Development Corporation: Favourable Agro climatic conditions for production of High quality

seeds in more than one season, good seed multiplication ratios, proven ability of enterprising farmers of Andhra Pradesh impressed the World Bank Appraisal mission to include Andhra Pradesh in the first phase of the National Seeds Programme.

The A P State Seeds Development Corporation was incorporated in March, 1976 under Companies Act, 1956 as a Private Limited Company and was converted as Public Limited Company in July, 1976 with an authorised capital of Rs 5 crores covering Rs 3 75 crores of equity shares and Rs 1 25 crores of preferential shares, at nominal value of each share being Rs 100 The participative structure of the State Seeds Development Corporation is as under

| | |
|---|---|
| State Government | 35% (includes shares of A P. Agricultural University & other Government agencies) |
| Seed Growers | 35% per cent |
| National Seeds Corporation through Govt of India | 30% per cent |
| Total | 100% per cent |

The Membership to Seed Growers would be in a well defined project area for those who possess necessary skills and facilities to produce quality seeds at a rate not exceeding 5 shares (Rs 500/— per acre) for the present The Project Zones are limited to seleeted parts in the districts of West Godavari Krishna, Khammam, Nizamabad, Karimnagar, Nellore and Chittoor. Seed production would be in compact areas in the Preject Zones to facilitate easy supervision for production of quality seeds through a large number of share holding seed growers

The main objective of the State Seeds Development Corporation is to subserve the Agricultural production programmes of the Department of Agriculture and arrange to produce ane market seeds in the State accordingly. In addition, it has the responsibility to meet inter-state seed demand through National Seeds Corporation

Seed growers get foundation seeds and technical advice through the staff of the Corporation Eligible seed growers can get assistance of the Corporation in securing short-term loans for seed production from banking institutions The farmers can also get investment capital for land development, sinking of wells, pumpsets, etc , through Agricultural Development Banks or Commercial Banks with refinancing facilities under on-going ARDC credit Projects with the co-ordinating efforts of the Corporation.

In the 11-Member Board, there will be four representatives of the State Government, four from share holding seed growers, and three from the Government of India (including representatives National Seeds Corporation) The Chairman of the Board is Secretary to Government, Food and Agriculture Department, and the Managing Director, a State Government nominee

The State Seeds Development Corporation organised seed production programme in rabi 1976-77 to start with a modern plan to produce and market about 8,000 tonnes of seeds in Kharif, 1977 The estimated value of the seed to be procured is about Rs 350 lakhs which includes inter-state marketing also as Projected by National Seeds Corporation

The seed growers would be given a minimum guarenteed price Pricing seeds would be determined by the State Seeds Development Corporation Board for Inter-state marketing and by National Seeds Corporation Board for inter-state marketing A dual pricing policy for seeds, one for Andhra Pradesh state and the other for inter-state marketing would replace the uniform national price hitherto adopted by National Seeds Corporation A retail price would be fixed However a higher price than minimum price would be fixed to prevent seed consumption as food grain, whenever necessary The pricing policy would be to include service charges to recover costs and pass on the benefits of increased turn over to seed users and producers on increase reserve funds for expansion activities of the Corporation State Seeds Development Corporation would gradually ensure profitability only to build up special reserve funds for expansion and replacement of processing plants, loan redemption, research support and prices insurance

A high proportion of seed is expected to be marketed through existing state and co-operative channels although the Seed Project may well encourage private seed dealers to participate as well The objective of the marketing system is to bring adequate seed supplies as close to the farmers as possible at as low a reasonable price as possible

The State Seeds Development Corporation takes over the existing processing plants of National Seeds Corporation at Tanuku, Vijayawada and Nizamabad The project provides for expansion of the processing plant at Tanuku during 1977-78 for improving its efficiency In addition it is proposed to instal new processing plants at Nizamabad, Eluru and at some location in Nellore-Chittoor zone to meet the anticipated increasing demand for seeds according to the World Bank estimates

The expansion programme of new plants would increase processing capacity from existing 19,800 tonnes to 32,000 tonnes of paddy and Hybrid cereals per annum

4 Quality Control Independent State Seed Certification Agencies (SSCA) registered under societies Act will function to ensure rigid quality control at every stage of seed production Operating deficits of the Agency would be met from Project costs At present, the Certification Agency is a wing of the Department of Agriculture, in Andhra Pradesh In accordance with the recommendations of the seed Review Team 1968, the Project envisages that the Certification Agency should be independent of seed producing, seed marketing and seed Law enforcement agencies. All these functions are now existing with Department of Agr culture In this Project, Certification Agency will function independently whereas production and marketing of seeds would be mostly taken over by the State Seeds Development Corporation in phases An Independent State Seeds Certification Agency has been registered in Andhra Pradesh under societies Act in April, 1976 But, the Department will continue to enforce provisions of the Seed Laws for Quality Control of seed before sale to seed users by dealers in respect of notified seed varieties and Hybrids under the Seeds Act The State Seed Laboratories at Rajendranagar and Tadepalligudem notified under Seeds Act will continue to be under the control of Department of Agriculture which will be strengthened further with Project finances to improve their capacity to test seeds

5 Project costs for Andhra Pradesh Excluding the working capital of A P State Seeds Development Corporation, short and medium term loans to the seed growers would get, according to Project estimates the investmsnt costs would be about Rs. 445 lakhs as indicated below

| | | Rs in lakhs |
|---|---|---|
| 1 | A P State Seeds Development Corporation fixed assets including costs of new processing plants, land and buildings, expansion of the existing plant at Tanuku, Quality control equipment, etc | 326 65 |
| 2. | A P Agricultural University Investment for breeders and Foundation seeds, equipment Seed technology, seed Research and Foundation seed Farms development, etc | 100 90 |
| 3 | A P State Seed Certification Agency | 9 08 |
| 4 | Strengthening State Seed Labs | 8 35 |
| | | 444 98 |
| | or say lakhs | 445 00 |

The above investment costs are again exclusive of possible provisions likely to be made available to State for components like Transit Seed Storage, training, Technical Assistance, Reserve stock Programme for National Seeds Corporation, Private Sector processors, etc for which provision for Andhra Pradesh are not yet known

6 Project Benifits :—The main benefit of the Seed Project would be for seed users to get seeds through a net work of seed distribution system at a reasonable cost for a rapid spread of High Yielding varieties Though the Department of Agriculture has been supplying large quantities of paddy seeds and contributed for large coverage under High yielding Varieties, the seed so supplied could not be certified seeds from a limited number of generations from Breeder to Certified seed user Now, the yield potential could be sustained in areas already covered and substantially increased in new areas only through this Project As the seed produced in this state would also be exported outside, Andhra Pradesh offers scope for export market too According to Project Estimates, A P State Seeds Development Corporation would market 18,000 tonnes of certified paddy seeds and 14,000 tonnes of Hybrid cereals by 80-81 which would contribute for an incremental production potential of 4 30 lakh tonnes of Rice and 17 lakh tonnes of Hybrid cereals, worth about Rs 200 crores for the nation

Setting up of A P State Seeds Supply Corporation

7–

*8955 Q -Sri M Nagi Reddy.—Will the Minister for Agriculture be pleased to state

(a) whether the Government propose to set-up a Andhra Pradesh State Seeds Supply Corporation

(b) if so, when and

(c) what are its functions?

Sri J Chokka Rao —

a) Yes Sir

b) The A P State Seeds Development Corporation was incorporated in October, 1976 under the Companies Act, 1956 in accordance with the National Seeds Programme

c) The Chief functions of the Corporation are to produce Quality seeds and market them in order to subserve the Agricultural production programmes of the Department of Agriculture

శ్రీ యమ్ నాగిరెడ్డి (గురజాల) — అధ్యక్షా ఇది పెద్ద టేబులు రెండు ప్రశ్నలు రెండు రెళ్ల నాలుగు నిమిషాలు ఇవ్వాలి. లేకపోతే రెండూ ఒకేసారి అడుగుతాను.

Mr Speaker:—There is no such rule

శ్రీ యమ్ నాగిరెడ్డి — ఇప్పుడు ఇందులో టేబిలు మీద పెట్టిన కాగితములో రెండవ పేరాలో "to encourage the expansion and strengthening of the private seed production both as complementary to the State Seed Corporation' అన్నారు అంటే వీరికి ఇప్పుడు దీనిలోనుంచి వచ్చే డబ్బులోగాని, సబ్సిడీ రూపములో గాని లేక ఇంట్రస్టు మీద గాని ఇచ్చి ఎంకరేజి చేయడము జరుగుతుందా అన్నది మొదటిది. ఇక రెండవది మూడవ పేజీలో "The Project zones are limited to selected parts in the districts of West Godavari' Krishna, Khammam, Nizamabad, Karimnagar, Nellore and Chittoor" ఈ సెంటర్సు గుంటూరు జిల్లాలో మాత్రమే లేవు ఎక్కువ ఇరిగేషన్ పొటన్షియల్ ఉండి కమర్షియల్ క్రాప్సుతోసహా అన్ని రకాలయిన పంటలను పండిస్తున్న గుంటూరు జిల్లాలోకూడా ఏర్పాటు చేయాలి, పలనాడులో 500 ఎకరాల ప్రాంతము ఉన్నది. అక్కడ ఏర్పాటు చేయాలి

శ్రీ జె. చొక్కారావు —అధ్యక్షా, రాష్ట్ర సహకార అగ్రికల్చరల్ అభివృద్ధి సంస్థ ద్వారా, ఇతర బ్యాంకుల ద్వారా కూడా వీరికి అప్పులు యిప్పించే దానిలో సహాయము చేస్తుంది. రెండవ విషయము ఈ ప్రాజెక్టు ఏది ఉందో అది ప్రపంచ బ్యాంకు యొక్క సహకారముతో కేంద్రప్రభుత్వముద్వారా ఈ ప్రాజెక్టును నిర్ణయము తీసుకొనడము జరిగింది. వారియొక్క సలహా మేరకు ఒకటే ప్రాంతములో కేంద్రీకరించి పర్యవేక్షణ బాగా చేసి మంచి విత్తనాలు ఉత్పత్తి చేసేటటువంటి కార్యక్రమము ఇది చాలాచోట్ల తీసుకొనే దానికన్నా ఒకే ప్రాంతములో తీసుకోవాలన్నది వారి అభిప్రాయము. మొదటగా దానిని మన పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా, ఖమ్మము మొదలయిన డెల్టాకు సంబంధించినటువంటి ఒక కాంపాక్టు ఏరియాకు వారు సిఫార్సుచేశారు అయినా మన ప్రభుత్వము మాత్రము వేరేచోట్ల కూడా ఉండాలని ఇంకా రెండు ప్రాంతాలలో కూడా ఉండడానికి వారిని ఒప్పించడము జరిగింది కనుక గుంటూరులో ఈ కార్యక్రమము తీసుకోబడలేదు

శ్రీ యమ్ నాగిరెడ్డి —మంత్రి గారు చెప్పిన దానిలో గుంటూరుకూడా చేర్చబడుతుందని అన్నారు సంతోషము, అట్లాగే 5వ పేజీలో ప్రాసెసింగు ప్లాంటు తణుకు, విజయవాడ నిజామాబాదులలో ఉన్నాయన్నారు ఇందువల్ల ఇప్పటివరకు లాండు ఎక్వైర్ చేసిన ప్రాంతాల్లో తప్పనిసరిగా వీటిని ఏర్పాటు చేయవలసిన అవసరము ఉంది తరువాత ఇందులో మొత్తము పాడీకి సంబంధించిన విత్తనములే కాకుండా కాటన్‌కికూడా ఇప్పుడు ఎక్కువ డిమాండు ఉంది కాబట్టి వీటిని కూడా టేకప్ చేయాలి. వరలక్ష్మి మొదలయినవి ఉన్నాయి అందుకు కాటన్ సీడ్సు గారంటీ చేసి సప్లయి చేయడము కూడా వీటిలో ఇంక్లూడు చేస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—ఇప్పుడు గుంటూరులో లేదని చెప్పాను. గౌరవ సభ్యులు గుంటూరులో ఏర్పాటు చేస్తానని అన్నాను అంటున్నారు. ముందు ముందు ఆలోచిస్తాము. ఇప్పుడు ఈ ఏడు ఏది అయితే ఉందో అది జొన్న, సజ్జ, మొక్క జొన్న, వరికి మాత్రమే సంబంధించినది. ఇంకా ముందు మాత్రము కాటన్ ఇతర రకాలు వాటికి కూడా ప్రయత్నము జరుగుతుంది. ముందుముందు వ్యవసాయ దారులకు మంచి విత్తనాయి అన్నికూడా ఈ కార్పొరేషను తీసుకొనేటటువంటి కార్యక్రమము చేపట్టడము జరుగుతుంది

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ప్రొసెసింగ్ యూనిట్సు ఉన్న చోట్ల ప్రైవేటు వారినికూడా ఎంకరేజి చేస్తున్నాము. ఇన్‌సెన్‌టివ్ కోసమని చెప్పారు. మొన్న రెండవ పంటలోను, మొదటి పంటలోనుకూడా రైతాంగము ఈ ప్రాసెసింగు సీడ్సు వాడి చాలా నష్టపోయారు. వీటిలో ఏడల్టరేషను జరిగిందని రైతాంగము అంతా కంప్లయింట్సు ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. అటువంటివి వచ్చాయా? ప్రభుత్వము వీటిమీద ఏమి ఏక్షను తీసుకుంది. ఈ ఎడల్టరేషను ఏమి జరుగకుండా ఈ యూనిట్సు దగ్గర ఏమైనా ఏర్పాట్లు చేశారా?

శ్రీ జె చొక్కారావు :—ఇటువంటి కంప్లయింట్సు వచ్చినప్పుడు ఏక్షను తీసుకోవడము జరిగింది. ఇటువంటివి ఏమైనా జరుగకుండా నివారించడానికి ఈ కార్పొరేషను ఉత్పత్తి చేసిన వాటి మీద అంతమాయిషిగా 400 ఎకరాలకు ఒక అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరును ఉత్పత్తి సమయములో ఏర్పాటు చేయడము ప్రాసెసింగు సీడ్సు ప్లాంట్సులో ఒక ఇండిపెండెంటు ఏజన్సీని ఏర్పాటుచేసి ఏ పొరపాట్లు జరిగాయో వాటిని నివారించడానికి చాలా కట్టుదిట్టమైన కార్యక్రమాన్ని ఈ కార్పొరేషను నిర్వహిస్తుంది.

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) :—ఈ సీడ్ ఫారమ్సులో విత్తనాలను ప్రభుత్వము క్వింటాలు ఏ ధరకు సప్లయి చేస్తుంది?

శ్రీ జె చొక్కారావు :—ఫౌండేషన్ సీడ్ యూనివర్శిటీస్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఉత్పత్తి చేస్తున్నది. వారు పంపకం చేసిన తరువాత యిప్పుడు అమ్మే ధర జొన్న పి హెచ్.ఎస్ 1 క్వింటాల్ రు. 700 సి హెచ్ 5 రు. 850 మొక్కజొన్న రు. 330, సజ్జ రు 301 యున్నది. హైబ్రిడ్ అయితే రు 625 లు వరి రు 175 లు. 9-10 a m

శ్రీ వై వెంకటరావు (వేమూరు) :—ప్యూరిటీ మెయిన్‌టెయిన్ చేయాలనే ఉద్దేశ్యంలో ఈ కార్పొరేషన్ పెట్టారు. బాగానే యున్నది కాని యిప్పుడు సప్లయి చేస్తున్న విత్తనాలలో ప్యూరిటీలేదని మంత్రిగారికి తెలుసు, జర్మినేషన్ టెస్టు కూడా కండక్టు చేయకుండా సీడ్ యిచ్చినచోట, సీడ్ బెడ్ రెయిజ్ చేసిన తరువాత లేట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగినచోట జర్మినేట్ కాకుండా పోయింది. కనుక అటువంటిది జరగకుండా చూస్తారా?

శ్రీ జె చొక్కారావు :—గతంలో కన్న యిప్పుడు చాలవరకు ఇటువంటి లోపాలు తగ్గినాయి. ఇప్పుడు ఈ కార్పొరేషన్‌ద్వారా ఈ లోపాలు ఉండవని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వం కట్టుదిట్టాలు చేయడం జరుగుతుంది.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) —విత్తనాల క్షేత్రాలు యిప్పుడు మన రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి ఈ క్షేత్రాలద్వారా రైతాంగానికి ఎంతవరకు సరఫరా జరుగుతున్నది ఇప్పటివరకు చాలమంది రైతాంగానికి సరయినటువంటి విత్తనాలు దొరకక, రాజేంద్రనగర్‌లో కూడ దొరకక యిబ్బందులకు గురి అవుతున్న మాట వాస్తవమా ? లోపాలు తొలగించడానికి యిప్పుడున్న విత్తనాల క్షేత్రాలను బాగు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె చొక్కారావు —విత్తనాలు దొరకలేదనే విషయం నేను ఎక్కడా వినలేదు మన అగ్రికల్చరల్ డిపార్టుమెంట్ చాల అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి ఏ ఏ జిల్లాలకో ఏ ఏ విత్తనాలు అవసరం ఉన్నదో సీజన్ కన్న మొదటే జిల్లాలకు చేర్చడం జరిగింది పరిస్థితులు వాతావరణం తలక్రిందులు అయినప్పుడుకూడ ప్లాన్ ద్వారాకూడ విత్తనాలు అన్ని జిలాలలో రైతులకు అందజేయబడుతున్నది ఇటువంటి కంప్లయింట్ యింతవరకు వినడం జరగలేదు ఈ కార్పొరేషన్‌కు సంబంధించి విత్తనాల క్షేత్రాలు— ఈ మూడు ప్రాంతాలలో రైతులయొక్క భూములలోనే ఈ విత్తనాల ఉత్పత్తి జరుగుతున్నది అగ్రికల్చర్ యూనివర్శిటీ నిర్వహించే క్షేత్రాలు ఈ ప్రశ్నకు సంబంధించినవి కాదు

## Conversion of Reserved Forests into Anadheenam and issue of Pattas to the Poor

8-

*7906 Q -Sri Nallapareddi Sreenivasul Reddy.-Will the Minister for Forests be pleased to state

(a) whether the State Government have agreed to convert the reserved forests where there are no trees, into Anadheenam and issue pattas to the poor for the purposes of agriculture

(b) the extent of reserved forests where there are no trees in our state

(c) when they will be assigned to the poor, and

(d) whether the reserved forest where there are no trees, bearing S.No 999 of Darakhastu village the Nellore Dist, will be assigned to the local poor for agriculture?

The Minister for Forests (Sri Mohd Ibrahim Ali Ansari)

(a) No Sir

(b) The actual extent of lands without tree growth is not available with the Forest Department and it would be difficult to collect the information without District wise survey

(c) The general policy of the Government is against disreservation of forest lands. Vacant lands are proposed to be utilised for raising plantations and pasture for communal benefit

(d) As the area is required for departmental plantation purpose, it is not possible to assign the area

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —1964 ముందు కంటె రిజర్వు ఫారెస్టు సాగు చేసుకొనే వారికి పట్టాలు యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకొన్నది యదార్థమేనా ? ఆ బెనిఫిట్స్ యిటీవలనుంచి సాగు చేసుకొనే వారికి కూడా ఎక్స్టెండ్ చేస్తారా ?

Sri Mohd Ibrahim Ali Ansari = It will not be possible to extend the benefit.

Sri D Venkatesham (Kuppam) —the hon Minister was kind enough to inform that it is not possible to allot the lands to the landless poor Is there any survey conducted to know the density of forest This aspect was never considered What are the particulars with the Government regarding density of forests district-wise ?

Sri Mohd Ibrahim Ali Ansari —It will not be possible to locate the pockets where there are no forests All the same there is a working plan , there is a party working and surveying and proposing the future plantation and all that

Sri Peter Paul (Prathipadu) —The tribal people are cultivating many lands in the forest areas , they are already allotted to them, but pattas are not issued Is there any difficulty for the Government to issue pattas immediately

Sri Mohd, Ibrahim Ali Ansari — The Government has already ordered such of those cultivators who are occupying the forest lands to prior to 1970 must be given such lands and all such land should be allotted to the cultivators, In the particular case referred to by the hon, Member, I will get it examined if they had been cultivating the lands prior to 1970,

شریمتی جیے - ایشوری بائی — حکومت نے ایسی خالی جگہوں کے سروے نمبروں کو پرمبوک میں شامل کرلیا ہے - مجھے فارسٹ کے خلاف بولنا نہیں ہے - ان میدانوں میں جگہ دینے میں آپ کو کیا حرج ہے -

Sri Mohd, Ibrahim Ali Ansari —As per the national policy we should have 33 1/3% forest area , as it is, it is only 21%,

Recommendations of Unnithan and Anantharaman Committees on Reorganisation of Village Administrative set up .

9—

*1651-(G ) Q Sri C V K Rao (Kakinada) - Will the Minister for Revenue be pleased to state

(a) whether it is not a fact that Unnithan Committee and Anantharaman Committee have recommended reorganisation of the village administrative set up,

(b) if so, the salient points in the said recommendations and which of them have been agreed to by the Government and implemented; and

(c) whether the Revenue Minister recently said that the Government are studying the Maharashtra and Karnataka pattern of village administration for adopting certain measures in A P and if so, what they are?

The Minister for Revenue (Sri P Narasa Reddy) —

(a) Yes, It is a fact Sir

మనం వినియోగించుకోగలుగుతాము ప్రధాన మంత్రిగారి 20 పాయింట్సు ఫారమ్యులా క్రింద కొంత డబ్బు వచ్చింది దానితో మైనర్ ఇరిగేషన్ ప్రోజక్టు, మీడియం ఇరిగేషన్ ప్రోజక్టుల పనులు కూడా ప్రారంభం అయినాయని కూడా తమతో మనవిచేస్తున్నాను ఒకటి, రెండు సంవత్సరాలలో వీటిద్వారా 5 లక్షల ఎకరాల వరి సేద్యంలోకి వస్తుందని మనవిచేస్తున్నాను. కమాండు ఏరియా డెవలప్‌మెంట్ కార్పొరేషను పెట్టి, తుంగభద్ర రివర్ ప్రోజక్టు కాంప్లెక్సు–అన్నీ పెట్టి భూములను సైంటిఫిక్‌గా డెవలప్ చేసి–అక్కడ నుంచి మార్కెట్టుకు రోడ్సు కూడా చూసుకొనడంవల్ల లాభం పొందడానికి వీలుకలుగుతుందని మనవిచేస్తున్నాను మన ఆంధ్రప్రదేశ్‌లో అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ఉంది వారు వ్యవసాయమును సైంటిఫిక్‌గా డెవలప్ చేయడానికి రిసెర్చి చేస్తున్నారు దీని ద్వారా ఈ క్రాప్ పాటర్న మార్పు చేసి 2, 3 పంటలు తీసుకొనడానికి అవకాశం కలుగజేసిందని మనవిచేస్తున్నాను దేశంలోని అన్ని ప్రాంతాలలో కన్నా మన రాష్ట్రంలో రూరల్ ఎలక్ట్రిఫికేషను బాగా జరుగుతున్నది ఆగ్రో బేస్డు ఇండస్ట్రీస్ బాగా డెవలప్ అయినాయి. మన రాష్ట్రంలో డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషను చాలా సక్రమంగా పని చేస్తున్నది మిల్కు పౌడరు ప్లాంటు ఒకటి ఏర్పాటు చేసుకొని పాలనన్నింటిని సక్రమంగా వినియోగించుకొంటున్నాము ఆగ్రో బేసు ఇండస్ట్రీస్‌లో సెరీ కల్చర్ ఇండస్ట్రీని కూడా పెట్టుకున్నాము. దానిని మహబూబ్‌నగర్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది కొంత కాలంనుంచి చాలా పరిశ్రమలు కొన్ని కారణాలవల్ల మూతపడి ఉన్నాయి. ఈనాడు వాటన్నింటినీ తెరిపించి అవి సక్రమంగా పని చేసే అవకాశాలు కలిగినాయి ఈ ప్రభుత్వంలో భద్రాచలం, కర్నూలులో రెండు పేపర్ మిల్సు, కాకినాడలో ఫర్టిలైజర్ ప్లాంటు రావడం జరిగింది ఈ విధంగా మన రాష్ట్రం చాలా అభివృద్ధి చెందినదని మనవిచేస్తున్నాను షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, సమాజంలోని ఇతర బలహీన వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చే చర్యల విషయంలో ప్రభుత్వం సర్వదా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది షెడ్యూల్డు కులాల వారిని వెనుకబడిన తరగతుల వారిని, మహిళలను ఆర్థికంగా ఆదుకోవడానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేయటం కోసం విడివిడిగా మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది వీటికితోడు గడిచిన సంవత్సరంలో షెడ్యూల్డు తెగలవారి కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషను ఏర్పాటు చేయడం జరిగింది అంతేగాకుండా వెనుకబడిన కులాల వారిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వారికి స్కాలర్‌షిప్పు ఇవ్వడం, హాస్టల్సు ఏర్పాటు చేయడం, పుస్తకాలు సరఫరా చేయడం, హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం, హౌసింగు కాలనీలు కట్టించడం జరుగుతున్నది రిక్షాలు కొనుక్కొనుటకు, టెంపోలు కొనుక్కొనుటకు లోన్సు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో ఒక బ్రహ్మాండమైన లెజిస్లేషనును ఇదే అసెంబ్లీలో తీసుకొని వచ్చాము అది భూసంస్కరణలకు సంబంధించినది భూ పరిమితి చట్టం తీసుకొనిరావడం, తరువాత దానిని గట్టిగా అమలుపెట్టడం, దానివల్ల 8 లక్షల ఎకరాల నుంచి 10 లక్షల ఎకరాల వరకు సర్‌ప్లస్ లాండు మిగులుతుందని లెక్కలు రావడం జరిగింది ఈ భూమిలో 50% హరిజనులకు ఇవ్వాలని, మిగిలిన భూమిని వెనుకబడిన కులాలకు

ఇవ్వాలని చట్టములో వ్రాసుకున్నాము అఫీషియల్సు, నాన్ అఫిషియల్సుతో కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా మిగులు భూమిని పంచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను పోయిన 2, 3 సంవత్సరాలలోనే ఈ ప్రగతి జరిగిందని మనవి చేస్తున్నాను ఈ కార్యక్రమమంతా తప్పకుండా జరుగుతుందని ప్రజలు అనుకొంటున్నారు అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని—మొన్న జరిగిన పార్లమెంటు ఎలక్షన్స్‌లో మన రాష్ట్రంలోని 42 సీట్సులో 41 మంది కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించారు ఈ సమయంలో గవర్నరుగారి వారి ప్రసంగంలో నిశ్చయంగా మన రాష్ట్రం ప్రగతి సాధిస్తున్నదని, ఇంకా ముందుకు పోతుందని చెప్పారు. సభవారిని గవర్నర్ ప్రసంగానికి నేను ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరచమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి పాలవెల్లి (చోడవరం) — అధ్యక్షా, శ్రీ పాగ పుల్లారెడ్డిగారు గవర్నరు చేసిన ప్రసంగానికి ప్రవేశ పెట్టిన ధన్యవాద తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను గవర్నర్ ప్రసంగం మన రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రదర్శించే గ్రంథం మాత్రమే కాదు అందులో ఈ రాష్ట్రం పరిపాలన ఏ తీరున జరుగుతున్నది, రాష్ట్ర అభ్యున్నతిని కాంక్షించి శ్రీ వెంగళరావు గారి ఆధ్వర్యంలో ఎలాంటి కృషి చేస్తున్నది అన్న విషయాన్ని సౌంజ్ఞా మాత్రంగా మాత్రమే అది సూచించగలదు. మనకు ఎంతో సంతృప్తి కలుగుతుంది రాష్ట్రం అనన్యమైన కృషిని సాధిస్తున్నందుకు ఇంకా ఎంతో సాధించడానికి పరుగులు పెడుతున్నది అన్న విషయం స్పష్టంగా తెలుస్తున్నది నిస్పృహ నుంచి శ్వాస పీల్చుకునే దానికి, ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకొనే దానికి ఒక నవ చైతన్యాన్ని పొందగలుగుతాం రాష్ట్రంలో జరిగిన ప్రగతి చూసినట్లయితే, మన ఆర్థిక విధానం ఏ విధంగా ఉన్నది చూసినట్లయితే అర్థం అవుతుంది. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే ఆ రాష్ట్రం ఆర్థికంగా చాలా సుస్థిరంగా ఉండాలి ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా ఉండాలి మనకు ఇప్పుడు ఓవర్ డ్రాఫ్టు లేదన్న విషయం దీనిని రూఢి పరుస్తుంది. ఆదాయం ప్రతి సంవత్సరం పెరుగుతున్నది మన రాష్ట్రంలో విధించుకొన్న పన్నులు చూస్తే ఒక రకమైన అభివృద్ధి కనిపిస్తుంది కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంటులు, విరాళాలు వాటా ధనం చూస్తే మనకు అభివృద్ధి కనిపిస్తుంది వార్షిక ప్రణాళికలకు కేటాయించిన డబ్బు చూసినట్లయితే మన వార్షిక ప్రణాళికలకు 1974–75 లో 148 కోట్లు, 1975–76 లో 201 కోట్లు, 1976–77 లో 291 కోట్లు ఉంది. ఈ సంవత్సరానికి మనం రూపొందించుకుంటున్న ప్రణాళిక దక్షిణాది రాష్ట్రాల కంటె పెద్దది. మన 3 వ ప్రణాళిక పెట్టుబడి రు. 353 కోట్లు మాత్రమే ఉండగా 4 వ ప్రణాళిక పెట్టుబడి 420 కోట్లు ఉంది ఈ రకంగా చూసినట్లయితే మన అభివృద్ధి ఎలా జరుగుతున్నది తెలుస్తుంది ఈ వార్షిక ప్రణాళికకు రు 366 కోట్లు పెట్టుబడిగా పెట్టి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకొనడానికి అవకాశం కలిగిస్తున్నారంటే అది శ్రీ వెంగళరావుగారి పరిపాలనకు కలికి తురాయి వంటిది నీటి పారుదల విషయంలో గాని విద్యుచ్ఛక్తి విషయంలో గాని అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు స్వేచ్ఛగా చేసుకోవడానికి 10-30 a m

వెసులుబాటు కలిగింది కేంద్రం నుంచి వచ్చే వాటా ధనం కూడా చాలా హెచ్చుగా ఉంది రెవెన్యూ పెంచుకొనడం కూడా ఇదే రకంగా ఉన్నది 1972-73 లో రెవిన్యూ రు 19 కోట్లు ఉంటే 1976-77 లో 51 కోట్లు ఉంది అంతేకాక ఎక్సైజు ఆదాయం 1972-73 లో రు 113 కోట్లు వస్తే 1976-77 లో 262 కోట్ల రూపాయలకు పెరిగే అవకాశం ఉంది కేంద్రం ఇచ్చే పన్నుల వాటా, సహాయక గ్రాంటులు విరాళాలుగా వచ్చే ఆదాయం కూడా పెరిగింది ఇది 1972-73 లో రు 357 కోట్లు కాగా 1976-77 లో రు 656 కోట్లు వరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నాము ఆర్థికంగా రాష్ట్రం స్టెబిలిటీలో ఉందనడంలో అనుమానం లేదు అభ్యుదయ పథం వైపు పయనించడంలో ఇది ఎక్కువ దోహదం చేస్తుంది. ఈ రకంగా పెరుగుతున్న ఆదాయాన్ని ప్రభుత్వం సద్వినియోగం చేస్తున్నది. ఉత్పత్తిని పెంచడానికి వినియోగిస్తున్నది ఆహార ధాన్యాల ఉత్పత్తి 75-76 లో 94 లక్షల టన్నులకు పెరిగింది 1971-72 లో ఇది 73 లక్షల టన్నులు. అంటే 40 శాతం ఉత్పత్తి పెరిగింది. అంతే కాకుండ 13 6 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు సేకరించడం కూడా జరిగింది ఈ బఫర్ స్టాక్సు ఎటువంటి ఆహార పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి దోహదం చేస్తుంది వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసింది విద్యుచ్ఛక్తి వెలుగు లేకపోతే చీకటిని పారద్రోలలేము విద్యుచ్ఛక్తికి ప్రభుత్వం నిధులు అధికంగానే మంజూరు చేయడం జరిగింది. విద్యుచ్ఛక్తికి 1976-77 లో రు. 114 కోట్లు కేటాయించగా అది 1977-78 లో 140 కోట్లకు పెరిగింది. విద్యుచ్ఛక్తి 5వ ప్రణాళిక ప్రారంభం నాటికి 688 మెగవాట్లు ఉంటే ఇప్పటికి 1100 మెగావాట్లకు పెంచింది ఈ ప్రణాళిక అంతం నాటికి ఇది 2000 మెగావాట్లకు పెరుగుతుంది ఈ విషయంలో ప్రభుత్వం కొంచెం ఉదార వైఖరి అవలంబించవలసిన అవసరం ఉంది కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. అనేక రకాలైన నిబంధనలు పెట్టి చాలా నష్టాన్ని, కష్టాన్ని కలిగించే పరిస్థితులు ఉన్నాయి కనుక వ్యవసాయదారుల విషయంలో ప్రభుత్వం ఇంకా సానుభూతి కలిగి ఉండాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి తప్పకుండా అభినందించవలసిందే 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు చేయడంలో మన రాష్ట్రం దేశంలోని ఏ రాష్ట్రానికి తీసిపోదు వజ్ర సంకల్పంతో మనం ప్రగతిని సాధించడానికి ముందుకు పోతున్నాము. మన రాష్ట్రంలో భూ సంస్కరణలు చాలా చిత్తశుద్ధితో అమలు చేయడం జరుగుతున్నది ల్యాండు సీలింగ్ క్రింద 10 లక్షల ఎకరాలు సర్‌ప్లస్ డిక్లేర్ అయింది. 1 లక్ష 75 వేల ఎకరాలు స్వాధీనం చేసుకోడం జరిగింది. 80 వేల ఎకరాల భూమిని 50 వేల మంది పేద హరిజనులకు గిరిజనులకు పంచిపెట్టడం ఎంతో సంతోషం కలిగిస్తున్నది

(Mr Deputy Speaker in the Chair)

10-40 a m. మిగతాకార్యక్రమము కూడా ప్రభుత్వము త్వరలో పూర్తి చేస్తుందని నేను ఆశిస్తున్నాను 1975 ఏప్రిల్‌నుంచి నేటివరకు ఇళ్ళస్థలాల క్రింద నివేశన స్థలాలను ఎనిమిదిన్నర లక్షల కుటుంబాలకు ఇవ్వడము జరిగింది మరి, వ్యవసాయ కూలీలకు గాని, చేతివని

వృత్తులవారికిగాని, సన్నకారు చిన్నకారు రైతులకు గాని మన ప్రభుత్వముచేసిన ఋణ విమోచన చట్టము గురించి మనకందరికి తెలిసిన విషయమే. దీనివలన గ్రామాల్లో ఋణదాతల ఇనుపచేతులక్రింద నలిగిపోతున్న వారికి ఒక రకమైన వెసులుబాటు కలిగింది అయితే దీనివల్ల కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి వీటని అన్నిటినీ దృష్టిలో ఉంచుకునే మన ప్రభుత్వము అందుకు నిదర్శనముగా మన వ్యవసాయదారులకు, సన్నకారు రైతులకు స్వల్పకాలిక ఋణాలను కలిగించే విధముగా మన ప్రభుత్వము ఈ ఋణాలను ఇవ్వడం జరిగింది ఈ స్వల్పకాలిక ఋణాల క్రింద మన ప్రభుత్వము 1974-75లో 42 కోట్ల రూపాయలు, 75-76లో 66 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది 1977-78 సంవత్సరములో 87 కోట్ల రూపాయలు స్వల్పకాలిక ఋణాల క్రింద ఇవ్వడానికి మన ప్రభుత్వము ప్రయత్నము చేస్తుంది దీనివల్ల కొంతమేరకు పరపతి సౌకర్యాలలో ప్రతిష్టంభన లేకుండా చిన్నచిన్న రైతులకు, చేతివృత్తులవారికి ఒక రకమైన అవకాశం కలిగించడానికి మన ప్రభుత్వము ప్రయత్నము చేస్తుందని తమకు నేను మనవి చేస్తున్నాను అదేరకంగా మనము చూసినట్లయితే నా మిత్రుడు చెప్పినట్లుగా పారిశ్రామికంగా కూడా మనము ఎంతో అభివృద్ధి సాధించాము సుమారు మనము 1974 సంవత్సరముతో పోల్చిచూస్తే పంచదార మందులు, జనపనార వస్తువులు. సిమెంటు, యంత్రపరికరాలు బొగ్గు ఉత్పత్తిలో చాలా అభివృద్ధిని సాధించామని చెప్పవచ్చును వీటి ఉత్పత్తులు 1974వ సంవత్సరము ఉత్పత్తులతో పోల్చి చూసుకుంటే పంచదార ఉత్పత్తిలో 32 30 శాతము, మందుల ఉత్పత్తిలో 20 50 శాతము, ఇక జనపనార ఉత్పత్తిలో 18 10 శాతము, సిమెంటు ఉత్పత్తిలో 8 60 శాతము, యంత్ర పరికరాల ఉత్పత్తిలో 51 శాతము, బొగ్గు ఉత్పత్తిలో 23.1 శాతము అభివృద్ధి జరిగింది ఈ రకంగా మనము ఒక నిర్దిష్టమైన అభివృద్ధి సాధించడము జరిగింది పరిశ్రమల రంగము చూసినట్లయితే 1974 సంవత్సరానికి 14 8 శాతము ఉండగా ఈ అభివృద్ధి 1975 సంవత్సరానికి 17 20 శాతము జరిగింది 1976వ సంవత్సరములో మనము 135 కోట్ల రూపాయలు 74 కొత్త పరిశ్రమలు స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వము నుంచి మనకు అనుమతి ఇవ్వడము జరిగింది ఈ రకంగా మనము 74 క్రొత్త పరిశ్రమలనే కాకుండా విద్యావంతులైన యువకులకు స్వయం ఉపాధి కల్పన పథకంక్రింద అనేక పరిశ్రమలను స్థాపించడానికి వారికి స్టేటు ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారాను, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషనుద్వారాను బ్యాంకులద్వారాను మన ప్రభుత్వము అప్పులు ఇప్పించి వారిచేత పరిశ్రమలను ఏర్పాటు చేయించి వారికి సహాయం చేసింది ఈ రకంగా మనము పారిశ్రామికంగా కూడా గణనీయమైన అభివృద్ధిని సాధించాము ఈ రంగములో మన రాష్ట్రము ముందుకు పోతుందని అనడంలో నాకు ఏమాత్రం సందేహము లేదు తరువాత హరిజనులు, గిరిజనుల వెనుకబడ్డ వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీరిలో లక్షమందికి హాస్టలు సదుపాయాలు మన ప్రభుత్వము కల్పించింది మనము ముఖ్యంగా గమనించవలసిన ముఖ్య విషయము చాలా ప్రశంసించవలసిన విషయము ఏమిటంటే మన ప్రభుత్వము 28 లక్షల రూపాయలు విలువచేసే పాఠ్య పుస్తకాలను ఉచితముగా పేదవారికి పంచే ఏర్పాటు చేసింది. దీనికి మన ప్రభుత్వాన్ని హృదయ పూర్వకంగా అభినందించవలసి యున్నది. ఇక బలహీనవర్గాల వారి కోసము మన ప్రభుత్వము బేక్‌వర్డు క్లాసెస్ కార్పొరేషను, యస్ సి. కార్పొరేషను,

మహిళల అభివృద్ధి కోసము ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఈ రంగాలలో కూడా ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించి అభివృద్ధిని సాధించడానికి మన ప్రభుత్వము కృషి చేస్తోంది. ఇక 20 సూత్రాల కార్యక్రమము క్రింద అనేక ఆర్థిక కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకపోవడానికి మన వెంగళరావుగారి ప్రభుత్వము గణనీయమైన కృషి చేసిందని నేను మీకు మనవి చేస్తున్నాను. ఆహార రంగములో ఈ అభివృద్ధి ఎక్కువగా కనిపిస్తోంది. 1975 మార్చిలో మొదటి రకం వరి ధాన్యం క్వింటాల్ 136 రూపాయల నుండి 1975 డిశంబరుకు 107 రూ. లకు తగ్గింది. అలాగే రెండవ రకము వరి ధాన్యం 122 రూపాయల నుండి క్వింటాలుకు 86 రూ. లకు తగ్గింది. జొన్నలు క్వింటాలుకు 159 రూ. ల నుండి 119 రూ. లకు తగ్గింది. అలాగే రాగులు క్వింటాలుకు 159 రూ. ల నుండి 88 రూ. లకు తగ్గింది. సజ్జలు క్వింటాలుకు 172 రూ. ల నుండి 99 రూ. లకు తగ్గింది. ఈ తగ్గుదల వలన అనేకమంది చిన్న చిన్న వినియోగదారులకు వెసులుబాటు కలిగింది. అదే రకంగా రోడ్ల అభివృద్ధి కూడా చాలా గణనీయముగా జరిగిందని నేను మనవి చేస్తున్నాను. 1957-58 సంవత్సరములో మన రాష్ట్రములో రోడ్ల నిడివి 34,906 కి.మీ. ఉండగా ఈ నిడివి 1974 మార్చి నాటికి 39,602 కి.మీ. అయింది. ఇలా వివిధ రంగాలలో నా మిత్రులు చెప్పినట్లు నాగార్జునసాగరు, పోచంపాడు ప్రాజక్టులను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రభుత్వము అన్ని ప్రయత్నాలు చేయడం జరిగింది. అంతే కాకుండా మన రాష్ట్రములో సుమారు 21 మీడియమ్ ప్రాజెక్టులు శాంక్షను కావడము పనులు అప్పుడే ప్రారంభించి మూడు, నాలుగు సంవత్సరాలలో వీటిని అన్నింటిని పూర్తి చేయడానికి మన ప్రభుత్వము చురుగ్గా ముందుకు సాగుతోంది. అయితే ఇటువంటి అవకాశాలు లేనిచోట్ల వాగుల ద్వారా, భూగర్భ జలాల ద్వారా ఎక్కువ భూమిని సేద్యానికి వీలు కలిగించి పంటలు పండించాలని మన ప్రభుత్వము పని చేస్తోంది. అదే రకంగా ఎరువులు విత్తనాలను కూడా సప్లయి చేయడం జరుగుతోంది. ఈ రకంగా మన రాష్ట్రము శ్రీ వెంగళరావు గారి నాయకత్వములో అన్ని రంగాలలోను ముందుకు పోతున్నదని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 42 స్థానాలకు 41 స్థానాలను కాంగ్రెసు కైవసం చేసుకున్న సంగతి మీకు అందరికీ తెలిసిన విషయము. దేశమంతటా జనతా గాలి ఉన్నా మన రాష్ట్రములో ఇది ఒక చిన్న మొక్కను కూడా కదపలేక పోయిందని నేను మీకు మనవి చేస్తున్నాను. ఇది మన వెంగళరావు గారి నాయకత్వానికి నిదర్శనమని నేను మీకు మనవి చేస్తున్నాను. హరిజనులకు గిరిజనులకు, ఇంకా వెనుకపడ్డ ఇతర వర్గాలవారికి ఈ ప్రభుత్వము చేసిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను ఒక్క కాంగ్రెసు ప్రభుత్వము మాత్రము చేయగలదని నేను మనవి చేస్తున్నాను. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా వెంగళరావుగారి నాయకత్వములో మన ప్రభుత్వము మరింత అభివృద్ధిని సాధించగలదని ఆశిస్తున్నాను.

10-50 a.m. ముఖ్యంగా ఈ ఎన్నికలలో గమనించవలసింది - ఎలక్టోరల్ రోల్‌లో అచ్చు తప్పులు హెచ్చుగా ఉన్నాయి. పేర్లు కూడ చాల రకాలుగా వేశారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా అయినా సరైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ యిక్కడ మాట్లాడే సందర్భంలో మా విషయాలు తీసుకురావాలని నేను అనుకుంటున్నాను. విశాఖపట్టణం జిల్లా పారిశ్రామికంగా చాల అభివృద్ధి చెందుతూ యున్నది. ముఖ్యంగా విశాఖపట్టణంలో అనేక పరిశ్రమలు కేంద్ర

ప్రభుత్వం యొక్క సహాయం చేత స్థాపన చేయబడుతున్నవి. విశాఖపట్టణానికి గాని, చుట్టు ప్రక్కల గ్రామాలకు గాని మంచినీళ్లకు విపరీతమైన ఎద్దడి యున్నది. ముఖ్య మంత్రిగారు చాల చాకచక్యంతో, దక్షతతో, సమర్థతతో కృష్ణా గోదావరి జలాల సమస్య పరిష్కారం చేసుకొన్నాము విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు గోదావరి నీళ్లు మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు ఆ ప్రయత్నాలు చురుగ్గా చేయించాలని, తొందరగా కార్యక్రమం మొదలు పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి హైదరాబాద్‌లో వారు చేసిన కార్యక్రమాల గురించి చెప్పారు చాల సంతోషం. ఆ సౌకర్యాన్ని విశాఖపట్టణం, విజయవాడలకు కూడ యివ్వాలనే ఆలోచన యున్నదని గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేశారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి ద్వారా విశాఖ పట్టణాన్ని నిర్ణీతమైన పద్ధతిలో సైంటిఫిక్‌గా డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను నా నియోజక వర్గానికి సంబంధించినంతవరకు చిరకాలంగా ఆందోళన చేస్తున్నాము చోడవరంలో సబ్‌కోర్టు పెట్టాలని చివరి దశలో యున్నది. అన్ని రికమెండేషన్స్ అయినాయని విన్నాను ప్రభుత్వం నెల్లూరులో మిగిలిన ధనాన్ని తీసుకువచ్చి అయినా సబ్‌కోర్టు మంజూరు చేయాలని కోరుతున్నాను అనేక రకాలుగా విద్యాభివృద్ధి సాధించుకుంటున్నాము తాలూకా కేంద్రంగా అనేక రకాలుగా అభివృద్ధి చెందిన చోడవరంలో డిగ్రి కాలేజి పెట్టాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. అన్ని రంగాలలో గత మూడు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం ద్వారా స్థిరమైన విధానాలతో అభివృద్ధి చెందుతున్నది గవర్నరుగారు చేసిన ప్రసంగం మన అందరికి చాల సంతోషాన్ని కలుగజేస్తున్నది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మా మిత్రుడు ప్రవేశ పెట్టిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను

Mr Deputy Speaker .—I am to announce to the House that amendments to the Motion of Thanks to the Governor's Address will be received by the Secretary, Legislature, upto 11 a.m on 23rd March 1977.

*శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) — ఉపాధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థికపరిస్థితులకు సంబంధించిన అనేక విషయాలపై బడ్జెట్ ప్రతిపాదనల సందర్భంలో మాట్లాడడానికి అవకాశం యున్నది కనుక యిప్పుడు వాటి జోలికి పోను ఇవ్వాళ దేశంలో అతి ప్రాముఖ్యమైనటువంటి ఎన్నికల సంఘటన దాదాపు ముగిసినది ఫలితాలు కూడ దగ్గరకు వచ్చినవి. ఏ డెసిషన్ తీసుకోబోతున్నదో ఢిల్లీలో చర్చల సరళిలో యున్నది. ఎవరి గవర్నమెంటు వస్తుందో తరువాత ఆలోచించుకుందాము ఎవరు ప్రధానమంత్రి అవుతారనేది కూడ కొద్ది రోజులలో తెలుస్తుంది. ఎన్నికల కాంపెయిన్ మొత్తం మీద, రిగ్గింగు యున్నదా ? డబ్బులు గుప్పారా, వోటర్స్‌కు చీరలు పెట్టారా, యివన్నీ యింపార్షియల్ ఎంక్వయిరి వేసి ఎవరికి బాధ్యత యున్నదో ఆ నియోజక వర్గాల వారందరిని రద్దు చేస్తే చాల సంతోషం. యింపార్షియల్‌గా కమిటి వేస్తే మంచిదని నా అభిప్రాయం మ్యూచువల్ ఎక్యుజేషన్స్ కూడ వద్దు ఎన్నికలలో ఎన్నికల ప్రణాళిక, ప్రజల సమస్యలను ముందు పెట్టి ప్రచారం జరుపుతారు ఈ ఎన్నికలలో ఇది casuality అయింది. నేను ఎరిగినంతవరకు బాధ్యత కలిగిన పెద్ద నాయకులు అంతా అన్నీ ప్రక్కకు నెట్టి రెండింటి మీద కేంద్రీకరించారు రూలింగ్ పార్టీ స్టెబిలిటి,

అర్ ఎనార్కి డెమొక్రసి అర్ డిక్టేటర్ షిప్. ఇదే సమస్య అయినట్లు జనతాపార్టీ చెప్పారు. స్టెబిలిటి అంటే మెజారిటి ఉంటే వస్తుందా? 1972 లో అంత మెజారిటి ఉండి ఆంధ్రలో గవర్నమెంటు ఎట్లా మారిందో, క్రొత్త చీఫ్ మినిష్టర్ ఎట్లా వచ్చారో మనకు తెలియదా? 1973 లో గుజరాత్ గవర్నమెంట్ ఎట్లా పడిపోయింది, యు.పి.లో అంత మెజారిటి ఉండి ఎవరు తీసివేశారో కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఎవరికి తెలియదు? బెంగాల్‌లో తీసివేయడానికి ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నం విఫలం అయిన తరువాత ఎలాంటి పనులు చేశారో తెలుసు సెంట్రల్ మినిష్టర్స్ యిద్దరు. రాష్ట్ర హోమ్‌మంత్రి, కాంగ్రెసులో ఒక బలమైన వర్గం ఢిల్లీ నుంచి 11, 12 లక్షల రూపాయలతో కాంగ్రెసు అభ్యర్థులకు కాంగ్రెసు అభ్యర్థులను పోటీ పెట్టడం జరిగింది. కాబట్టి స్టెబిలిటి ఉండాలంటే అది వాస్తవం కాదు. దానిమీద ఎందుకు చేశారు? అది మొదటి విషయం డెమొక్రసి v/s డిక్టేటర్‌షిప్ నా ఉద్దేశ్యం ఏమంటే షార్ట్ మెమొరీసు ఉండకూడదు. ఇవ్వాళ జనతా పార్టీ వారందరు ఒకప్పుడు కాంగ్రెసు మంత్రులుగా చేశారు. సెంటర్‌లో డిప్యూటీ ప్రైమ్ మినిష్టర్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రులు చేశారు సెంటర్‌లో మినిష్టర్సు చేశారు ఇవ్వాళ డెమొక్రసీయా, డిక్టేటర్‌షిప్ అంటే బొంబాయిలో మార్టియర్స్ మెమోరియల్ ఒకటుంది. కృతాత్మక చౌక్‌లో 105 మంది ప్రాణాలు బలిచేసిన ఒక మెమోరియల్ కట్టించారు సంయుక్త మహారాష్ట్ర ఉద్యమ పోరాటంలో కాల్పులలో కాల్చి చంపిన వారియొక్క చిహ్నం యిప్పటికీ బొంబాయిలో యున్నది దానికి కారకుడు అయిన ఆయన భారతదేశంలో డెమొక్రసికి నిలబడ్డాను అంటే నేను నమ్మడం లేదు పైగా దానికి ఎంక్వయిరి కమిషన్ వేయమంటే నిరాకరించారు, సెపరేటిస్టు మూవ్‌మెంట్‌లో కడపలో జరిగిన దానికి ఎంక్వయిరి కమిషన్ వేశాము 105 మందిని ఆహుతి అయిన దానికి బొంబాయిలో ఎంక్వయిరి కమిషన్ వేయమంటె వేయడానికి నిరాకరించి I have killed 105 and saved Bombay అని అనిన మాటలు గుర్తుకు తెచ్చుకొని, షార్ట్ మెమొరీసు లేకుండా డెమొక్రసి దేశంలో ఉండాలంటే జనతా వస్తే ఉంటుందా అనేది ఆలోచించుకోవాలి. How can we preserve democracy, how can we serve people అనేది కూడా కొంచెం జాగ్రత్తగా పరిశీలించాలని మనవి చేస్తున్నాను. కాల్పులు జరిపి నో రిగ్రెట్స్ అన్నారు ఇవ్వాళ ప్రధాన మంత్రి అవుతారు అనుకొనే వారు, అనాలని ప్రయత్నం చేసేవారు, టోటల్ రెవల్యూషన్‌లో జరిగినది అంతా మనకు తెలుసు గదా? ఎలక్టెడ్ మెంబర్స్‌ను జుట్టు గొరిగించి గాడిదలమీద ఊరేగించడం ఏమిటి? వ్యతిరేక అభిప్రాయం చెప్పాలంటే మీటింగుల్లో నాటు బాంబులు వేయడం ఏమిటి? ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ సత్యాగ్రహాలు చేసి పడిపోవాలి అనడం ఏమిటి? జనాన్ని ప్రోగుచేసి బజారుల వెంబడి కేకలు వేయడం మొదలు పెట్టారు ఇవ్వాళ మీరు చేయబోయేది ఏమిటో దృష్టిలో పెట్టుకొని ఎట్లాంటి డెమొక్రసి ఉండాలో ఆలోచించి గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. స్మృతి మరుపు ఉండకూడదు చరిత్ర గుర్తు ఉండాలని దాన్ని ఆలోచించమని మనవి చేస్తున్నాను.

యూనను ఉన్నారు, కాంగ్రెసులో చెత్తరకం అంతా తీసుకువచ్చి సెంటర్‌లో పెట్టుకున్నారు నామినేషన్స్ వేసేటప్పుడు ప్రయర్‌టు ఎలక్షన్, టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికకు యింటర్‌వ్యూ యిచ్చారు ఇరాను రాజును అడిగాను మీకు

పొలిటికల్ ప్రిజనర్స్ ఉన్నారా అని మాకు పొలిటికలు ప్రిజనర్సు ఎందుకు ఉంటారు. జైలులో ఎందుకు పెడతాను, తిండికెందుకు, షూట్ చేసి పారేస్తామని అన్నారని చెపుతున్నారు చేసిన దానికి సిగ్గు పడడం పోయి, ఎమర్జెన్సీ సక్రమంగా వినియోగపెట్టకుండా, దుర్వినియోగం చేసిన అలాంటి వాడిని యితర దేశాలకు ప్రత్యేక దూతగా పెట్టుకున్నటువంటి కాంగ్రెసు ప్రభుత్వం ఉత్తర హిందూస్థానంలో టైమ్స్ ఆఫ్ యిండియా పత్రిక ఢిల్లీ నుంచి వెలువడే పత్రికలో ఈ వార్త ప్రచురింపబడితే ఏమి అవుతుందో గుర్తు పెట్టుకోకుండా, ఈనాడు ఆలోచించవద్దని మనవి చేస్తున్నాను

## PRESENTATION OF THE SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURES FOR 1976-77.

Mr. Deputy Speaker —I request the Minister for Finance to present the statement of Supplementary Estimates of Expenditure for 1976-77 11-00 a m.

Sri P Ranga Reddy —Sir I beg to present the Statement of the Supplementary Estimates of Expenditure for 1976-77.

Mr. Deputy Speaker —Supplementary Estimates of Expenditure presented.

## DISSCUSSION ON MOTION ON ADDRESS BY THE GOVERNOR (Contd )

*శ్రీ వి శ్రీకృష్ణ —ఇక ఫలితాలలోనికి వెడదాం చాలామంది మా గొప్పదనం అంటున్నారు ఇకనైనా వ్యక్తి పూజ తగ్గించండి చేసి చేసి సెంటరులో ఒక కాకస్‌ను సృష్టించారు భజన చేసుకుంటూ ఆ విధంగా రాజ్యాంగేతర అధికారము తాను సృష్టించడం చాలా ప్రమాదం జగజీవన్‌రాం చెప్పింది ఈ రోజునే పేపర్లలో వచ్చింది—ఎమర్జెన్సీ యొక్క నెగిటీవ్ యాస్పెక్ట్సు ఉత్తరాదిని ఉన్నంతగా దక్షిణాదిన లేదు, అందువల్లనే ఇక్కడ ఫలితాలు మరొక రకంగా ఉన్నాయని అన్నాడు సెంటరులో కాకస్ ఏర్పడి చెడ్డ పనులు చేసిన తరువాత ఉత్తరాదిన పేద వర్గాలు కూడా కాంగ్రెసును బలపరచలేదు ఇక్కడ డిఫెండ్ చేసారు అక్కడ మైనారిటీలు, పేదలు హరిజనులు అందరూ వ్యతిరేకమైనారు ఎందువల్లనంటే ఎమర్జెన్సీ నెగిటీవ్ యాస్పెక్ట్సు ఉత్తరాదిన విజృంభించి జరిగాయి కాకస్ ఏర్పడిన తరువాత ప్రొటోకల్స్‌తో నిమిత్తం లేకుండా భజన చేయడం జరిగింది గుంటూరు వంటి చోట్ల "నీ తాతకు సేవ చేశాం, నీ అమ్మకు సేవ చేసాం, నీకు కూడా సేవ చేస్తాం" అని దిగజారి ఉపన్యాసాలు చేయడం జరిగింది ఇటువంటి ఉపన్యాసాలు జరిగినప్పటికి ఎమర్జెన్సీ నెగిటీవ్ యాస్పెక్ట్సు ఇంప్లిమెంటేషన్‌లో రాలేదు కుటుంబ నియంత్రణ కత్తిరింపులు, బుల్‌డోజర్ బ్యూటిఫికేషన్ ఇక్కడ జరుగలేదు అందువల్ల ఇక్కడ సేవ్ ఐనారు స్టెబిలిటి ఉండాలంటే ఉండవలసిందే. ఐదు పార్టీలు కలిసి మూడు మెజార్టీతో ఆరు సంవత్సరాలు ప్రభుత్వం నడిపించారు కేరళలో. ఏ తగాదా రాలేదు ప్రజలకు ఇచ్చిన కార్యక్రమాలను ఆనెస్టుగా ఇంప్లిమెంట్ చేసారు. తిరిగి ప్రభుత్వం లోనికి ఎక్కువ మెజార్టీతో వచ్చారు. ప్రజలకు ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేయడమే అక్కడ ధ్యేయం,

కాకస్ వచ్చిన సంవత్సరంలో ఎంతటి దుర్గతి పట్టిందో ఆలోచించండి ప్రజలు చాలా సెన్సిటివ్‌గా ఉన్నారు సంవత్సరం వచ్చేసరికి ఎలా ఉంటుందో గుర్తు పెట్టుకోవాలి నేషనల్ పాలసీలు అమలు చేయడంలో ప్రజలపై పూర్తి విశ్వాసం మా పార్టీకి ఉంది 29 జనవరి 1976 న మొట్టమొదటి సారిగా సంజయ గాంధీ గురించి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో నేను చెప్పడం జరిగింది సంజయ గాంధీని తీసుకువచ్చి కర్ణాటకలో ఊరేగించారని ఊరూ పేరు లేని వారిని ప్రొటోకల్‌తో నిమిత్తం లేకుండా ప్రాధాన్యత తేవద్దని చెప్పాను సిద్ధార్థ శంకర్‌రేకు ఫోను చేసి తెలుసుకున్న తరువాత మొదటిసారి ఊరుకుని రెండవసారి ఏమి చేశారు? ఆయన రైల్వే స్టేషనులో ఫస్టు క్లాసులో పడుకుంటే సోడా గట్టిగా కొట్టవద్దు, ఆయన లేస్తాడని చెప్పడానికి మంత్రులు కాపలా ఉండాలా? ఇప్పుడు వచ్చినవన్నీ, ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ సెంటర్సును నెత్తిన పెట్టుకోవడంవల్ల వచ్చిన ఫలితాలని గుర్తు పెట్టుకోవాలి మన ఆర్థిక శాఖా మంత్రిగారు వారి పేరు ఎవరో చెప్పండి అని నొక్కి అడిగితే నేను "అందరికి తెలుసు, సంజయ గాంధీ" అని చెప్పడం కూడా జరిగింది మేము ఆ రోజున ఇచ్చిన వార్నింగ్‌ను పట్టించుకోలేదు ఎమర్జెన్సీ వచ్చింది కౌంటర్ రెవెల్యూషన్ దెబ్బతీసే పరిస్థితిలో యాంటీ నేషనల్ యాక్టివిటీస్ కర్బ్ చేయడానికి స్మగ్లింగ్ కర్బ్ చేయడానికి ఎమెర్జెన్సీ అన్నారు అందుకు మేము ఎమెర్జెన్సీని సపోర్టు చేసాము కాని అది మిస్‌యూజ్ కాకూడదని చెబుతూ మిస్‌యూజ్ అవుతుందనే భయాన్ని కూడా మేము స్పష్టంగా వెలిబుచ్చాము. మొదట్లోనే మిస్‌యూజ్ ప్రారంభమైనది మోనాపలిస్టులకు కన్సెషన్స్ ఇచ్చారు. కార్మికులకు బోనస్ తీసివేసారు అప్పుడే మేము వార్నింగ్ ఇచ్చాం దుర్వినియోగం జరిగిందని దృష్టిలో పెట్టుకోవాలి బోనస్ పోయింది. సిడిఎస్ వచ్చింది ఫ్యామిలీ ప్లానింగ్ వచ్చింది బుల్‌డోజర్ బ్యూటిఫికేషన్ వచ్చింది. ఏ పట్టణాన్ని ఐనా అందంగా చేయాలంటే పూరిగుడిసెలలో ఉన్నవారికి మంచి ఇండ్లు కట్టించి ఇవ్వవచ్చును. అట్లా కాకుండా డిసెంబర్ చలి రోజుల్లో ఢిల్లీలో బుల్‌డోజర్ తీసుకువెళ్ళి గుడిసెలను పడకొడుతుంటే 8 మంది గుండె ఆగి చనిపోయారు. చెప్పినా వినేవాడు లేడు. పత్రికలు వ్రాయడానికి లేదు మేము ఒక పేటలో అడ్డంకొట్టి అక్కడ ఉండే ప్రజలలో ముస్లిములు కూడా ఉన్నారు. వారు ప్రెసిడెంట్ వద్దకు వెడితే ఆయన స్వయంగా ఇంక్వైరీ చేయించి ప్రధాన మంత్రికి వ్రాస్తే అప్పటితో ఆగింది That has resulted in the rooting out of the Congress in Delhi where it had won previously ముజఫర్‌పూర్‌లో ఫ్యామిలీ ప్లానింగ్ పేరుతో చిన్నవారు పెద్దవారనే భేదం లేకుండా పెండ్లి ఐనవారు కానివారనే భేదం లేకుండా 70 సంవత్సరాల వయస్సు వచ్చిన వారిని సైతం ఆపరేషన్లు చేస్తే అక్కడి ప్రజలు రివోల్ట్ ఐతే కాల్పులు కాల్చారు 65 మంది బలి అయ్యారు. ఈ వార్త మన శాసన సభకు తెలియదు, ఎవరికీ తెలియదు, తెలిసినవారు చూసినవారు అక్కడ ఉన్నారు గదా హర్యానాలో జాట్ జాతి వారందరికి ఆపరేషన్లు మొదలు పెడితే సైన్యం నుంచి సెలవులో వచ్చిన వారుంటే వారివద్ద ఉండే ఆయుధాలతో పోలీసులపై వారు కలియబడ్డారు. ఆ ఘర్షణను ప్రభుత్వం కలుగచేసుకుని ఆపవలసి వచ్చింది. అందువల్లనే బన్సీలాలును అక్కడ తుక్కురేగ గొట్టారు. ఆయన

మీటింగ్ పెండాల్ తగలబెడితే దిక్కులేదు. వీటిపై 16 పేజీల మెమొరాండం ప్రధాన మంత్రికి ఇస్తే దానిలోని భాగాలను కరపత్రంగా జన సంఘం వేసి పంచి పెట్టారు వీటన్నింటి దుష్ఫలితం ఉత్తరాదిని అనుభవించారని మనం దృష్టిలో పెట్టుకోవాలి. భజన చేసేవారు మాత్రమే కాక సీనియర్ కాబినెట్ మంత్రులు కూడా మూగనోము పట్టి కూర్చున్నారు ఆఖరుకు రాత్రి 11 గంటలకు నిర్ణయించుకుని మరునాడు ప్రొద్దుట జగజీవన్‌రాం రాజీనామా చేసాడు. కేబినెట్‌లో ఉండగా చెప్పే ధైర్యం లేకపోయింది. బన్సీలాల్, వి సి. శుక్ల, ఓంమెహతా ఈ కాకసులో ఉన్నారు. జైలులో పెట్టడమేమిటి, కాల్చి చంపండి అన్నవాడు యూనసు ఇటువంటివి రాబోయేవారు కూడా అనుభవంగా తీసుకోవాలని చెబుతున్నాను గౌహతి ఏఐసిసిలో ఎందుకు పెదవి విప్పి చెప్పలేదు ? హాథీ కమిటీ సూచనలను మూలకు నెట్టి, బుట్ట దాఖలు చేసి, పబ్లిక్ సెక్టరును దెబ్బ కొట్టాలని సాండజ్ కంపెనీ వారు కన్సెషన్సు అడిగితే వాటిని ఇచ్చినప్పుడు ఇదేమిటని కాబినెటులో అడిగే దమ్ములు ఎవరికి లేవు. గణేశ్ విక్టిమ్ అయినాడు. మన పాలసీలకు ఏమైనా వ్యతిరేకం చేసాడా ? 20 సూత్రాలను యాక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేసే బహుగుణను ఎందుకు తీసివేసారు ? భారత దేశంలో కేరళ తరువాత ఆర్డినెన్సుతో లాండ్ ఎలియనేషను లేకుండా చేసిన నందినీ సత్పతిని ఎందుకు తీసివేసారు వీటన్నింటివల్లనే ఇటువంటి దుర్గతి వచ్చింది. స్టూజెస్ ఆఫ్ సంజయ్ గాంధీని ముఖ్యమంత్రులుగా పెట్టారు ఆటువంటి స్టూజెస్ పరిపాలన చేస్తే దేశానికి ఏ గతి పడుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. గణేశ్‌ను పంపివేసినప్పటినుంచి మొదలు పెట్టారు. స్టూజ్ ఆఫ్ సంజయగాంధి ఒక స్టేటులో చీఫ్ మినిస్టరు 10 కోట్ల జనాభాకి ముఖ్య 11-10 a. m. మంత్రి అనుకునేవాడు అతను నుంచోమంటే నుంచొని కూర్చోమంటే కూర్చుంటే ఇక దేశాన్ని ఏ గతికి తీసుకువెడతారో మీరు గుర్తుపెట్టుకోండి అలా మొదలుపెట్టారు. "ఫారిన్ ఎక్స్‌చేంజి రిగ్యులేషన్ ఏక్టు 1973" ని రిలాక్సు చేశారు క్రెడిట్ స్క్వీజ్ చేశారు ఆయిరన్ అండ్ స్టీల్ పబ్లిక్ ప్రాజెక్టును తీసుకుపోయి మొత్తం అంతా బెచ్చెల్ కార్పొరేషన్‌కి కట్టబెట్టారు ఇవి అన్నీ గుర్తులో ఉంచుకోండి. 1975 డిసెంబరులో గ్రాంటింగ్ ఇమ్యూనిటీ ఫ్రమ్ కాన్‌ఫిస్కేషన్ పెనాలిటిగ్ అండ్ ఎనలైజేషన్ అండర్ గోల్డ్ కంట్రోల్ ఏక్టు కష్టమ్స్ ఏక్టుకి సవరణలతో ప్రెసిడెంటు ఆర్డినెన్సు ఇష్యూచేశారు. వాలంటరీ డిస్‌క్లోజర్ ఏక్టు చేశారు ఎంత దొంగడబ్బును బయటపెట్టారు చెప్పండి ? బొంబాయిలో ఇన్‌కమ్ టాక్స్ కమీషనర్ చెప్పారు 1922 నుండి దొంగడబ్బు ఎంత ఉందో బయటపెట్టినా చర్య తీసుకోనన్నాడు. 1922కి స్వరాజ్యము రాలేదు. ఇది అంతా ఏమిటండీ ? ప్రభుత్వం ఎక్కడ ఉంది? ఏ ఐ.సి సి ఎక్కడ ఉంది ! పోలసీ మేకింగ్ బాడీ ఎక్కడ ఉంది ? కేబినెట్ ఎక్కడఉంది ? డిమోక్రాట్స్ ఎక్కడ ఉన్నారు ? వాళ్ల వాళ్ల అభిప్రాయాలను బయటపెట్టలేక పోయారు గాబరాపడిపోయి సోషలిస్టు ఫోరమ్‌ని రద్దుచేశారు రద్దు అయిన తరువాత మాట్లాడే దిక్కు లేకపోతే ఈరకంగా ఇష్టము వచ్చినట్లు చెలాయిస్తే అప్పుడు వరుసగా టాక్స్ కన్సెషన్స్ క్రింద అన్నీ ఇచ్చి ప్రపంచ బ్యాంకు ఎక్స్‌పోర్ట్సు ఎకానమీ స్ట్రాటజీ అని చెప్పి ఒక స్ట్రేటజీ ఇస్తే పబ్లిక్ సెక్టారుని, ఇండిజినస్ ఇండస్ట్రీని దెబ్బకొట్టి మళ్లీ మళ్లీ నేషనల్ కార్పొరేషన్ తీసుకురావడానికి చూస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

పోక దానికి ఇంకొక గతి ఏమైనా ఉంటుందా? డివిడెండు పేమెంటు లోన్స్ అన్నీ కూడా మొత్తం ఎత్తేశారు. రిలాక్సు చేశారు. ఫారిన్ కంపెనీలో ప్రోఫిట్ రిమెటెన్సెస్ తీసుకుపోవడానికి కన్సెషన్ ఇచ్చారు. గుత్త కంపెనీలు 1976 ఆగస్టులో 120 కోట్లు బోనస్ షేర్స్ డిక్లెరు చేసుకున్నారు. 1975లో అది 45 కోట్లే కాని కార్మికులకు బోనస్ తీసివేశాక దేశంలో ధరలు తగ్గిస్తారట? కార్మికుల గొంతు కోసేసి మోనోపలిస్టుకి రాయితీలు ఇచ్చిన తరువాత కార్మికుడు ఏమిచేస్తాడు ఇది అంతా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను 20 లార్జి బిజినెస్ హవుసెస్‌కి, 1972-73లో రూ 3,516 కోట్లు వాళ్ళ ఎసెట్స్ అయితే 1975-76లో రూ. 4995 కోట్లు 15 వందల కోట్లు వరకు వాళ్ళ ఆస్తులు పెంచి కార్మికుల గొంతు కోస్తే ఏమి అవుతుంది? గరీబీ హటావో అంటే ఇదేనా? గరీబీ హటావో ఇన్‌ది రివర్స్ ఆర్డర్. కాబట్టి ఇది స్వయంకృతాపరాధం, పాప ఫలితం అవి మాత్రం గుర్తుపెట్టుకోండి దీనిమీద పెరిగింది జనతా. ఇది రైట్ రియేక్షనరీ అని కూడా గుర్తుపెట్టుకోండి. ఈ పోలసీస్‌వల్ల పెరిగింది 1971లో బిర్లా గ్రాండ్ ఎలియన్స్ అభ్యర్థి అనేది గుర్తుచేసుకోండి తరువాత జయప్రకాశ్ టోటల్ రివల్యూషన్ సహాయంగా రామనాథ గోయంకా ఆయన వారపత్రిక అచ్చువేసి ఫ్రీగా పంచిపెట్టాడు ఆ తరువాత ప్రధాని ఎన్నిక తీర్పు వచ్చినప్పుడు ఇందిరాగాంధి రిజైను చేయాలని అడిగితే, రిజైను చేయనక్కరలేదని కె కె బిర్లా అన్నాడు. సిగ్గు ఉంటే రిజైన్ చేయాలని ఆయన పత్రికహిందుస్తాన్ వ్రాసింది,ఆతరువాత దెబ్బతినిపోయాను అనుకున్నాడు,వచ్చి సంజయ గాంధి ప్రక్కన చేరాడు ప్రధాని కొంపలో చేరాడు వాళ్లని కట్టుకున్నాడు అక్కడి నుంచి ఇంతవరకు చెడ్డపనులు అన్నీ చేయించాడు ఆ చేయించిన పాపము అంతా ఏతీరుకు వచ్చింది అంటే వరుసనే మీ చేతులతో మీ రాష్ట్రాలను నరుక్కునేంతవరకు వచ్చింది. ఒక ప్రక్క బ్యూటిఫికేషన్ అని బుల్‌డోజింగు, ఒకప్రక్కన దౌర్జన్యంగా ఫ్యామిలీ ప్లానింగు అపరేషనులు చేయించడం, స్ట్రయిక్ చేయడానికి అవకాశం లేకపోవడం ఈరకంగా ఇలాంటి దుర్మార్గం అంతా జరిగింది ఒకసారి గుర్తుపెట్టుకోండి. నాల్గవ పంచవర్ష ప్రణాళిక ఆఖరు వరకు మనం 39 వేల కోట్ల రూపాయలు మొత్తం ప్లానింగులో ఇన్‌వెస్టు చేశాము దాంట్లో 14 వేలనుంచి 18 వేల కోట్లవరకు బ్లాకు మని క్రిందకు పోయింది. అయ్యా ఈడబ్బు ఎక్కడికి పోతోంది? ఎవరి దగ్గరకు చేరుస్తున్నారు? ఆ తరువాత ఏమి జరిగింది, ఇవి అన్నీ తెలియకుండా, అవి అన్నీ ఆలోచించకుండా మాకు ఉపన్యాసాలు ఇస్తే వచ్చేది ఏమీలేదని గుర్తుపెట్టుకోమని చెబుతున్నాను. ఎమర్జన్సీ ప్రారంభం అయిన తరువాత కార్మికులకు సమ్మె హక్కు తీసివేశారు. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ ఏక్టుని ఎమెండు చేస్తూ లాకౌటులు దాంట్లో మినహాయించారు. లే ఆఫ్‌లు రిట్రెంచ్‌మెంటులు ఉంచి లాకౌటులు మినహాయించారు చాల కేర్‌పుల్‌గా మినహాయించారు, అందువల్ల ఎమర్జన్సీ 6 నెలలు గడిచేటప్పటికల్లా హాఫ్ ఏ మిలియన్ రిట్రెంచ్ అయ్యారు. అన్‌ఎంప్లాయిడ్ అంతా కలకత్తాలో ఏమి చేస్తారు. బోనస్ పోయినవాడు కలకత్తాలో ఏమిచేస్తాడు, బొంబాయిలో ఏమిచేస్తాడు, బెంగుళూరులో ఏమిచేస్తాడు. మద్రాసులో ఏమిచేస్తాడు. మద్రాసులో గెలిచింది ఎవరు? అది ఎందుకు జరిగింది? గుర్తులు పెట్టుకోండి. ఎక్కడ కార్మికుడు ఉంటే అక్కడ ఎట్లా కక్ష ఉందో తెలుసుకోండి మాండేట్ లాస్ ఇన్ ప్రయివేట్ సెక్టరు ఏక్టు వచ్చిన తరువాత 4.4 మిలియన్‌లు 1975 జనవరి జూన్‌లో – అది 14 శాతము

తరువాత అది 65 శాతము జూన్ – జూలై 1975లో – అవి ఇప్పుడు 1976 ఎమర్జన్సీ తరువాత 98 పర్సంటు – అట్లా ఎందుకు జరిగిందో చెప్పండి కార్మికులను ఇష్టము వచ్చినట్లు చేస్తూ సంజయ గాంధికి ఊరేగింపులు చేస్తూవుంటే - అతనిని తీసుకు వచ్చి కాళ్లు కడిగి నెత్తిన జల్లుకుంటుంటే ఇటువంటి కర్మ, ఇటువంటి దుర్గతి మినిష్టరు లాంటివాళ్లకు పడుతూ ఉంటే ఇంక దేశం ఎక్కడికి పోతోంది అనేది గుర్తుంచు కోండి. ఎక్కడికి వెళ్ళింది గమనించండి. డెమొక్రటిక్ యాస్పిరేషన్స్ ఫుల్‌ఫిల్ చేయడానికి భవిష్యత్తులో ఏమి చేయబోతున్నారో నేను ఇప్పుడే చెబుతాను. జనతా పార్టీని రైట్ రిఏక్షనరి పార్టి అని మేము కేరక్టరైజ్ చేశాము అట్లా ఎందుకు చేశామో కొద్ది రోజులలో మీరే గ్రహించి మీరు మాతో అంగీకరిస్తారని మాకుతెలుసు. స్లోగన్స్ ఉన్నాయి ఇండియనైజేషన్ ఆఫ్ మైనారిటీస్ స్లోగన్ వదులుకున్నారా ? ఆ స్లోగన్స్ ఇచ్చినవాళ్లు ఈవేళ గవర్నమెంటులో ఉండబోతున్నారా ? లేదా ? వదులు కుంటే ఓపెన్‌గా వారు బయటకువస్తే మాకు అభ్యంతరం లేదు. ఏ విధమైన అయి డియాలజీ లేని మనిషి వచ్చాడు ఎవరూ ? సంజయగాంధి. డిఫెన్స్ ఆఫ్ ప్రయి వేటు సెక్టర్-ఏంటి సోవియట్ అండ్ కమ్యూనిస్టు – కె. కె. బిర్లా. మారుతీ అండ్ ఇంటర్‌నేషనల్ హార్వెస్టర్ కంబైన్స్ కొలాబరేషన్ ఇన్ హరియానా చక్కగా కుది రింది అది పెట్టుకున్నారు వాళ్ళ చరిత్ర అంతా ఇటీవల విశాలాంధ్ర పత్రికలో ఇచ్చారు. అది చూసుకోండి, బాగా సంగ్రహించి యిచ్చారు, అందుచేత చాల 11-20 a m.
జాగ్రత్తగా ఆలోచించమని చెబుతున్నాను ఆమె అధికారంలో ఉంటాననుకొని సెంట్రల్ అధికారాలు ఎక్కువ ఉండాలి స్టేట్స్‌కి తగ్గించాలని అనుకుంది కాంగ్రెస్. స్టేట్స్‌కి అత్యధిక ఆటానమి ఇవ్వాలని తాను అధికారంలో లేదుకనుక జనతా పార్టీ అన్నది. ఈ ఆటానమీ ఇప్పుడు పనిచేయాలి. నేషనల్ ఇంటిగ్రిటీ కాపాడుకోవాలి. స్టేట్స్‌కి ఉండే రైట్స్‌లో సెంటర్‌కి టూమచ్ ఇంటర్‌ఫియరెన్స్ ఉండకూడదు. బాలె న్స్‌డ్‌గా ఉండాలి ఇది గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను జనతాపార్టీ ముఖ్యంగా సంజయగాంధికి ముందు పూజచేసి ప్రమాణ స్వీకారానికి వెళ్ళాలి ఎందుకంటే వారి విజయానికి కారకుడు ఆయనే కాబట్టి జయప్రకాశ్ నారాయణగారు క్లీన్ అడ్మినిస్ట్రే షన్ అని స్లోగన్ ఇచ్చారు కాని పాట్నాలో జయప్రకాశ్ నారాయణగారి స్వంత పట్టణంలో జనతాపార్టి కేండిడేట్ ఎవరు? మహామాయా ప్రసాద్ సిన్హా అని ఆయన 1967లో చీఫ్ మినిస్టరు. లక్ష ఎకరాల భూమి ఉన్నటువంటి రాంఘర్ రాజా మైనింగు కంట్రాక్టులో 17 కోట్ల రూపాయలు ఫోర్జరీ చేస్తే, కలకత్తా హైకోర్టులో కేసు జరుగు తూంటే ఆ కేసును 1967 డిసెంబరు 25వ తేదీన విత్‌డ్రా చేశాడు, కాబినెట్‌ను కన్సల్ట్ చేయలేదు అట్లా స్టేటు ఇంటరెస్టును పబ్లిక్ ఇంటరెస్టును కాదనిచెప్పి ఒక ప్రయివేటు పర్సన్‌కి మేలు చేయడానికి చేసినటువంటి వ్యక్తి హైకోర్టు స్పీకర్ పాస్ చేసినటువంటి ఆ సిన్హాగారు అటువంటి మహానాయకుడు అని గుర్తుపెట్టుకోండి మీరు ఆయనమీద ఎంక్వయిరీ పెట్టండి. తరువాత వ్యక్తి పి సి సేన్ నాలుగున్నర సంవ త్సరాలు చీఫ్ మినిష్టర్‌గా ఉన్నాడు 53 మందిని కాల్చాడు, రెండు నెలల్లో 53 చావులు. బియ్యం, కిరోసిన్ చౌకగా కావాలని ఆందోళన చేసినందుకు 80 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడు లేబర్ మినిస్టర్ సమ్మెచేసిన నేరానికి రవాణా కార్మికులను ఎన్నడూ లేనంత పెద్దసంఖ్యలో రిట్రెంచిమెంటు చేశాడు

మొరార్జీ దేశాయ్, కేంద్ర ఆర్థిక మంత్రిగా వుండగా జగ్జీవన్‌రామ్‌గారు ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్స్ ఇవ్వలేదు కనుక మంత్రిగా వుండడానికి పనికిరారని, వారిపైన చర్య తీసుకోవాలని అంటే వద్దు, మీరు పట్టుపడితే క్రాంతిదేశాయ్ గురించి వస్తుంది. సర్దుకోమని శ్రీ కృపలానీ గారు శ్రీ దేశాయ్‌గారికి సలహా యిచ్చారు ఎవరిని వదిలి పెట్టవద్దు ప్రధానమంత్రి కాని, ఆమె కొడుకుకాని, ఎవ్వరైనా, ఎక్కడున్నాసరే విచారణ పెడితే అన్ని విషయాలు బయటకు వస్తాయి వీటన్నిటిని జాగ్రత్తగా పరిశీలించాలి జనతా పార్టీ, సి యఫ్ డి పార్టీల ప్రోగ్రామ్స్‌ని డిమార్‌కేట్ చేస్తాను డెమక్రటిక్ ఫోర్సెస్ యంగ్‌టర్కులు జనతా పార్టీలో వున్నారు సి డి. యఫ్‌లో వున్నారు కాంగ్రెసు పార్టీలో వున్నారు మార్క్సిస్టులు వున్నారు. అన్నా డి.యం కె లో వున్నారు మనదేశ ఆర్థిక వ్యవస్థను బాగుచేసుకొనడానికి, మనం కృషి చేయాలి. ప్రభుత్వ రంగం 16 శాతం ఉత్పత్తి పెరిగితే ప్రయివేటు రంగం ఉత్పత్తి తగ్గించి లాభాలు గుంజుతోంది. నాన్ ఎలైన్డ్ పాలసీ, ఫ్రండ్ షిప్ విత్ ఎలైన్డు కంట్రీస్ ఇవాళ సోషలిజం గురించి చెబుతున్నారు. గాంధీజీని హత్య చేసిన వారే ఇవాళ సోషలిజం గూర్చి మాట్లాడుతున్నారు. సోషలిజం అంటే కాపిటలిజమ్‌ని రద్దు చేయడము అన్న మాట సోషలిజానికి, కాపిటలిజానికి పొసగదు ఒకదానికొకటి విరుద్ధము కాపిటలిస్టు దేశాలతో మనము లైన్ అప్ అయితే మన ఎకానమీ అంతా కొలాప్స్ అవుతుంది పబ్లిక్ సెక్టారును బిల్డ్ చేసుకొని మన ఎకెనామిక్ ప్రోబ్లమ్స్‌ని శాల్వ్ చేసుకోవాలి ఫారిన్ పాలసీకి సంబంధించి అలీన విధానమైనప్పటికి అవసరమైతే ఇతర దేశాలు యిచ్చిన సహాయమును తీసుకోవాలి వరల్డు బ్యాంక్ కాని, ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్ కాని మనలను డిక్టేట్ చేస్తే మనము ఎదుర్కుంటాము. శ్రీ దేశాయ్ మధ్యలో ఒకసారి సోవియట్ రష్యాతో వున్న 28 సం.ల అగ్రిమెంట్ రద్దు అవుతుందన్నారు. కాదు అని వెంటనే శ్రీ జయప్రకాశ్ నారాయణగారు సర్దినారు. సంజయ్ గాంధి ధోరణికూడ ఇదే. సంజయ్‌గాంధి కూడ పబ్లిక్ సెక్టారుకు వ్యతిరేకి ప్రయివేటు సెక్టారుకు అనుకూలం ఒక్క డిఫెన్స్ పరిశ్రమ తప్ప మిగతావి అన్ని ప్రైవేటు సెక్టారులోనే ఎక్స్‌పాండు చేస్తామని జనతా పార్టీ ప్రోగ్రామ్‌లో ఉంది దానిని జ్ఞాపకము వుంచుకోవాలి. ఎకనామిక్ పాలసీకి సంబంధించి పబ్లిక్ సెక్టారుకు నేషనల్ ఎకానమీలో మంచి కమాండ్ హైట్స్ యిచ్చారు, సి.యఫ్ డి. ప్రోగ్రామ్‌లో దేనిని అమలు చేస్తారో మనము బాగుగా గుర్తించుకోవాలి లాండ్ రిఫారమ్స్‌ని ఇఫెక్టివ్‌గా అమలు చేస్తామని సి యఫ్.డి. ప్రోగ్రామ్‌లో చెబితే 9వ షెడ్యూల్ తీసివేస్తామని, రైట్ టు ప్రాపర్టీ ఫండమెంటల్ రైట్స్‌నుంచి తీసివేసినా కోర్టులు రెవ్యూ చేసే అధికారము ఇస్తాము అని జనతా చెబుతోంది. అంటే కోర్టులలో లిటిగేషన్ పెరుగుతుంది భూమిపైన కేరళలో హక్కు వచ్చిన 25 లక్షల టెనెంట్స్ విషయములో లిటిగేషన్‌కి కారణమవుతుంది. ఇలాంటి డైవర్జెంట్ పాలసీలు వున్నాయి, అందువల్ల లాండ్ రిఫారమ్స్ ఎట్లా అమలు చేస్తారనేది ఆలోచించాలి మోనోపలిస్టుని కంట్రోలు చేయాలి 9వ షెడ్యూల్‌లో 180 చట్టాలను చేరిస్తే దానిలో ప్రివెన్షన్ ఆఫ్ అబ్జెక్షన్ మేటర్, 2, మీసా తప్ప మిగతావి అన్నీ మంచి చట్టాలే. ఈ రెండింటిని చేర్చి దాని మంచి హాదు చేశారు,

అనలు 9 వ షెడ్యూల్‌ని కొట్టి వేయడము అంటే అన్నింటిని కొట్టివేయడము కాదా? చరణసింగ్ ప్రెసిడెన్షియల్ టైప్ ఆఫ్ గవర్నమెంటు, గైడెడ్ డెమక్రసీ అని అంటే జయప్రకాష్ నారాయణగారు అది చరణసింగ్‌గారి వ్యక్తిగత అభిప్రాయము అని సర్ది చెప్పారు. ఎవరైనా ఏదైనా చెబితే వెనకనుంచి జయప్రకాశ్‌గారు సర్దిచెబుతున్నారు కనుక Parliamentary democracy must be defended at any cost, there should be no Presidential type of Government ఈ విషయములో జనతా పార్టీకి, సియఫ్‌డికి వున్న డిఫరెన్స్‌ని గూర్చి బాగా ఆలోచించాలి మేజర్ ఇష్యూస్ మీద ఈ రెండింటికి డైవర్జెంట్ వ్యూసు వున్నాయి. రెండున్నర హెక్టేరుల భూమి వరకు భూమిశిస్తు తీసివేస్తామని జనతాపార్టీవారు అన్నారు అది తీసివేస్తూ రు 1400 కోట్ల బ్లాక్‌మని పైని పడతారా? మోనోపలిస్టుని కంట్రోలు చేస్తారా? ఎట్లా చేస్తారు మొరార్జీ దేశాయ్‌గారు బ్యాంక్స్‌ని జాతీయం చేయడానికి వ్యతిరేకి జాతీయము చేయము అని శపథం చేశారు అటువంటి నాయకుడు రెండున్నర హెక్టేర్స్ వరకు భూమిశిస్తు రద్దు చేస్తామని అంటున్నారు. నేను కాంగ్రెసు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రధానమంత్రి, మహామాయ ప్రసాద్ సిన్హా మోనోపలిస్టుకి ఈల్డ్ అయితే అందువల్ల వారు చేయలేరు బయట ఈ పార్టీలు చేసిన ఉపన్యాసాలను దృష్టిలో పెట్టుకొని చూడాలని కోరుతున్నాను ఈ ఎన్నికలలో టూ మేజర్ ఫ్రంట్స్ కన్‌ఫ్రంటెడ్ ఇన్ ది కంట్రీ ఒక వైపున కాంగ్రెస్, మరొక వైపున జనతా. కాంగ్రెస్ చేసినది చూశాము. జనతా చేయబోయేది మేము ప్రజలలో వుండి చూస్తాము అంత మెజారిటీ వున్న డి యమ్ కె చిత్తు కావడానికి ఎన్ని రోజులు పట్టినది? People are very sensitive, people have g ven a long rope to Indira Gandhi for her d e c l a r e d democratic policies, ప్రజలకు తెలుసు. తప్పుదారి పడితే సంవత్సరము తిరిగేటప్పటికి యాంటీ సంజయ్ వేవ్ వచ్చేసింది కాంగ్రెస్ పార్టీలో వున్న డెమక్రట్స్ చేసిన తప్పులను, భగ్నము చేసిన వాగ్దానాలను గుర్తించాలని మనవిచేస్తున్నాను జబర్దస్తీ చేస్తే డెమక్రసీ అవుతుందా? Democracy can survive only in a society of equality. తాతా పైనవుండి క్రింద భాగములో వర్కర్స్ వుంటే .

శ్రీమతి జె ఈశ్వరీ బాయి (ఎల్లారెడ్డి) —19 నెలల ఎమర్జెన్సీ కాలములో ఎందుకు మాట్లాడలేదు?

శ్రీ వి శ్రీకృష్ణ:—ఆమెను అసలు ఎన్నికల సమయంలో గాంధి హాస్పిటల్‌లో ఎవరు, ఎందుకు చేర్చారో చెప్పవలసివుంది ముఖ్యమంత్రి గారు యాంటీ కమ్యూనిజంపైన ఉపన్యాసాలు తగ్గించాలని కోరుతున్నాను వారు మాపార్టీని కాలరాస్తారట. చరిత్రలో ఎంద ప్రయత్నించి విఫలులయ్యారు. అందువల్ల ఆటువంటి ఉపన్యాసాలను వారు ఉపసంహరించుకోవాలి వారి కాబినెట్‌లోని మరొకమంత్రి తొందరపడి మాట్లాడారు. స్వల్పవిషయాలను కమ్యూనిస్టుపార్టీ వారు పట్టించుకోరన్నారు ఇలాంటి దృక్పధములు కన్పించాయి, ఆత్మ పరిశీలన చేసుకొనకుండా యాంటీ కమ్యూనిజం అని ఉపన్యాసాలు చేయుడము మంచిదికాదు.

11 30 a m Anti-communism will be no more a paying proposition Communism will succeed but it only takes time Just now you are seeing what is happening in Italy, France and elsewhere Communism is growing force and Imperialism is decaying, that is the world historic process and it is the lesson of history for every one to learn

కమ్యూనిస్టుల మీద ఇటువంటి ఉపన్యాసాలు ఇవ్వడం మానుకోవలసిందని ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. ముఖ్యంగా పేదవారు అభిమానం చూపించారు. అది కూడా లాండ్‌లార్డుల అట్టహాసం వల్ల జరిగింది వారికి చేసిన వాగ్దానాలను నెరవేర్చి మీ ఋణం తీర్చుకోండి

ట్రిబ్యునల్స్ వల్ల కొంత భూమి డిక్లేర్ చేయడం జరిగింది. 10 లక్షపైగా ఎకరాలు అదనం తేలాయి. మళ్లీ ఏదైనా దుర్మార్గం చేయటానికి ప్రయత్నిస్తే యూ విల్ హ్యావ్ ఎగైన్ రివర్సెస్ ముఖ్యమంత్రిగారు ఇటువంటి ఉపన్యాసాలు తగ్గించుకోవలసిందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین (یاقوت پورہ)— جناب اسپیکر صاحب - گورنر صاحب نے اپنے خطبہ میں چند چیزوں کو واضح کیا ہے - میں اس تعلق سے کچھ بیان کرونگا کہ آج ہمارا ملک کن حالات سے دوچار ہے اور اس صورت حال کو پیش نظر رکھتے ہوئے اسمیں غور کرنا چاہئے - گورنر صاحب نے اپنے خطبہ میں یہ بات ظاہر کی ہے کہ گورنمنٹ نے تین علحدہ کارپوریشن قائم کئے گئے ہیں - جن میں سے ایک درج فہرست اقوام کے لئے ہے دوسرا پسماندہ طبقات اور تیسرا خواتین کے لئے ہے - مجھے ایسے کارناموں سے بڑی خوشی ہوئی ہے - گورنمنٹ چاہتی ہیکہ قبائلی عوام کی معاشی پسماندگی اور میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا صرف قبائلی لوگ ہی معاشی طور پر پسماندہ ہیں اگر آپ آندھرا پردیش کے علاقہ پر نظر ڈالیں تو معلوم ہوگا کہ مسلمان بھی معاشی طور پر پسماندہ ہیں - ان مسلمانوں کو نظرانداز کر دیا گیا ہے - اور اس خطبہ میں مسلمانوں کی پسماندگی اور فلاح بہبودی کا کوئی ذکر نہیں کیا گیا ہے - ہمیشہ تقاریر میں ذکر کیا جاتا ہیکہ ہم مسلمانوں کے ساتھ اچھا رویہ اختیار کرینگے - شریمتی اندرا گاندھی نے بھی کہا تھا کے مسلمانوں کی پسماندگی کو دور کرنے کیلئے گورنمنٹ اقدام کریگی - یہ تمام باتیں شعبدہ ہیں - ایسی باتوں سے مسلمانوں کے مسائل کبھی حل نہیں ہوسکتے - گورنر صاحب نے اپنے خطبہ میں یہ بھی بتایا کہ اربن ڈیولپمنٹ اتھارٹی حیدرآباد نے دونوں شہروں کیلئے سیول سنٹرس رہایشی کامپلکس اور ایک رنگ روڈ بنانے کیلئے مختلف اسکیمات شروع کئے ہیں - لیکن میونسپل کارپوریشن اور اربن ڈیولپمنٹ اتھارٹی کا آپس میں لڑائی جھگڑا چل رہا ہے - یہ اسکیمات کہاں تک عمل پیرا ہونگی پتہ نہیں - الیکشن کے دور میں سنٹرل ہوم منسٹر شری برہمانندا ریڈی نے سیلنگ ایکٹ کے بارے میں بیان دیا کہ مسلمانوں اور عیسائیوں کے ساتھ اس ایکٹ کی

نا پر نا انصافیاں ہوئی ہیں۔ اور اس مسئلہ پر غور کرنے کا یقین دئے تھے۔ اگر ان کا واقعی دیانت دارانہ بیان ہوتا تو گورنر کے خطبہ میں اس کو شامل کیا جاتا لیکن میں سمجھتا ہوں کہ یہ بیان صرف الیکشن کے سلسلہ میں تھا۔

دوران ایمرجنسی کئی مسلمانوں کو جبراً تخفیف کیا گیا ہے۔ وہ لوگ معاشی اعتبار سے پریشانی سے دوچار ہیں اور حکومت نے ان مسلمانوں پر ظلم و زیادتی کے سوا اور کوئی کام نہیں کیا ہے۔ اس سلسلے میں اس سے قبل بھی کئی دفعہ ذکر کیا اور اعداد و شمار کے ساتھ بیان کیا ہوں لیکن حکومت ان بیانوں پر نہ تو کوئی توجہ دیتی ہے اور نہ کوئی فلاح و بہبود کا کام کرتی ہے حالیہ ہریجن کانفرس میں ہریجنوں کو ہزاروں کی تعداد میں آٹو رکشائیں تقسیم کی گئی ہیں۔ چونکہ وہ لوگ معاشی اعتبار سے پسماندہ ہیں۔ لیکن اگر کوئی مسلمان معاشی اعتبار سے پسماندہ ہو تو اسکو آٹو رکشا نہیں دیا ہے۔ چونکہ وہ مسلمان ہے اگر دوسری طرف نظر ڈالیں تو پرانے شہر کی حالت ہے کہ وہاں پر نہ موزوں طریقہ پر لائٹ ہے اور نہ ڈرینیج کا کوئی انتظام ہے۔ لائٹ کا انتظام ہے بھی الیکشن کے دوران کئی دفعہ لائٹ بریک ڈون ہوجاتی ہے۔ چونکہ پرانا شہر مسلمانوں کی آبادی کا علاقہ ہے۔ سنجے گاندھی کی ماروتی کار کی وجہ سے حیدرآباد کے کئی اچھے مسلم خاندان تباہ تاراج ہوگئے ہیں چونکہ انھوں نے اس پلانٹ کیلئے ساڑھے تین لاکھ روپیہ جمع کیا تھا۔ اور انکے ساتھ ٹاٹا برلا لوگ بھی شامل تھے۔ لیکن ماروتی کار کا پتہ نہیں۔ اور حیدرآباد کے مسلمانوں کا پیسہ ابھی تک واپس نہیں ملا اور میں پوچھنا چاہتا ہوں کہ انکا پیسہ کیا ہوا۔ میں گورنمنٹ سے درخواست کرتا ہوں کہ ماروتی کار کی تحقیقات کیلئے ایک کمیشن مقرر کیا جائے اسپیکر صاحب آپ خود ان ایجنٹس کو جانتے ہیں۔ میں ان کا نام بتلانا نہیں چاہتا کمیشن کی تحقیقات پر اور وقت آنے پر نام بتلادیگا۔

حکومت اردو زبان کے تعلق سے کئی ہمدردیاں کرتی ہے کئی اچھے وعدے کئے تھے کہ اردو کو دوسری سرکاری زبان بنایا جائیگا اب یہ وعدے اور ہمدردیاں کہاں گئے۔ دھوبی بیاک ورڈ کلاس میں شامل کیا جاتا ہے چونکہ وہ معاشی حالات سے پسماندہ ہے لیکن اگر کوئی مسلمان دھوبی کا کام کرتا ہے تو اسکو بیاک ورڈ میں شامل نہیں کیا جاتا ہے۔ اور وہ پسماندگی کی زندگی گذارتا ہے تو بھی اسکو بیاک ورڈ کلاس کے کوئی مراعات نہیں ملتے چونکہ وہ مسلمان ہے۔ کیا یہ سب سیکولریزم ہے اور وہ سیکولریزم کا دعوی کرتے ہیں۔ اس ایمرجنسی میں مسلمانوں کے ساتھ بہت سی ناانصافیاں ہوئی ہیں اور وہ تباہ تاراج ہوگئے ہیں۔ اس علاقہ کے یم۔ایل۔اے۔ ہیں وہ جانتے ہیں کہ نعمر نوٹس کے ناسپلی نرر تاج آئسکریم کے

علاقہ میں مسلمان لوگ اپنا کاروبار کرتے تھے۔ ان کے کاروبار کی وجہ سے ٹرافک میں خلل ہوتا ہے کہہ کر ان لوگوں کے کاروبار کو وہاں سے برخاست کردیا گیا ہے۔ لیکن دارالسلام سے کپڑا منڈی کا بھی علاقہ چھوٹا اور تنگ ہے اور وہاں پر بھی ٹرافک کا خلل پڑتا ہے اسلئے وہاں کے کاروباری لوگوں کو بھی وہاں سے ہٹادیا جانا چاہئے لیکن انکو نہیں ہٹایاجاتا ہے۔ چونکہ وہ اس علاقہ کے ہندو ہیں اور ناسلی علاقہ میں مسلم ہیں انکو ہٹادیاجاتا ہے۔ مسلمانوں پر اسطرح سے ظلم و زیادتی ہورہی ہے۔ افضل گنج پر بھی ٹورسٹ لاری والوں کو ہائیکورٹ کے فیصلہ پر متبادل جگہ بتا کر ہٹادیا گیا ہے۔ جونکہ وہاں روڈ چوڑی کرنا ہے۔ اور ایک دوسرا واقعہ لیجئے معظم جاہی مارکٹ پر میوہ والوں کو ایک گھنٹہ کی نوٹس پر وہاں سے ہٹا دیا گیا تاکہ ٹرافک میں خلل پیدا نہ ہو۔ ایک بیوپاری پچیس ہزار روپیے کا کچا مال لیکر اپنا کاروبار چلا رہا تھا اسکو بھی وہاں سے ہٹا دیا گیا اور وہ پچیس ہزار کا مال خراب ہوگیا اور اب منڈی سے اپنا کاروبار چلا رہا ہے۔ ایمرجنسی کے دوران مسلمانوں پر بہت ظلم و زیادتی کی گئی ہے اور اس ظلم و زیادتی کی بناء پر بہت سے لوگ تباہ و برباد ہوگئے ہیں میں نے اپنے علاقہ کے دورہ کے لئے گورنر، چیف منسٹر اور منسٹرس کو مدعو کیا تھا۔ انھوں نے اس علاقہ کی ترقی و پانی اور مناسب بلدی انتظامات کیلئے یقین دیئے تھے لیکن وہ وعدے ابھی تک پورے نہیں ہوئے۔ راج بھون میں لانس کیلئے کافی پانی سربراہ ہوتا ہے۔ لیکن پرانے شہر میں پانی سربراہ نہیں ہوتا ہے۔ اگر پانی بھی آتا ہے تو بیوہ کے آنکھوں سے آنسو ٹپکنے کے برابر ہوتا ہے۔ جس طرح سے ان لوگوں کو کوئی کام کیلئے کیوسسٹم رائج ہے اسطرح سے پرانے شہر میں پانی کیلئے راتوں میں نل کے پاس گھڑوں کا کیو سسٹم ہے منسٹرس ان کو بھول جاتے ہیں وہ بے دریغ پانی بہا کر لانس لگا کر زعفران جھیل قدمی کرتے ہیں تاکہ بلڈ پریشر کے مریض نہ بنیں لیکن غریب مسلم کے لئے پانی پہنچانا بھول جاتے ہیں۔ ایسے ظلم و زیادتی کا اقتدار زیادہ دن نہیں چلتا۔ اگر چلتا تو آصفیہ اور مغلیہ دور کبھی فنا نہیں ہوتا یاد رکھئے ظلم و زیادتی کی حکمرانی زیادہ دن نہیں چل سکے گی۔ آپ خود دیکھ رہے ہیں، بات جمہوریت کی کرتے ہیں۔ لیکن ووٹوں کے ڈبوں کا کیا حال ہوا ہے۔ ایک نیا عجیب طریقہ ہے کہ ووٹرس کو پریشان کرنے کیلئے پریسائیڈنگ آفیسر ووٹروں سے ایسا انٹرویو لیتے ہیں ان کا نام، اباں کا نام وغیرہ دریافت کرتے ہیں جیسا کہ پریسائیڈنگ آفیسر خود اپنی بیٹی سے انکی شادی رچانا چاہتا ہو۔ حکومت ان تمام باتوں پر توجہ دے اور جمہوریت پر عمل کریں۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے وقت دیا۔

శ్రీ కె రంగదాసు (కొల్లాపూర్) — అధ్యక్షా, మన రాష్ట్రములో గవర్నరు గారు యిచ్చిన ప్రసంగములో స్వభావ విరుద్ధమైన విషయాలు చాలా ఉన్నవని చెప్పడానికి చింతిస్తున్నాను ప్రత్యేకించి ఎన్నికల విషయంలో వారు ఏదైతే చెప్పారో ఒక పొలిటికల్ లీడర్‌గా యీ ఎన్నికల విషయంలో సంతృప్తిని వెల్లడించడము ప్రజలకు అభినందనలు తెలపడము జరిగింది. వారి ఉభయశాసన సభల ప్రసంగంలో మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఎన్నికలు ప్రశాంతంగా జరగటం ఎంతో ముదావహమైన విషయం ఈ సందర్భములో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి మీ ద్వారా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను " అని వారి ఉపన్యాసములో చదివి వినిపించారు నిజముగా ఆ ఉపన్యాసము ముఖ్యమంత్రిగారు, మంత్రిమండలి కలిసి తయారుచేసినది కాబట్టి దానిని వారు చదివి వినిపించారు మరి యీ ఎలక్షన్స్ ప్రశాంతంగా జరిగాయని అనడానికి ఆధారాలు ఏమీ లేవు ఎందుకంటే పోలీసు జులుము ఉపయోగించి మాత్రమే ఓటు వేయించుకున్నారని చెప్పాలి సబ్ ఇన్‌స్పెక్టర్లు చెప్పిన దానిని బట్టి పీనుగులు ఎన్ని వెళ్ళిపోయినా జనతా పార్టి రావడానికి వీలులేదని అన్నట్లుగా డి. ఎస్. పి లు కూడా చెప్పారు ఇదేనా ప్రశాంతంగా జరిగిన ఎన్నికల సంభ్రమము ఇందు కోసమేనా కోటానుకోట్ల రూపాయలు ఖర్చు చేసామని చీఫ్ మినిష్టరుగారు చెప్పారు ప్రజలను భయపెట్టి, సబ్ ఇన్‌స్పెక్టర్ల చేత గ్రామ గ్రామాలలో ఎన్నికల ప్రచారాలు చేయిస్తూ ఉంటే. ప్రజలను భయపెడుతూ ఉంటే ఎట్లాగ ప్రశాంత వాతావరణములో ఎన్నికలు జరిగాయని అనాలి చాలా చోట్ల యిలాంటి దారుణమైన ప్రచారము చేసి ప్రజలను భయపెట్టి, సబిన్స్పెక్టర్సును జీపుల్లో గ్రామగ్రామాల్లో త్రిప్పించి, ప్రచారము చేయిస్తూ భయపెడుతూ వుంటే మీరు కాంగ్రెస్‌కు ఓటు చేయకపోతే మీ వ్రేళ్ళను కోసివేస్తామని, మిమ్మలను జైళ్లలో పెడతామని, జాగ్రత్త అని అమాయక ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకునే పద్ధతిని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టి, పోలింగుకు నాలుగైదు రోజుల ముందు పోలీసు అధికారులకు వుత్తర్వులు యిచ్చి, కాంగ్రెస్‌వారు ఏదైనా దౌర్జన్యం చేస్తే ఏమి చర్యలు తీసుకోకుండా వదిలిపెట్టుమని, యితరులు చేస్తే బుక్ చేయండి, జైళ్ళలో పెట్టండి అని ఆదేశాలు యిచ్చిన ముఖ్యమంత్రిగారు రొమ్ము విరుచుకొని బ్రహ్మాండంగా సాధించామంటే అర్థం ఏమిటి ? ఇలాంటి దానిని గవర్నరు గారు ప్రశాంతమైన వాతావరణములో ఎలక్షన్స్ జరిపించామంటే సిగ్గు చేటు అయిన విషయం.

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ) —అధ్యక్షా. రంగదాసుగారు. చెప్పిన పద్ధతిలో

శ్రీ కె రంగదాసు —నేను అన్న ప్రతి మాట ఋజువు చేసేదానికి సిద్ధముగా వున్నాను. అది ఋజువు చేయకపోతే రాజీనామా యిస్తాను, ఋజువు చేస్తే మీరు రాజీనామా యిస్తారా ? హృదయం వున్న ప్రభుత్వమైతే కమీషనును ఏర్పాటు చేయాలని చెబుతున్నాను ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—సబిన్స్పెక్టర్సును జీపుల్లో త్రిప్పి చేయించారని చెబుతున్నారు, అసలు పోలీసును గాని ప్రభుత్వమును గాని మేము ఎన్నికలలో వుప

యోగించుకోలేదు, సిద్ధాంతపరంగా జరిగిన ఎన్నికలలోనే, యీ రాష్ట్రములో కాంగ్రెస్ గెలిచింది, రంగదాసుగారిలాంటి పెద్దలు హుందాతనంగా మాట్లాడితే బాగుంటుంది, సబినిస్పెక్టర్సు చేత ప్రచారము చేయించుకునే కర్మ యీ రాష్ట్రములో కాంగ్రెస్‌కు పట్ట లేదు.

శ్రీ కె రంగదాసు — బహుశః నాగేశ్వరరావు గారి నియోజకవర్గములో అలా చేశారో, చేసినా వారు మరుగుపరస్తున్నారేమో తెలియదు గాని ప్రత్యక్షంగా మా ప్రాంతములో జరిగిన వ్యవహారము బయటపెడుతున్నాను ప్రభుత్వం యీ రోజు కమీషనును ఏర్పాటు చేసి విచారణ చేయించడానికి సిద్ధంగా వుంటే ఋజువు చేస్తాను, లేకపోతే ఏ శిక్షకు అయినా సిద్ధంగా వున్నానని ఛాలెంజి చేస్తున్నాను

శ్రీ వసంత నాగేశ్వరరావు — తప్పకుండా.

శ్రీ కె రంగదాసు :—మీరు చెబితే ఏమి లాభం ? ముఖ్యమంత్రిగారికి బదులుగా కూర్చున్న ఆర్థిక మంత్రిగారికి ఛాలెంజి చేస్తున్నాను, ఒప్పుకోమనండి గవర్నరుగారు చెప్పింది ఎంత దిగజారిన పరిస్థితి గురించో అర్థం చేసుకుంటే తెలుస్తుంది, ఒక గవర్నరు గారేమో నెగ్గుతానని రాజీనామా చేసి పరుగెత్తి వెళ్ళిఓడిపోయారు, కాంగ్రెస్‌వారికి అభ్యర్థులు దొరకని పరిస్థితిలో గవర్నరుగారి చేత రాజీనామా చేయించి ఓడించే పరిస్థితి తెచ్చుకున్నారు. ఈ ఎన్నికలు ఎంత ప్రశాంతంగా జరిగాయని చెప్పుకుంటున్నారో అంత దుర్భరంగా నీచాతినీచంగా ప్రెషర్సు తెచ్చి జరుపుకొని గెలుచుకున్నారు. అంతే గాదు, డబ్బాలు పగలగొట్టి దొంగ బ్యాలెట్ పేపర్సుతో నింపి మెజారిటీ తెచ్చుకున్నారు ప్రజాభిప్రాయము వారికి అనుకూలంగా లేదు, మొరార్జి దేశాయ్ యిక్కడికి వచ్చినప్పుడు మమ్ములను వార్న్ చేశారు. తప్పకుండా దక్షిణ భారతదేశములో అన్యాయాలు జరుగుతాయని చెప్పారు. జాగ్రత్తగా వుండండి అని చెప్పారు, బ్యాలెట్ డబ్బాలు తీసుకు వెళ్లే లారీల వెంట వెళ్ళండి, అవి సీలు చేసి స్టోర్ చేసే చోట కాపలా వుండండి అని చెప్పారు,

శ్రీ ఎ. వీరప్ప(నల్లమడ) :— అధ్యక్షా

శ్రీ కె రంగదాసు — ఆర్థిక మంత్రిగారు నేను చెప్పేది అబద్ధం అంటే ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాను మొరార్జీ దేశాయ్‌గారు చెప్పిన మాటలను మేము పాటించలేనందువల్ల యీ రోజు మా గొంతుకలను మేమే కోసుకున్నట్లు అయింది, యీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలకు బలి అయిపోయామని బాధ పడుతున్నాం. ఉత్తర హిందూస్తానములో వారు అనుభవించారు కాబట్టి ప్రతి పోలింగు బాక్స్ వెంట మనుష్యులు వెళ్ళారు, కాపలా కాశారు, అందువల్ల అధికారులు చేయదలచుకున్న ఇంద్ర మహేంద్రజాలం చేయలేకపోయారు, ప్రధాన మంత్రిగారి రాష్ట్రం అయినటువంటి ఉత్తరప్రదేశ్‌లో ఒక్క కాంగ్రెస్ అభ్యర్థి కూడా రాకుండా మొత్తం 85 సీట్లు జనతా పార్టీకి వారి అనుయాయులకు వచ్చాయి దక్షిణ భారత దేశములో యీ ప్రభుత్వాల మీద విశ్వాసం వుంచాము, ఎందుకంటే ఎమర్జన్సీ టైములో ఉత్తర భారత దేశములో ఎంతైతే హింస పెట్టి నాశనం చేశారో, ఆ రకంగా యిక్కడ చేయ

లేదు, యీ అన్యాయాలకు యీ ప్రభుత్వం ఎందుకు తలపడుతుంది అని అనుకున్నాము. కాని ముఖ్యమంత్రి గారు చివరి రోజు మాకు 42 స్థానాలు వస్తాయని ఏ విశ్వాసముతో చెప్పారు ప్రజల మీద వున్న విశ్వాసం కాదు, ప్రజలు గెలిపిస్తారన్న విశ్వాసం గాదు, వారి మనస్సులో వున్నది. వారు చేయించుకున్నది-డూప్లికేటు బ్యాలెటు పేపర్సు సిద్ధం చేసుకొని చేశారు ఆ విధంగా విజయం సాధించి తగుదునమ్మా అని 41 స్థానాలు తెచ్చుకున్నామంటే, అది వెంగళరావుగారి ప్రతిభ, కాంగ్రెస్ నాయకుల ప్రతిభ, అంటే శుద్ధ అబద్ధం అది మాత్రం నిజం గాదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎలక్షన్స్ జరిపించామంటే నిర్భయంగా కమీషనును ఏర్పాటు చేస్తే అవి అన్ని ఋజువు అవుతాయి. పత్రికలలో కూడా చూశాము, ఒక నియోజక వర్గములో లారీలో అలాంటి పెట్టెలు పోతూ వుంటే పట్టుకున్నారు అలాంటివి ఒక రోజు కుండలు బ్రద్దలు కాకతప్పదు, జనతా పార్టి అతుకుల బొంత అన్నారు, యీ రోజు ఏ బొంత వచ్చింది ఏ బొంత లేకుండా కాంగ్రెస్ పార్టీకి ఉతకడానికి చింపు లేకుండా పోయిందనేది అర్థం చేసుకోండి, ఆవు దూడను అడవుల పాలు చేశారు, యీ ఎన్నికలలో టెలిఫోనులో మాట్లాడుతుంటే ట్యాప్ చేశారు, అమెరికాలో వాటర్ గేట్ వ్యవహారములో ప్రెసిడెంటుకు పట్టిన దుస్థితి పట్టకుండా వీరు జారుకుని పోయారు ఇంతకంటే దారుణమైన విషయం ఏముంది? చిన్న చిన్న వ్యక్తులు మాట్లాడుకున్నా ట్యాప్ చేయడానికి ప్రయత్నం చేశారు, టెలిఫోను మీద మాట్లాడే ప్రతి మాటను ట్యాప్ చేశారు, అంత ధైర్యము వున్నవారు అయితే ప్రజలలో విశ్వాసం వున్నవారు అయితే యిటువంటి చిన్న విషయాలకు ఒడిగట్టవలసిన పని లేకుండెను ప్రతిపక్షాల మీద యిలాంటి నిర్బంధాలు పెట్టి వత్తిడులు తెచ్చినప్పుడు అవి మీ గొంతుకలకు ఉచ్చులు పడే పరిస్థితి ఏర్పడిందని అర్థం చేసుకోవాలి, మీసా క్రింద ఎన్ని అన్యాయాలు జరిపారు, ప్రధాన మంత్రిగారు ఓడిపోయిన మరుక్షణములోనే దేశము మీద అంత ప్రేమ వచ్చిందా? ఆనాడు పెట్టిన ఎమర్జన్సీ తీసివేసే పరిస్థితి ఏర్పడింది, అంతకు ముందు యీ దేశము మీద ఎటువంటి కఠోరమైన వుద్దేశం వుందో అర్థము అవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలు వుండాలని ఎమర్జన్సీ పెట్టుకున్నారు, దినదినానికి ప్రజలకు వారి మీద ఏర్పడినటువంటి అసంతృప్తిని అర్థం చేసుకొని యింకా కొన్ని నెలలలో పరిస్థితి ఏమి అవుతుందోనని, తొందరపడి ఎలక్షన్స్ జరిపి ఫలితం అనుభవించారు 11-50 a.m

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్ గవర్నరు గారి ప్రసంగం మీద అసెంబ్లీలో చర్చ జరుగుతున్నది; రాష్ట్ర విషయాల మీద, దేశ పరిస్థితులకు సంబంధించి కాదేమో అనుకుంటాను, యిక్కడ ఎలక్షన్స్ సక్రమంగా జరుగ లేదనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు, అలా చేయడానికి వారికి అవకాశం వుంది గాని యితర రాష్ట్రాల విషయములో మన రాష్ట్ర శాసనసభ సమావేశములో చర్చించడం అసమంజసమనుకుంటాను

Mr Deputy Speaker,— We should confine to the state affairs only

శ్రీ కె. రంగదాసు :— గవర్నరుగారు స్టేటులో జరిగినటువంటి ఎలక్షన్స్ గురించి చెప్పలేదు. పార్లమెంటు ఎలక్షన్స్ గురించి చెప్పారు ఎమర్జన్సీ స్టేటుకు సంబంధించింది, మొత్తం దేశానికి సంబంధించింది కూడా

శ్రీ కోన ప్రభాకరరావు :—పార్లమెంటు ఎలక్షన్స్ యిన్ అవర్ స్టేటు గురించి చెప్పారు. దేశ పరిస్థితి గురించి చెప్పలేదు

శ్రీమతి జె ఈశ్వరీబాయి :— పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్ రంగదాసుగారు చెబుతున్నది మొత్తం దేశానికి సంబంధించినది ఎమర్జన్సీ వచ్చింది ఒక స్టేటుకే గాదు, మన స్టేటులో కూడా లేదా? మీసా క్రింద అరెస్టులు చేయలేదా ? అందుకని వారు చెప్పేదానిలో తప్పు ఏమీ లేదు

శ్రీ వంకా సత్యనారాయణ :—ప్రభాకరరావుగారు ఎడ్వకేటు కూడా అసెంబ్లీకి కాదు, పార్లమెంటుకు ఎలక్షన్స్ జరిగినవి పార్లమెంటు ఎలక్షన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఒక భాగం నేషనల్ పాలసీస్ మీద వర్డిక్ట్ యివ్వడం జరిగింది గవర్నరుగారి ప్రసంగములో ఆ ఎలక్షన్స్ గురించి చెప్పారు. అందువల్ల ప్రత్యేకంగా మన రాష్ట్రం గురించి మాట్లాడుమని చెప్పడం, లీగల్‌గా గాని పొలిటికల్‌గా గాని కరక్టు గాదు అందరు నేషనల్ లీడర్సు ఎడ్రస్ చేశారు.

Sri V Sri Krishna (Mangalagiri) —The State has passed an unanimous Resolution for nationalisation of Sugar industry. Has it not got any relation with the decisions taken at the Centre or to the policies enuciated by it? There are corcurrent subjects too,
12-00 noon ఇప్పుడు ఒక విషయం ఉంది The whole set up is going to change, We have got every right to discuss ఊరికే సంబంధం లేదు అంటే ఎలాగ? దేశంలో పెద్ద ఎలక్షను జరిగింది, రిజల్టు వచ్చింది ఇప్పుడు దానిని ఎనలైజు చేయడానికి ప్రతి సభ్యునికి రైట్ ఉంది.

శ్రీ కోన ప్రభాకరరావు :—మన గవర్నరు గారి అడ్రసులో ఎలక్షన్సు ప్రశాంతంగా జరిగాయని మన రాష్ట్ర పరిస్థితులను గురించి చెప్పారు దేశ పరిస్థితుల గురించి చెప్పే అధికారం వారికి లేదు ఆ విషయం గురించి తర్జనభర్జనలు అనవసరం గౌరవ సభ్యులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో ఏదో చేసారని చెప్పారు. ఆ విషయం చెప్పండి. ఆ హక్కు సభ్యులకు ఉంది అంతేగాని ఇతర రాష్ట్రాల గురించి మనకు సంబంధం లేదు అందుచేత గవర్నరుగారి ప్రసంగంమీద చర్చలో మన రాష్ట్ర విషయాలు చర్చించవచ్చు అని మిగిలినవి చర్చనీయాంశాలు కావని నా వాదన

శ్రీ కె. రంగదాసు :— నేను ఈ రాష్ట్రంలోని విషయం కాకుండా ఇతర రాష్ట్రాల విషయం తెచ్చాను అంటే దానికి కారణం ఉంది ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో ఉన్న మొత్తం 85 సీట్లలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా పోయిందని చెప్పాను. మీసం లేకుండా మీసాలు పెట్టి చేసిన విషయం సభ దృష్టికి తెచ్చాను. గవర్నరుగారి ప్రసంగంలో వంటనూనెల ధరలు

పెరగటం ప్రభుత్వం గమనించిదంని. ఈ సమస్యను పరిష్కరించడంకోసం దిగుమతైన దేశీయమైన వంట నూనెను ఎక్కువ అందుబాటులో వుంచటానికై తగు చర్యలు తీసుకోబడ్డాయని చెప్పారు ఇప్పుడు వంట నూనెల ధరలు చాలా తగ్గిపోయాయట కిలో 6-20 పైసలు ఉన్న మంచి నూనె ధర అమాంతంగా పెరగడానికి కారణం మీ ప్రభుత్వం కాదా ? మీ కేంద్ర ప్రభుత్వం కాదా అని నేను అడుగుతున్నాను? గుజరాత్ నుంచి వస్తున్న నూనెల మీద మీరు ఎలక్షను ఫండు తీసుకొనడంవల్ల ధర పెరిగిందనే విషయం నిజం కాదా అని అడుగుతున్నాను బీద ప్రజలు మంచినూనె వాడరని మీరు అనుకున్నారా ? కూరలలో నూనె వేసుకోడానికి బదులు నీరు వాడే పద్ధతి ఏమైనా మీ ప్రభుత్వం సృష్టించిందా ? నూనెల ధరలు బ్రహ్మాండంగా తగ్గినట్లు చెప్పారు ఏమి తగ్గింది ? జనవరి నుంచి కిలో మంచినూనె 10-40 పైసలు వరకు తెచ్చి పెట్టారు. మీకు ఎలక్షను ఫండు క్రింద ఇచ్చిన డబ్బు గురించి ఇలాగ జరిగిందనే విషయం గుర్తుంచుకోవాలి మన రాష్ట్రంలో తుఫాను ఎంతో బీభత్సాన్ని కలిగించిదని, నష్టాన్ని కలిగించిందని మనకందరికీ తెలుసు అప్పుడు మంత్రులందరూ ఆయా ప్రాంతాలకు బ్రహ్మాండంగా పరుగెత్తారు వారికి సహాయం చేస్తున్నట్లు బ్రహ్మాండమైన ఉపన్యాసాలు చేసారు. కాని ఉపన్యాసాలలో చెప్పినదానిలో 10 % అయినా సహాయం చేసారా అని అడుగుతున్నాను. తుఫాను బాధితుల క్రింద ఏదైతే సహాయం ప్రభుత్వానికి అందినదో దానిని ఈ రోజుకైనా ఆ బాధితులకు చెల్లించారా అని ప్రశ్నిస్తున్నాను చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లుగా మీ వ్యవహారం ఉంది వర్షాలు లేని ప్రాంతాలలో బాధపడుతున్న వారికి సహాయం చేస్తున్నామని చెప్పారు అటువంటి ప్రాంతాలలో ఎవరికి మీరు సహాయం చేసారు ? మీరు వేరుశనగమీద వేసిన పన్నును అది పండకపోయినా నిలదీసి వసూలు చేసారు అమాయకులైన ప్రజలు ఈ రాష్ట్రంలో ఎక్కువగా ఉండడంచేత ఎలక్షన్సులో లక్షలాది రూపాయలు మీరు ఖర్చు పెడుతున్నారు. ఒక్కొక్క పార్లమెంటు సభ్యుడు 35 వేల రూపాయలకన్నా ఎక్కువ ఖర్చు పెట్టకూడదని మీరు చట్టాలు చేసారు. ఆ చట్టాలు ఎందుకు చేసారని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం మీ చేతులలో ఉన్నప్పుడు అది తీసివేయవచ్చు కదా. శ్రీ కొత్త రఘురామయ్యగారు ఈ ఎలక్షన్సులో ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టారని అడుగుతున్నాను శ్రీ బ్రహ్మనందరెడ్డి గారిని ఓడించడానికి సుమారు 40 లక్షల రూపాయలు తీసుకొని పోయారని చాలా మంది అంటున్నారు ఈ లక్షలాది, కోట్లాది రూపాయలు ఎక్కడినుంచి తీసుకొని వచ్చి ఖర్చు పెట్టారు ? ఈ సొమ్ము ప్రజలది కాదా ? ఏ బిల్ అయినా మార్చి 7వ తేదీలోగా రావాలని ఆర్డర్సు ప్రభుత్వం ఇచ్చింది. ఆ డేట్ను ఎందుకు పెట్టారు ? దాని అర్థమేమిటి ? ఆ బిల్సులో మీ పర్సంటేజి వసూలు చేసుకున్న విషయం కాదంటారా ? అసలు మార్చి 31 వరకు బిల్సు అన్నీ చెల్లించాలి మార్చి 7వ తేదీ నిర్ణయించి ఆ బిల్సులో నిర్బంధంగా 10% వసూలు చేసుకున్న విషయం నిజం కాదంటారా ? బస్‌కు 400 రు లు చొప్పున లారీకి 200 రు. లు చొప్పున వసూలు చేసిన విషయం కాదంటారా ? 10 వేల రూపాయల ఆర్డరు ఉన్న ఏ కొట్టులోనైనా డబ్బు వసూలు చేయ లేదంటారా ? ఈ విధంగా అన్ని విధాలా లొంగదీస్తూ

లక్షలాది, కోట్లాది రూపాయలు వసూలు చేసి దానిని ఖర్చు పెట్టి, పోలీసు ఆఫీసర్సును పెట్టి ప్రజలను భయపెట్టి 41 స్థానాలను కాంగ్రెసువారు సంపాదించారు శ్రీ సంజీవరెడ్డి గారి నియోజక వర్గానికి కూడా నకిలీ డబ్బాలు పంపించారు వాటిని పట్టుకున్నారు లేకపోతే ఆ సీటు కూడా పోయేది ఈ రకంగా చేసిన మీరు ప్రశాంత వాతావరణంలో
12-10 p m చాలా న్యాయంగా ఎలక్షన్సు జరిపామని చెప్పడం సిగ్గుచేటు మన ఫైనాన్సు మినిస్టరు గారు మద్రాసు స్టేటుకు ప్రచారానికి వెళ్ళారు అక్కడ కూడా వారికి ఎంతోమంది స్నేహితులు ఉన్నారు అక్కడ కాంగ్రెస్ ఏమైనది? వారు ఎ డి ఎమ్ కె. కు ఇక్కడ నుంచి ఎన్ని సంచులు తీసుకొని వెళ్ళారో, అక్కడ నుంచి ఇక్కడకు ఎన్ని సంచులు తీసుకొని వచ్చారో వారికే తెలియాలి ఎన్ని అన్యాయాలు చేసినా ఈ రోజు కేంద్రాన్ని దక్కించుకోలేక పోయారు. మీ రోజులు ఎంతవరకు ఉంటాయి మీ ప్రభుత్వాలు చేసిన అన్యాయాలకు మీరు బాధ్యులు కారా? కరుణానిధిని, నందిని శశపడిని ఏ విధంగా చేసారో మీ మంత్రులు ఒక్కొక్కరు చేసిన తప్పులు ఈ రోజు విచారణకు తెస్తే మీ గతి ఏమవుతుంది. కాంగ్రెస్ పభుత్వాలు అయినా సరే మీకు వ్యతిరేకంగా పోతుంటే వాళ్ళమీద విచారణ పెట్టడానికి త్రాళ్ళు బిగిస్తున్నారు మీరు చేసిన పాపాలు తక్కువ లేవు మీ స్నేహితులుగా, మీ చంకలో ఉండాలనే రోజులు పోయాయి ప్రణాళిక వ్యయం గత సంవత్సరం 291 కోట్లు అయితే ఈ సంవత్సరం రూ 366 కోట్లకు పెరగ వచ్చునన్నారు. రూ 366 కోట్లు వచ్చినా, రూ 766 కోట్లు వచ్చినా 30 సంవత్సరాలు పరిపాలన జరిగినా గ్రామ ప్రజలకు మంచినీళ్ళు ఇవ్వలేని దుస్థితిలో ఉంది ప్రభుత్వం మంచినీళ్ళ త్రాగటానికి అవకాశాలు లేని పరిస్థితిలో రాష్ట్రాన్ని పెట్టి ఈ తప్పు గ్రామ పంచాయితీలకు అంటగట్టి మీ అసమర్థతనుకప్పిపుచ్చుకొనడానికి చూస్తున్నారు ఈ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా చేసింది మీరు కాదు మొదటి నుంచి ఉంది. రైతాంగం ఉంది కష్టపడి పని చేస్తున్నవాళ్ళు ఉన్నారు నీటి వనరులు ప్రధానంగా పెంచాం అంటున్నారు మీరు పెంచిన నీటి వనరులు ఏమిటి ఆలోచిస్తే, ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటి తెలుస్తుంది అనేక నదులు ఉన్నాయి ఉంచే కూడా మీరు వాటిని ఉపయోగించకోకుండా వాటిలో కూడా రాజకీయాలు పెట్టి అనేక స్కీములు అమలు చేయకుండా ఆ ఆఫీసర్ల మీద ఈ ఆఫీసర్ల మీద నెట్టుతున్నారు నీటి వనర్లు ప్రధానంగా పెంచాము, ఉత్పత్తి పెరిగింది అని అనుకోడం చాలా సిగ్గుచేటు విద్యుచ్ఛక్తి గురించి చాలా అభివృద్ధి సాధించాము అంటున్నారు బావుల క్రింద పంటలు పెట్టారు. వాళ్ళ ఏ విధంగా పాడైపోయారో మంత్రులకు, ముఖ్యమంత్రికి, అధికారులకు మొరపెట్టుకొన్నప్పటికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయలేదు ఆ సంగతి మీకు ఏమైనా పట్టిందా? సిటీస్‌లో ఉన్న ఆఫీసుల్లో 24 గంటలు విద్యుచ్ఛక్తి కాల్చుకుంటున్నారు అదే విద్యుచ్ఛక్తి జిల్లాలకు సప్లయి చేస్తే రైతాంగానికి ఎంతో ఉపయోగపడి ఉండేది, ఉత్పత్తి కూడా ఎంతో పెరిగి ఉండేది ఇంత అవినీతికరమైన పరిపాలన చేస్తూ ఇది మంచి పరిపాలన అని చెప్పుతుంటే నమ్మడానికి ప్రజలు గ్రుడ్డివాళ్ళు కాదు, మూగవాళ్ళు కాదు మీరు ఎటువంటి నీతి విహీనమైన వాళ్ళో ప్రజలకు తెలుసు మీకు కూడా రోజులు వచ్చాయి. ఇప్పుడు కేంద్రానికి వచ్చింది 41 సీట్లు వచ్చాయి అంటున్నారు. కేంద్రంలో ఏ గతి

పట్టిందో మీకూ అదే గతి పడుతుంది ఎస్. సి లకు కార్పొరేషన్లు పెట్టి ఇన్ని లక్షల మందికి సహాయం చేసాం అంటున్నారు వేలకొలది అప్లికేషన్లు వస్తే వాటిని అడిగినవాళ్లు లేరు రాజకీయ రంగంలో ఉన్నవాళ్ళను మీ వైపుకు ఉంచుకో దానికి అందులో పెడుతున్నారు వాళ్ళ జేబులు నిండిపోయాయి వాళ్ళు మీమీదే దెబ్బ తీస్తారు ఎన్ని కార్పొరేషన్లని పెట్టి వాళ్ళను కాంగ్రెస్‌లో చేర్చుకుంటారు అవి కేవలం పగటి కలలు. ఆ కలలు తీరే అవకాశం ఉండదు ఆ కలలు మటుమాయమవుతాయి ఆసుపత్రుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. గవర్నర్ అర్తొపెడిక్ ఆసుపత్రి తీసుకొని బ్రహ్మాండంగా చేసారు అంటున్నారు డబ్బు ఇవ్వలేనివాళ్ళు వెడితే లంచం ఇవ్వమని అడుగుతున్నారు అక్కడ డబ్బు ఉన్నవాళ్ళకు రావే ఈ రోగాలు ఆస్పత్రులలో సహాయం ఇవ్వకపోతే ఎక్కడికి వెళ్ళాలి వాళ్లు. ఈ శాఖలన్నీ బాగా పనిచేస్తున్నాయి అని గవర్నర్ అనడం హాస్యాస్పదంగా ఉంది.

శ్రీ ఎమ్ నానాదాస్ (సర్వేపల్లి) — అధ్యక్షా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయతలుస్తున్నాను. భూసంస్కరణలు అమలుచేయడం అనే విషయంలో మనం చాలా వెనుకపడి ఉన్నాము పేదలకు భూములు సక్రమంగా దొరకడంలేదు పది లక్షల ఎకరాలు సర్‌ప్లస్ ఉంటే లక్ష 70 వేల ఎకరాలు తీసుకొన్నాం, 80 వేల ఎకరాలు పంచాము. అంటున్నారు ఎంతకాలం వీటికోసం పేదలు ఎదురు చూడాలి వాళ్ళను మభ్య పెట్టడం జరుగుతున్నది ట్రిబ్యునల్సు వేయాలని అనుకొన్నాము ఆ పంథా చూస్తే ప్రజలకు మేలు జరగలేదు దానిలోని ఆఫీసర్లు బాగుపడ్డారు భూస్వాములు భూములు దాచుకొనడానికి అవకాశాలు కలిగాయి గ్రామ స్థాయిలో కమిటీలు వేయాలంటే శాసన సభ్యులను కూడా సంప్రదించ లేదు ఒక్కొక్క రైతు 20 వేలు, 30 వేలు ఖర్చు పెడుతున్నాడు ఈ డబ్బు మధ్యవర్తులు తిన్నారు ప్రభుత్వం పెట్టిన మంచి కార్యాలను అమలు జరపకుండా ప్రజలకు ప్రతిఫలం లేకుండా జరుగుతున్నది. ఈ రకంగా పేద ప్రజలను మోసం చేస్తున్నారు ప్రభుత్వం చేసే వాగ్దానాలు అమలుజరిపే పద్ధతులు సక్రమంగా లేకపోతే ప్రజలు ఊరుకోరు

ముఖ్యంగా ఈ లాండు సీలింగు గవర్నమెంటు పాస్ చేసి టెంపుల్ లాండ్సు అన్నీ తీసుకోవడము జరిగింది మన ఆంధ్ర రాష్ట్రములో దాదాపు 5 లక్షల ఎకరాలు ఉంది దీనిని ఎవరు మేనేజ్‌మెంటు చేస్తున్నారు అంటే మన ప్రభుత్వమే మేనేజ్‌మెంటు చేస్తోంది మరి ఈ భూమిని, దీని ఫలితాన్ని ఎవరు అనుభవిస్తున్నారు అంటే పెద్ద పెద్ద భూస్వాములు అనుభవిస్తున్నారు డబ్బుకలవాళ్లె, ధనవంతులే అనుభవిస్తున్నారు. వారిని తొలగించి ఈ భూములు అన్నిటిని అవే రేట్సుకి లీజుకి పేదవారికి యివ్వడానికి ఏమి కష్టము అని గవర్నమెంటుని నేను ప్రశ్నిస్తున్నాను ఎందుకు ఇవ్వలేదు అంటే వీళ్లంతా చచ్చిపోయిన తరువాత వీరి తరువాత వచ్చే వీరి పిల్లలకైనా ఇస్తారా అని నేను అడుగుతున్నాను ఈ రకంగా అవకతవకలు మనము చేస్తూపోతూ హరిజనులకు ఎనమిదిన్నర లక్షల కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇచ్చాము అంటున్నారు ఎక్కడ ఇచ్చినారు వీరు ? ఈ హరిజనులు ఈ వెనుకబడినటువంటి వర్గాలు ఊరికి దూరంగా ఉండాలి ఇంకా దూరంగా ఉండాలి. అనే పద్ధతిలో వీళ్లని సెగ్రగేట్

చేస్తూ ఇచ్చినటువంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయి. ఇద అంతా పెద్ద కుట్ర అనిపిస్తోంది. సమాజంలో వెనుకబడిన వారికి అన్నీ చేస్తున్నాము అని చెపుతూ ఉంటే ఈ ప్రభుత్వ దృక్పథము ఏమీ చేయకుండా ఇలాగే ఉంటే మార్పులు బై ఫోర్సు వస్తాయని చెప్పి కూడా నేను మనవి చేస్తున్నాను ఇంక రైతుల మీద, గత రెండు సంవత్సరాలలో వేసినటువంటి పన్నులు చెప్పడానికి వీలులేదు అవి అపరిమితము లాండు టాక్సు, సరే, కమర్షియల్ క్రాప్సు మీద వేసిన టాక్సు, కంపల్‌సరీ లెవీ ప్రొక్యూరుమెంటు, ఈ రకంగా పెట్టి రైతులందరినీ నానా భీభత్సము చేసినారు కనీసం 5 ఎకరాల లోపు ఉండే రైతులకు మినహాయించాలని కోరినా ముఖ్యమంత్రి గారు గాని గవర్నమెంటుగాని అందుకు తయారుకాలేదు. ఎందుకంటే పెద్ద భూస్వాములను, వాళ్ల లాభాలను ప్రభుత్వం కాపాడాలని. అందుకని ఈ చిన్న వాళ్ల దగ్గర నుండి గోళ్లూడకొట్టి లెవీ ధాన్యాన్ని ప్రొక్యూరుమెంటు ద్వారా తీసుకొని పెద్దవారికి అనేక కన్సెషన్సు చూపించాలనేటువంటి పద్ధతిలో లెవీ ప్రొక్యూరుమెంటు జరిగింది. లాండు మీద వేసినటువంటి టాక్సు కూడా పేద వాళ్లను ఇంకా పేదవారిగా చేసే విధంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

ఇంక కంపల్‌సరీ రిటైర్‌మెంటు అని ఆఫీసర్ల మీద ఒకటి మనము తీసుకు వచ్చాము దీనివల్ల కొన్ని వేల కుటుంబాలను ఈ రాష్ట్రములో నాశనము చేసినాము
12-20 p.m. అది అంతా ఎట్లా జరిగింది అంటే పెద్ద సీనియర్ ఆఫీసర్సు, డిపార్టుమెంటల్ హెడ్సు వాళ్ల విమ్స్ అండ్ ఫాన్సీస్ కోసము కసితీర్చుకోవాలని వాళ్లని రిటైర్ చేయడము జరిగింది, అది కూడా విచారణ లేకుండా ఇన్ని కుటుంబాలను ఈ మాదిరిగా నాశనము చేసినారు. దానికి కూడా మన ప్రభుత్వము జవాబు చెప్పుకోవలసినటువంటి అవసరము ఉంది. కాని ప్రతిఫలము అనుభవిస్తారని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ఆలస్యము లేదు. అటువంటి కేసులను అన్నిటినీ కూడా రివ్యూ చేసి న్యాయము కల్గించాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ కేసులలో వీకర్ సెక్షన్సుకి చాలా అన్యాయము జరిగింది. వీళ్లకి ఇన్‌ఫ్లూయన్సు లేదు. వీళ్ల తరపున మాట్లాడేటటువంటి పెద్దలు గాని, మంత్రులు గాని లేరు. ఒక వస్తువును వాడుకొని దానిని వీధిలో పార వేసినట్లుచేసి వీళ్ల యొక్క కుటుంబాలకు ఎనలేని కష్టాలు కలుగచేసారని నేను మీకు మనవి చేస్తున్నాను

ఇంక మన అసెంబ్లీలో లెజిస్లేటర్సుకి పెన్షనులు, అవి చేస్తాము ఇవి చేస్తాము అన్నారు కాని గవర్నరు గారి ప్రసంగములో ఆమాటే లేదు. ఎందుకు వీరికి పెన్షను ఆవశ్యకము అంటే మాలాంటి పేదవారు కొంత సర్వీసు చేసిన తరువాత మరల కొంచెము హానరబుల్‌గా బ్రతకాలంటే ఇది ఎంతైనా అవసరము దీనిని ఒక చట్టముగా తీసుకురావాలి .పార్లమెంటులో పెన్షనులు ఏర్పాటు చేశారు. ఇంక అసెంబ్లీలో వెంటనే చేయాలని నేను మనవి చేస్తున్నాను ఇంకపోతే పార్టిసిపేషను ఆఫ్ వీకర్ సెక్షన్స్ ఇంక రంగదాసుగారు చెప్పినట్లుగా మన కాంగ్రెసు నాయకులు మాకు హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన వర్గాల వారి అండదండలు నిలబడే ఉన్నాయి, వారే మమ్ములను గెలిపించారు అంటున్నారు ఇప్పుడు పత్రికలలో పెద్ద పెద్ద స్టేటుమెంట్సు కూడా ఇలాగ ఇస్తున్నారు. వీరిపార్టిసిపేషను ఏమిటంటే వీరిలో ఎవరైనా మంత్రులు

ఉన్నా వారికి పనికిరాని పోర్టుఫోలియోలు ఇచ్చి చిన్న చిన్న మొత్తాలు – 40. 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టేటటువంటి విధముగా చేస్తున్నారు

ఇంక కార్పొరేషన్సు – ఈ గవర్నమెంటు గత రెండు సంవత్సరాలలో ఎన్నో లెక్కలేనటువంటి రెండు డజన్లో లేక 30దాకానో ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్సు వాటి మేనేజిమెంటు మళ్లా పెద్ద కుటుంబాల నుంచి వచ్చిన వారికే వీకర్ సెక్షన్సులో వీటిని మేనేజ్ చేయడానికి ఎవరూ లేరన్న విధంగా గవర్నమెంటు ప్రవర్తిస్తోంది ఇవి అన్నీ కూడా చెక్ చేసుకోకపోతే వాటివల్ల వచ్చే ప్రమాదాన్ని ప్రభుత్వము ఎదుర్కొనవలసి వస్తుందని కూడా నేను మనవి చేస్తున్నాను ఇక ఈ కోపరేటివ్ బాంకులు, లాండుమార్టుగేజి బ్యాంకులు, కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్సు వీటిలో కూడా డబ్బు ఉన్న వాళ్లే తిష్టవేసుకొని కూర్చున్నారు ఓట్లు వేసిన హరిజనులకు, గిరిజనులకు మాత్రము ఏమీలేదు. అన్నిటికీ డబ్బు ఉన్నవాళ్లకే ఇచ్చి ఇంకా ఓ పదిరాళ్లు వెనకేసుకొని మీ పిల్లలు, మీ మనుమలు కూడా ఎయిర్ కండిషన్ రూమ్సులో ఉండండి అన్నట్లుగా ఈ ప్రభుత్వము ప్రవర్తిస్తోంది. దీనిని ఎప్పుడు చక్కచేస్తారో అది నాకు ఇంకా అందుబాటులో కనపడడము లేదు తరువాత పీపుల్స్ ఇన్‌వాల్వ్‌మెంటు ఇన్ డెవలప్‌మెంటు ఏక్టివిటీస్ అన్నారు, ఏమిటో వీళ్ల ఇన్‌వాల్వ్‌మెంటు ఓట్లువేసి గెలిపించడమే వీళ్ల ఇన్‌వాల్వ్‌మెంటుగా ఉంది వీళ్లకి ఒక స్తోమత ఇచ్చి వీళ్లను సక్రమంగా బ్రతికనిచ్చేటట్లు లేరు ఆ ఇన్‌వాల్వ్‌మెంట్ అదీ కూడా అప్పర్ స్ట్రాటాకే పరిమితమై ఉంటోంది. ఇది అందరికీ సమానంగా కల్పించాలని నేను మనవి చేస్తున్నాను ఇంక నేను రెవెన్యూ కన్సల్టేటివ్ కమిటీలో విలేజి ఆఫీసర్సు గురించి మాట్లాడాను మనము సోషలిస్టు సమాజాన్ని చేసుకోవాలంటున్నాము లాండు రిఫారమ్సు లాండు సీలింగు తీసుకు వచ్చాము కాని తీరా వాటిని అమలు చేయాలంటే విలేజి ఆఫీసర్సు, కరణాలు, పట్‌వారీలు, ఆర్ ఐ లు వీళ్లే చేయాలి మరి వీరి దృక్పథములో మార్పు రావాలంటే బూజు పట్టిన సిద్ధాంతాలలో మార్పు తీసుకురావాలి ఈ వేళ మంత్రిగారు చెపుతూ కూడా కర్ణాటకలో, మహారాష్ట్రలో జరిగినటువంటివి మేమూ చేస్తున్నాము అంటున్నారు 15 సంవత్సరాల క్రిందటి ఉన్నితన్ కమిటీ రికమండేషన్సు అమలు జరుపకుండా ఉంది అవి అమలు జరుపుతే ఆ పెద్ద కుటుంబాలకు, పరిపాలన చేస్తున్న వారికి కంట్రోలు పోతుంది 15 సంవత్సరాల క్రిందటి ఉన్నితన్ కమిటీ రికమండేషనులు అమలుజరగాలి అనంతరామన్ కమిటి రిపోర్టు వచ్చి 10 సంవత్సరాలు అయింది అది కూడ అమలు జరపలేదు ఇప్పుడు కర్ణాటకలో మహారాష్ట్రలో ఎట్లా జరుగుతున్నదో మేము చూస్తాము అంటే సోషలిస్టు సమాజాన్ని నిర్మించే దానికి విలేజ్ లెవెల్‌లో ఎలాంటి 12-30 p.m.
ఎడ్మినిస్ట్రేషన్ ఉండాలో, జిల్లాలలో ఏవిధమైన ఎడ్మినిస్ట్రేషన్ ఉండాలో ఏవిధమైన మార్పులు తీసుకురావాలి అనేది ఈనాటికి కూడ ఒక కమిటిని వేసి గాని, గవర్నమెంటే యితరత్రా రిసోర్సెస్ ద్వారా గాని తెలుసుకోవడం లేదు తెలుసుకోవడానికి యిష్టం లేనట్లుగా కనబడుతున్నది. ఈ మార్పులు తీసుకువస్తే గ్రామాలలో ఎలైట్ కుటుంబాలలో యిబ్బందులు వస్తాయి కనుక ఈ మార్పులు తీసుకురావాలని మనవి చేస్తున్నాను ఫామిలి ప్లానింగ్ గురించి ఉత్తర హిందూస్థానంలో పెద్ద ఉద్యమం జరిగింది దక్షిణ హిందూస్థానంలో ఉండే ప్రజల చాలవరకు పాప్యులేషన్‌ను తగ్గించాలనే ప్రిన్సిపుల్‌కు రికన్సైల్ అయినారు అందుచేత వారు యాజిటేషన్

చేయలేదు కాని ప్రభుత్వం ఏమి చేసినది. పేదవారికి ఒక చట్టం ధనవంతులకు ఒక చట్టం అన్నట్లు కోటా సిష్టం ద్వారా పేదవారిమీద రిప్రెషన్స్ తీసుకువచ్చారు పేదవారికి యిష్టం లేనప్పుడు కోటా సిష్టం కాబట్టి ఆఫీసర్స్ ఏవో మాటలు చెప్పి వత్యపెట్టి ఆపరేషన్స్ చేయడం జరిగింది ఫామిలి ప్లానింగ్‌కు నేను వ్యతిరేకిని కాను కానీ చేసే విధానంలో పేదలకు బాధ పెట్టే విదానం ధనికుల జోలికి పోరు. ధనవంతులను పాంపర్ చేస్తూ వారి జోలికి పోకుండా వారికి లాభాలు వచ్చే పద్ధతిని అవలంభిస్తున్నారు ఆ పద్ధతులు మార్పు చేస్తే ఈ ప్రభుత్వ మనుగడ జరుగుతుంది. లేకపోతే ఈ పరిపాలన ఉండదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం 20 నెలల తరువాత కలిగింది గవర్నరుగారి పట్ల నాకు బాగానే గౌరవం యున్నది కారణం యేమంటే - ఎమర్జెన్సీలో ఈ ప్రభుత్వంయొక్క క్రోధానికి వారుకూడా గురి అయి యిక్కడకు వచ్చినారు. కాబట్టి ఏమర్జెన్సీ అంటే ఏమిటో దాని రుచి యాక్టింగ్ గవర్నరుగారు చూచారు నా మాదిరి బాధితులలో వారుకూడా ఒకరు కాని వారి ప్రసంగాన్ని హర్షించలేకపోతున్నాను. ఆ వివరాలు చెప్పే ముందు ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. గత 20 మాసాలు భారతదేశం మొత్తాన్ని అందులో ఆంధ్రప్రదేశ్‌ను కూడ గాఢాంధకారం, చాల దారుణమైన నిరంకుశం, నియంతృత్వ వాతావరణం అలముకొని యున్నది. అది ఈ రోజు కొద్దికొద్దిగా తొలగిపోతున్నది, ఎలక్షన్ ఫలితాలు చూసిన తరువాత ఇందిరాగాంధి గారు గౌరవప్రదంగా రాజీనామా యిచ్చి యిప్పుడైనా ప్రక్కకు పోతారేమోనని నేను భావించాను అలహాబాదు హైకోర్టు తీర్పు తర్వాత చేయవలసి యున్నది సుప్రీం కోర్టు యాబ్‌సల్యూట్ స్టే యివ్వకుండా, కండిషనల్ స్టే యిచ్చిన సందర్భంలో అయినా చేయవలసి ఉండె అప్పుడు కాకున్నా యిప్పుడైనా ఎన్నికలలో ఓడిపోయిన తరువాత అయినా చేస్తుందేమోనని నేను భావించాను. కాని యింతవరకు ఆటువంటి వార్త పత్రికలలో రాలేదు. అట్లాగే వారు నామినేట్ చేసిన ముఖ్యమంత్రిగారు తమను నామినేట్ చేసిన నాయకురాలు పడిపోయిన తరువాత తాము పదవిలో ఉండడం భావ్యం కాదని కనీస విజ్ఞత వచ్చి వీరుకూడా రాజీనామా యిచ్చి బయటకు పోతారు అనుకుంటే వారు ససేమిరా ఈ గద్దెను వదలిపెట్టడానికి సిద్ధంగా లేనట్లు ఉవుపడుతున్నది ప్రజలే బలవంతంగా గద్దె దించవలసిన పరిస్థితి వారు తెచ్చుకుంటారని నాకు విచారంగా యున్నది, ఎమర్జెన్సి కేవలం ప్రధానమంత్రిగా యున్న ఇందిరాగాంధి తన అధికారానికి ఏర్పడిన ముప్పును తప్పించుకోడానికి, ముఖ్యంగా తన పార్టీలో తనపట్ల వస్తున్న వ్యతిరేకతను అణగగొట్టడానికి దేశ ప్రజలందరిని, ప్రతిపక్షాలవారిని బలిగొన్నది చెప్పడానికి వీలులేనంత నిర్బంధాన్ని సాగించినది ఈ నిర్బంధ కాలంలో తన కొడుకును భారతదేశానికి చక్రవర్తిని చేయాలని అనుకొన్నది ఆమెగారు నామినేట్ చేసిన ముఖ్యమంత్రులు వందిమాగధులవలె వింజామరలు వీస్తూ ఆకాశానికి ఎత్తుకొన్నారు. ఏమైనప్పటికి అడుగులేని పెరుగుతల కుప్ప కూలినట్లు కూలిపోయారు. 1975 జనవరి జూన్ 25వ తారీఖు అర్ధరాత్రి నన్ను అరెస్టు చేశారు. 1977 ఫిబ్రవరి 6వ తేదీ విడుదల చేశారు. ఈ 20 నెలల కాలంలో ఏ ఒక్క రోజు పెరోల్‌మీద గాని. మరేదాని మీద గాని బయటకు విడుదల చేయలేదు. నేను చేసిన తప్పు ఏమిటో

నన్ను ఎన్నుకొన్న ప్రజలు చేసుకున్న ద్రోహం ఏమిటో ప్రజలు సభవారు నిర్ణయిస్తారు 1977 జనవరి 18వ తేదీనాడు ఎలక్షన్‌కోసం ప్రకటనచేశారు విడుదల చేసినది ఫిబ్రవరి ఒక వ్యక్తియొక్క పేరు ఓటర్స్ లిస్టులో నమోదు అయినదో లేదో, లేనిపక్షంలో నమోదు చేసుకోడానికి గడువు ఫిబ్రవరి 5వ తారీఖు వరకు యున్నది, ఆ గడువు వెళ్ళిపోయిన తరువాత నన్ను విడుదల చేశారు ఆ రకంగా నాకు సంబంధించిన జనానికిగాని, నాకుగాని ఎవరు ఓటర్ లిస్టులో ఉన్నారో లేదో పరిశీలించుకోడానికి అవకాశం లేకుండా చేశారు ఎమర్జెన్సి కాలంలో, నిర్బంధ వాతావరణంలో ఎలక్షన్స్ జరిగాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరగలేదని నిన్ననే నా ప్రకటనలో స్పష్టం చేశాను, ఒకవైపున ఎమర్జెన్సి అమలులో ఉంచుతారు మరొకవైపు ప్రివెన్షన్ ఆఫ్ ఆబ్జెక్షనబుల్ మాటర్స్ యాక్టు అమలులో ఉంటుంది కొందరు మంత్రులు జిల్లాలకు వెళ్ళి అక్కడికే ఫైళ్ళనుతెప్పించుకొని అప్పటికప్పుడు కరెంట్ మంజూరు చెరువుల మంజూరు ఒకరు, బర్రెల మంజూరు ఒకరు, రిక్షల మంజూరు ఒకరు ఈ విధంగా విచ్చలవిడిగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తారు మరోవైపు ప్రభుత్వం కబర్దార్, ఎన్నికలు అయిన తరువాత మీ పని ఏమి అవుతుందోనని ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షాలను, ప్రెస్‌వారిని బెదిరిస్తారు అట్లాగే డబ్బు శేపు ఎలక్షన్స్ అనగా డబ్బు మంచినీళ్ళలాగా సారా పీపాలలో కుమ్మరించారు ప్రజలందరు వ్యతిరేకంగా ఓటు వేశారు మేము గెలవము అనుకొన్న వారంతా అకస్మికంగా తప్పనిసరిగా గెలుస్తామనే విశ్వాసాన్ని ప్రకటించుకోవడం, ఫలితాలు వారికి అనుకూలంగా రావడం ఎందుకు జరిగిందనేది అనేక అనుమానాలకు అస్కారం అవుతున్నది కౌంటింగ్ పద్ధతి జిల్లాకు ఒక తీరుగా నియోజకవర్గానికి ఒక తీరుగా యున్నది ఒక కాన్‌స్టిట్యూయన్సీలో 7, 8 చోట్ల కౌంటింగ్ జరుపుతారు ఒక్కొక్కచోట ఒకచోటనే జరుపుతారు, కొన్నిచోట్ల 5, 6 చోట్ల జరుపుతారు ఎన్నికలలో మాస్టర్ రిగ్గింగ్ జరిగింది మన పెద్దలు ఎన్నికలకు బాధ్యత వహించినవారు మాస్టర్ రిగ్గర్స్‌గా నిలిచిపోక తప్పదు హైకోర్టు న్యాయమూర్తిని వేసి విచారణజరిపించిన తరువాత ఎలక్షన్ వ్యవహారం బైటకు వస్తుంది అంతివరకు రాదు దానిని డిమాండ్ చేస్తున్నాను నన్ను 20 మాసాలు డిటెన్షన్‌లో ఉంచారు నాకు డిటెన్షన్ క్రొత్త కాదు ఇదివరకు చాలసార్లు జైలుకు వెళ్ళాను 1962, 1965 సంవత్సరాలలో వెళ్ళాను. కాని అప్పుడు ప్రభుత్వం యిచ్చిన సదుపాయాలకు యిప్పుడు ప్రభుత్వం యిచ్చిన సదుపాయాలకు ఎక్కడా పోలిక లేదు ఆనాడు 1962-64 లో నిర్ణయించిన ధరలే 1977 దాకా అమలు జరిపితే తిండి ఏమి వస్తుంది, బట్టలు ఏమి వస్తాయి అది ఊహించడానికి కూడ వీలు లేని విషయం నేను ఒక లెజిస్లేటర్‌ను జైలులోకి పోయిన తరువాత రెండు చేతులకు బేడీలు వేసి త్రిప్పారు హాస్పటల్‌కు పోయేటప్పుడు బేడీలు ఒక జైలు నుంచి యింకో జైలుకు పోయేటప్పుడు బేడీలు చివరకు మూత్ర విసర్జనకుకూడా బేడీలు వేసి వదిలిపెడితే బేడీలతో మూత్రం పోసుకో- 12-40 p.m. వలసి వచ్చింది లెజిస్లేటరునైన నా పరిస్థితి ఇట్లా ఉంటే మిగతా డిటెన్యూల గతి ఎట్లా ఉందో ఆలోచించండి వరంగల్లు నుంచి కొంతమంది డిటెన్యూలు హాస్పటలుకు వెళితే డిటెన్యూలను విడుదల చేయాలన్న నేరానికి పోలీసులు లాఠీ చార్జి చేసారు.

అనేక సంఘటనలు జరిగాయి బైట ఉన్న సత్యాగ్రహులు కొంతమంది ఎమెర్జెన్సీ రద్దు కావాలి, డిటెన్యూలు విడుదల కావాలి అన్న పాపానికి వారిని పట్టుకుని విపరీతంగా కొట్టడం, లాయర్లు, డాక్టర్లు, టీచర్లు, మేధావులు, రచయితలు అందరిని ఎక్కడికక్కడ చిత్ర హింసలు చేసి డి ఐ. ఆర్ క్రింద మీసా క్రింద పెట్టారు ఒకటి రెండు ఉదాహరణలు ఇస్తాను 9–12–75వ తేదీన గోదావరి ఖని ఎస్. ఐ హనుమంతరావు విజయకుమార్ అనే యువకుని జయప్రకాశనారాయణకు సంబంధించిన లోక సంగ్రహ సమితి కరపత్రం ఉన్న నేరానికి విపరీతంగా కొట్టి కాండిల్స్ పెట్టి శరీరమంతా కాల్చి వేసారు. నల్గొండలో ఒక సత్యాగ్రహిని కొట్టి నెత్తి గొరిగించి డ్రాయరుతో బజారులలో తిప్పారు నక్సలైట్లు అనే పేరు మీద జరిగిన దౌర్జన్యాలు చెప్పడానికి లేదు విడుదలైన తర్వాత నేను కండ్లారా చూచాను అనేకమంది డాక్టర్లు ఎడ్వకేట్లు ప్రొఫెసర్లు టీచర్లు మెడికల్ కాలేజి ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు లా గ్రాడ్యుయేట్లు అందరిని తెచ్చి పాకాల చెరువు వద్ద పి డబ్లు గెస్టు హౌలోస్ పెట్టి విపరీతంగా చిత్రహింసలు పెట్టారు ఇవన్నీ మెకార్థీని జ్ఞప్తికి తెస్తున్నాయి ఎవరికైనా కొద్దిపాటి అభిప్రాయాలు ప్రతిపక్షానికి అనుకూలంగా ఉన్నాయనే కారణంచేత వారిని అనేక రకాలుగా హింసించారు రామనర్సయ్య అనే విప్లవ నాయకుని ఇంకా నలుగురిని 31–10–1976న హైదరాబాదులో పట్టుకొని 1–11–1976న తీసుకువెళ్ళి పాకాల చెరువు చిలకలగట్టు వద్ద కాల్చి చంపి ఎన్‌కౌంటరులో చచ్చిపోయినట్లు చెప్పారు. చచ్చిపోయిన తరువాత శవాన్ని తగలబెట్టేటప్పుడు చూస్తే చేతులు కాళ్ళు విరిగి ఉన్నాయి. మాజీ ఎమ్ ఎల్ సి రామచంద్రయ్యగారిని వారి వెంటఉన్న ఒక ఇంజనీరింగు స్టూడెంటు జంపాల ప్రసాదుని విజయవాడలో అరెస్టుచేసి, తరువాత కాల్చి వేసారు. ఎన్‌కౌంటర్‌లో చచ్చిపోయారని అన్నారు ఏ కానూను ప్రకారం ఏ చట్టాన్ని అనుసరించి వారినందరిని కాల్చారని అడుగుతున్నాము, ఇటువంటి వారు ఎంతమంది ఉన్నారనేది లెక్క తెలియదు ఒక లెక్క ప్రకారం 72 ఐతే మరొక లెక్క ప్రకారం 92 మంది ఉంటారు వారేదైనా నేరాలు చేస్తే విచారణ చేసి శిక్షలు విధించవచ్చును. 1976 ఫిబ్రవరి 26న పని గట్టుకుని వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో వందలాది ప్రజలను తీసుకువెళ్ళి 15 రోజులు కాంపులలో పెట్టారు వారిని విపరీతంగా కొట్టారు ఒకరి వీపు మీద మరొకరు కూర్చోడం, పోలీసులు అరికాళ్ళ మీద కొట్టిపారేయడం, ప్రాకుతూ పోతూంటే కొట్టడం, మధ్యలో లేస్తే ఎందుకు లేచావని కొట్టడం ఇట్లా జరిగింది మల మూత్రాలు వదలడానికి కూడా వీలులేకుండా చేసారు మల మూత్రాలకు అందరిని రోజుకు ఒక్కసారి వదలడం జరిగింది. అన్నాలు గ్రామాలనుంచి తెస్తే తీసుకోనివ్వలేదు మూడు నాలుగురోజులు తరువాత పది మందికి ఒక కిలో చొప్పున వండి ఏదో మెతుకు పెట్టారు. ములుగు ప్రాంతంలో ఒక కోయ రైతునాలుగు రోజులు తరువాత అన్నం తినబోతుంటే పోలీసులు తలమీద కొడితే తల పగిలి మొత్తం అన్నం అంతా రక్తమైపోయింది బంగారు రామారావును తలక్రిందులుగా వ్రేలాడదీసి ఊపుతూ కొట్టారు పీనం పాపయ్య అనే క్షయ వ్యాధి ఉన్న మనిషిని పండబెట్టి ఎదురు రొమ్ము మీద బూటు కాళ్ళతో తన్నుతూ కొట్టారు అతను నెత్తురు కక్కుకున్నాడు ఇటువంటి మెకార్థీజం అసలు జరుగుతోంది, ఆరుకోట్ల మంది రాష్ట్ర ప్రజలకు ఏదైనా మేలు చేసి ముఖ్యమంత్రిగారు గౌరవ ప్రతిష్ఠలు సంపాదించుకోవచ్చును ఎమెర్జెన్సీ తరువాత

పోలీసులు జరిపిన దాడులు, దౌర్జన్య కాండపై ఒక హైకోర్టు న్యాయ మూర్తి చేత సమగ్రమైన విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను ఉద్యోగులు ప్రతి వారిపై సి ఐ డి చేస్తారా ? ఎంతోమందిని తొలగించారు వారికి సబ్‌సిస్టెన్స్‌లవన్స్ కూడా లేదు 1964-65 లలో డిటెన్యూల కుటుంబాలకు కొంత ఎలవెన్స్ ఇచ్చే వారు వెంగళరావుగారు డిటెన్యూల కుటుంబాలకు ఒక్క పైస కూడా ఇవ్వలేదు. కంపల్సరీ రిటైర్మెంటు పేరుతో రాజకీయ కక్ష సాధించుకున్నారు లంచగొండులను అవమర్థులను మాత్రం తీసివేయ లేదు మంత్రులు చెప్పినట్లు వినని వాడు కాని ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం ఉన్నవాడు కాని ఎవరు ఉన్నా వారిని ఏరివేస్తారు కార్మికులు సమ్మె చేయడాన్ని నిషేధించారు హెచ్ ఎమ్ టి ఐ డి. పి ఎల్, ఇ. సి. ఐ. ఎల్ ఫ్యాక్టరీ కార్మికులు అనేకమందిని జైళ్ళలో వేసారు ఐ. డి పి ఎల్. కార్మికులపై పోలీసులు దౌర్జన్యం చేసారు సస్పెండ్ చేసిన వారికి సబ్‌సిస్టెన్స్ ఎలవన్స్ లేదు తిరుపతి దేవస్థానానికి సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్మికులను జైళ్ళలో పెట్టారు ట్రేడు యూనియనులో యాక్టివ్‌గా ఉన్న ప్రతి కార్మికునిపై దెబ్బ తీసారు ఎమెర్జెన్సీలో కార్మిక వర్గానికి చేసిన సేవ ఇది. చివరకు మాట వినని వానిని దూరప్రాంతాలకు బదిలీ చేసారు చీఫ్ జస్టిస్‌ను వేసేటప్పుడు సీనియార్టి ఎఫిషియన్సీ లేకుండా మన మాట వింటాడా లేదా అనేదే గీటురాయిగా పెట్టుకున్నారు ఎమెర్జెన్సీలో కరప్షన్ మరింతగా పెరిగిపోయింది క్రమ శిక్షణ అన్నారే కాని ఎనార్కీ పెరిగిపోయింది వచ్చిన ప్రతి కాంగ్రెసు నాయకునికి సలాం పెట్టి వాడు చెప్పిన పాపపు పనిని చేస్తే వాడు బ్రహ్మాండమైనవాడు ఈ రకంగా అనేకమందికి ప్రమోషన్సు ఇచ్చారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన అక్రమాలు నేను అనేకం కళ్లారా చూచాను గ్రామాలలో అంతా భీభత్సం. ఈ కార్యక్రమాన్ని మంచి తనంపై జరిపించడం కాకుండా సర్పంచ్ మొదలుకొని స్కూలు టీచరు మొదలుకొని అందరకు కోటాలు నిర్ణయించారు. పోలీసుల తోడ్పాటుతో గొర్లను కోసినట్లు కోస్తారా ? వార్డ్ బాయ్, నర్స్, కాంపౌండరు అందరూ ఆపరేషను చేసేవారే. లోకల్ ఎనాస్టిషియా కూడా ఇవ్వరు ఇంకా చీములు కారుతూ ఇంట్లో అడుగు పెట్ట లేకుండా ఉన్నవారిని చాలామందిని ఎరుగుదును జీపు కనిపించగానే జనం ఇండ్లు వదిలి చెట్లు పుట్టలు పట్టుకుని పరుగెత్తుకుని పోయే పరిస్థితి వచ్చింది అడ్డగోలుగా చేసిన ఇటువంటి పనులతో ఆడవారికి ఆడతనం, మగవారికి మగతనం లేకుండా పోయింది బలవంతంగా చేసిన ఇటువంటి కార్యక్రమాలకు జాతి క్షీణతకు ఎవరు బాధ్యులు ? దీనిపై ఒక న్యాయమూర్తిని వేసి విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను మమ్మల్నందరిని జైలులో పెట్టి ఇందిరా గాంధీ సంజయ గాంధీకి చక్రవర్తి చేసినట్లే వెంగళరావుగారు ఖమ్మం జిల్లాకు వారి కుమారుడు ప్రసాదరావు గారిని తమ్ముడు కొండల్రావు గారిని అధిపతులుగా చేసారు వారిద్దరు పరిపాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకోని సంఘటన లేదు. వారు చేసిన పనులవలన ఎంతమంది అధికారులు దెబ్బతిన్నారో తెలియదు. వారి కార్యక్రమాలపై విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాము సంజయ గాంధిని పిలిపించి కొత్తగూడెంలో జరిపించిన అట్టహాసం అందరికి తెలిసినదే, ఆర్ టి సి బస్సులు ఉచితంగా సరఫరా చేసి వేలాది ప్రజలను తీసుకువచ్చారు 350 పెళ్ళిళ్ళు జరిపించారు ముహూర్తం ఎట్లా కుదిరిందో తెలియదు. పెళ్ళిళ్ళలో కూర్చున్న వారికి ముట్టవలసిన డబ్బు అందరికి ఇంకా ముట్టలేదట ఈ గందరగోళం అంతటిపైన విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను.

సింగరేణి కాలరీలకు చేందిన లక్షలాది డబ్బు దుర్వినియోగం చేసారు కొన్ని కోట్లు ఖర్చు చేశారు. దీనిపై ఒక న్యాయమూర్తిని వేసి విచారణ జరిపించాలని కోరుతున్నాను 20 సూత్రాల పథకం అమలు చేసామని గవర్నరు గారి ప్రసంగంలో ఉంది. ఏ కార్యక్రమం అమలు చేయాలన్నా దానికి ఒక పద్ధతి ఉంటుంది పంచ వర్ష ప్రణాళికలు వేసేటప్పుడు కూడా గ్రామ స్థాయిలోను తాలూకా స్థాయిలోను జిల్లా స్థాయిలోను రాష్ట్ర స్థాయిలోను మొత్తం దేశం స్థాయిలోను తయారవుతాయి అధికారులు అనధికారులు వేర్వేరు స్థాయిలలో చర్చించుకున్న తరువాత ప్రణాళి ను నిర్ణీకరించిన తరువాత దానికి కావలసిన కేటాయింపులు జరుగుతాయి సిబ్బంది నిర్ణయించ బడుతుంది అప్పుడు ఆ కార్యక్రమం అమలు అవుతుంది. 20 సూత్రాల పథకాన్ని ఎవరు చర్చించారు? దీనికి నిర్దుష్ట రూపం ఏమిటి • డబ్బు, సిబ్బంది కేటాయింపులు ఏమిటి? పంచవర్ష ప్రణాళికలు ఇంక పూర్తి ఐపోయాయా? అంతా 20 సూత్రాలేనా? ఇవేమి ఎవరికి బోధపడని విషయాలు ఈ రకంగా సంక్షోభంలో కూరుకుపోయిన పంచవర్ష ప్రణాళికలు తన్మూలంగా ఏర్పడిన ఆర్థిక రాజకీయ సంక్షోభము వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి 20 సూత్రాల ప్రోగ్రాం తీసుకువచ్చి నిలబెడుతున్నారే. కాని జరిగింది ఏమిటి? కొద్ది రోజులలోనే 20 సూత్రాలమీద కొడుకుగారి 4 పాయింట్ల ప్రోగ్రాము వచ్చేసింది. తల్లిగారి 20 పాయింట్లు క్రింద అయిపోయింది. చివరకు అది 420 అయిపోయింది. ఈ ఫోర్ట్వంటీ వ్యవహారం ప్రోగాము అయిపోయింది. రోజువారి కార్యక్రమం అయిపోయింది ఈ ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వం జరిపిన వ్యవహారం అంతా ఫోర్ట్వంటీ వ్యవహారమే కేవలం తల్లి కొడుకుల రాజ్యంకోసం కేవలం తల్లి కొడుకుల స్వార్థం కోసం ఇంతమంది జనాన్ని, దేశాన్ని, ప్రజాతంత్ర వ్యవస్థను బలిపెట్టుకొన్నది అనే విషయం వాస్తవం అని అక్షరాల ఋజువు అవుతోంది మన రాష్ట్రంలో ఎమర్జెన్సీ హయాములో విపరీతంగా కులతత్వాలు పెరిగినాయి ముఖ్యమంత్రి ఏ కులపు ఆయన వస్తే క్రింద ఆ కులానికి సంబంధించినవారంతా ముఖ్యమంత్రుల క్రింద చెలామణి అవుతున్నారు అది ఆంధ్రదేశం ప్రత్యేకత అనాలో, ఆంధ్రదేశం దురదృష్టం అనాలో తెలియదు కులతత్వాలు పెచ్చరిల్లిపోతున్నాయి దీనికి బాధ్యులు ఎవరు? ఈ రకంగా గ్రామాలలో వాతావరణం అంతా కలుషితం చేసిపారేస్తున్నారు

భూసంస్కరణ విషయాలకి వస్తే ఎక్కడా ఒక్క ఎకరం భూమి ఇచ్చినట్లు నాకు కనపడదు దేశంలో ఎంతమందిని అరెస్టు చేశారో లెక్కలేదు నా లెక్క ప్రకారం 3 లక్షల మందిని అరెస్టు చేశారు ఈ రోజుకి ఇంకా 30 వేలమంది జైలులో ఉన్నారు. ఈ మూడు లక్షలమందిని అరెస్టుచేయడానికి ఈ ప్రభుత్వానికి మూడు గంటల టైము పట్టలేదు. కాని దొరల దగ్గరఉన్న భూమిని తీసి పేదలకు పంచిపెట్టడానికి కాలేదు మేము జైలుకి పోయిన తరువాత ప్రభుత్వ ప్రకటనలు చూసినాము. మమ్మల్ని జూన్ 20, 1975న జైలులో పెట్టారు. జూలై ఆఖరుకి భూసంస్కరణలు అమలు జరుపుతాము అన్నారు. తరువాత డిసెంబరు ఆఖరుకి అమలు జరుపుతాము అన్నారు ఆ తరువాత 1976 ఫి వరికి అన్నారు నేను జైలులో ఉండగా చూసినాను మన ఆర్థికమంత్రిగారు రంగారెడ్డిగారు చాల గొప్ప పనీ చేస్తున్నారని అనుకున్నాను. వారు మైసూరుకు వెళ్ళారు అప్పుడే

ఇప్పిస్తామన్నారు కాని ఈ రోజువరకు ఒక్కపైసా రాలేదు. ఆ పదికోట్ల ప్రణాళికలు, 50 కోట్ల ప్రణాళికలు ఎటు పోయినాయి స్కీములన్నీ ఎటుపోయినాయి ఈ రకంగా మీరు పోలీసు రాజ్యాన్ని సాగించుకుంటూ ప్రజల దృష్టిని మీమీద పడకుండా ప్రక్కదారిగా ఈ సంస్కరణ ఆ సంస్కరణ అంటూ పెట్టారు తప్ప పేద ప్రజల దరిద్రాన్ని తొలగించడానికి తీసుకున్నచర్య ఒక్కటీ లేదు నిజం చెప్పాలి అంటే ఇప్పుడు మన రాజ్యాన్ని పరిపాలిస్తున్నది ఎవరు ? పోలీసులు, స్పెషల్ బ్రాంచి వాళ్లు. ఈ విషయం నాకు స్వయంగా చీఫ్ సెక్రటరీ గారితో వాద వివాదంలో బయటపడింది ఏమండి మీరు క్రింది పోలీసువాళ్లు ఏ రిపోర్టు వ్రాస్తే అదే నమ్మితే ఎట్లా అంటే నేను నమ్మేదే పోలీసు రిపోర్టు అని ఆయన అన్నాడు దాన్నిబట్టి నేను కార్యక్రమాలు నిర్ణయించుకుంటాము పోలీసువాళ్ల రిపోర్టు నమ్మకపోతే నీ రిపోర్టు నేను ఎట్లా తీసుకుంటాను అని ఆయన అన్నాడు. ఇక దానికి జవాబు చెప్పండి నేను జైలులో ఉన్నప్పుడు రెండు మూడు సంఘటనలు జరిగినాయి మేము అరెస్టుఅయిన 4, 5 నెలలకు ఈ రాష్ట్రంలో అరెస్టు అయినవారు ఎందరో చీఫ్ మినిస్టరుగారు పార్టీలవారిగా ఒక లెటర్ ఇచ్చారు కాని అందులో మార్క్సిస్టుపార్టీ పేరు లేదు. ఒక లెజిస్లేటర్‌గా ఉన్న నాపేరు కూడా లేదు అంతేకాదు మమ్మల్నందరిని ఆన్‌సోషల్ ఎలిమెంట్స్ అన్నారు బ్లాక్ మార్కెటీర్స్ అన్నారు పీపుల్ ఆల్ ఆన్ ది రికార్డ్ ఆవ్ పోలీస్ అన్నారు. మేము బ్లాక్ మార్కెటర్స్‌మా ? మా జైలుకి బ్లాక్ మార్కెటర్స్ ఎవరూ రాలేదే మమ్మల్ని నాలుగు జిల్లాలవాళ్ళని వరంగల్లులో పెట్టారు 12-50 p.m.
తరువాత నేను సికిందరాబాదు, హైదరాబాదు జైలుకు తిరిగాను. వరంగల్లు నుంచి ఒక్క బ్లాక్ మార్కెటర్ రాడు ఖమ్మంనుచి ఒక్క బ్లాక్ మార్కెటర్ రాడు నల్గొండ నుంచి కూడ ఒక్క బ్లాక్ మార్కెటర్ రాడు ఖమ్మంనుంచి సుమారు 10, 12 మంది ఉప్పు మిరపకాయలు అమ్ముకొనే మామూలు షాహుకారులను తీసుకొనివచ్చారు ఒకడు వారము రోజులలో విడుదలయినాడు ఒకడు 10 రోజులలో విడుదలయినాడు వాళ్లు మీరు ఎందుకు వచ్చారయ్యా అంటే అయ్యా మేము డబ్బు ఇవ్వనందుకు వచ్చాము అన్నారు మరి ఎందుకు పోతున్నారు అంటే అడిగినంత డబ్బు ఇచ్చాము పోతున్నాము అన్నారు మీసాను ఈరకంగా లంచాలు పట్టడానికి ఉపయోగిస్తున్నారు, నక్సలైట్లు అనిచెప్పి మీరు లంచాలు సంపాదించడానికి ఉపయోగిస్తున్నారు. చాలమంది పేద కుటుంబాలలు షాహుకార్లను రాజకీయ కార్యకర్తలు గుత్తకుచ్చుకున్నారు ఈ పాపము ఊరికే పోదు. ఈ పాపము పండితీరుతుంది, ఇప్పటికే సగము పండింది చివరకు నా కొడుకు నక్సలేటని ఈ రోజున ఆరోజున ఆరోపణ. నేను జైలులో ఉన్నప్పుడు ఇక రెండు రోజులలో నన్ను విడుదల చేస్తారు అనగా కొంత మంది వచ్చి ఎప్పుడు విడుదల చేస్తారని అడిగితే ఇప్పుడు జైలులో ఉన్నది అంతా మార్క్సిస్టులు కాదు మార్క్సిస్టు పార్టీ ముసుగులో ఉన్నటువంటి నక్సలైటులు అని చీఫ్ మినిస్టరుగారు అన్నారు మేమంతా నక్సలైట్లమా ? ఇంకో పేరు పెట్టి పని చేసుకోవలసిన గతి మాకు లేదు. ఉంటే ముఖ్యమంత్రిగారికి ఉండవచ్చు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అలవాటు ఉంటే వారికి ఉందికాని మాకు లేదు నా కొడుకుని నక్సలైటు అని చెప్పి కాలేజీలో చదవనీయకుండా వేధిస్తున్నారు పోలీసులు మామీద ఈ రకంగా రికార్డులు తయారుచేసి పెడతారు నేను ఒక్క విషయం అడుగుతాను. మమ్మల్ని జైలులో పెట్టి

పోలీసులను ఉపయోగించి మీ పార్టీకి రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో చేరు నిన్ను విడుదల చేస్తాము అని డిటెన్యూల దగ్గరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పంపడం అనేది అసలు రాజకీయం ఉన్నవాడు చేసే పనేనా ? ఈ మంత్రులు రాజకీయాలు ఉండి రాజ్యము ఏలుతున్నారా ? లేక ఈ ముఖ్యమంత్రి పోలీసు మన సత్వంతోనే వెనుకటి నైజాము పాలన సాగిస్తున్నాడని అనుకోవాలా ? ఎందుకంటే కాంగ్రెస్ రాజకీయాలు తెలిసినవాడు ఎవడూ ఆ బుద్ధి తక్కువ పని చెయడు విజ్ఞత ఉన్నవాడు ఎవడూ చేయడు పోలీసులను ఉపయోగించి రాజకీయ కార్యకర్తలను రాజీనామా ఇవ్వమని ప్రోత్సహిస్తాడా ? నాకు ఉన్న రాజకీయ జీవితములో ఈ చీఫ్ మినిస్టరుగారికి ఆరవవంతు లేదు నేను చాలంజి చేస్తాను 1946 నుంచి రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టిలో పని చేస్తున్నాను 12 సంవత్సరాలు రహస్య జీవితం 4 సంవత్సరాలు నాకు జైలు జీవితం నా భార్య జైలులో చచ్చిపోయింది నా బిడ్డ జైలులో చచ్చింది నా కొడుకునుజైలులో పెట్టారు. పెరాల్‌సిస్ వచ్చింది. ఆ తర్వాత ఆర్ఫనేజిలో చేర్చారు నా తమ్ముని్ని జైలులో పెట్టారు. మా తల్లి పోలీసుల చిత్రహింసలో చచ్చిపోయింది చివరికి ఈనాడు నేను చేసుకున్న రెండవ భార్యయొక్క భర్త కూడాను పోలీసుల కాల్పులలో చచ్చిపోయాడు. ఇది మా చరిత్ర మేము దొంగలం అన్నమాట తాము సత్యహరిశ్చంద్రులు అన్నమాట ఇదా రాజ్యము ఏలే పద్ధతి ? మామీద నిర్బంధాలు తీసుకువచ్చి మమ్మల్ని అణచివేస్తారా ? జైలులో పెట్టిన తరువాత నా ఆరోగ్య పరిస్థితి ఏమిటి ? మాట్లాడలేకపోతున్నాను నాకు దమ్ము వస్తున్నది ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి జీర్ణకోశము దెబ్బతిన్నది. కంటి చూపు దెబ్బతిన్నది కీళ్ళ నొప్పులు వచ్చినవి దీనికి బాధ్యులు ఎవరు ? ఏమి తప్పు చేశానని నన్ను తీసుకుపోయి జైలులో పెట్టారు ? నా ఆరోగ్యము పాడు చేయడానికి ఎవరు బాధ్యులు ? నా కుటుంబం పాడుకావడానికి ఎవరు బాధ్యులు ? నాలాగే వేలాది మంది మిగిలిన పొలిటికల్ డెటిన్యూల గతి ఏమిటి ? ప్రజల గతి ఏమిటి ? ఇదేనా గాంధీగారి రాజ్యము ఇవి అన్నీ ఎవరి కొరకు ? నేను చివరికి ఒక విషయం మనవిచేసి ముగిస్తాను ఆర్థిక విషయాలకు సంబంధించి రేపు ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీద వివరంగా మాట్లాడదలచుకున్నాను. కాని గవర్నరుగారి ఈ ప్రసంగం అంతా కూడా ఎమర్జన్సీ హయాములో ప్రజలపట్ల ఒనరించిన చర్యలు మెకార్టి చర్యలు, సంజప్ప చర్యలు, పలనియప్పన్ చర్యలు, కాసిం రజ్వీ చర్యలు, అటువంటివన్నీ కప్పిపుచ్చి ఈ నిరంకుశత్వం గొప్ప చెప్పుకోడానికి తాము సాగించిన ఆర్థిక రాజకీయ వైఫల్యాలు అన్నీ గొప్ప చెప్పుకోడానికి ప్రజలపట్ల వారి వైఫల్యాల మూలంగా ఏర్పడిన వ్యతిరేకతను ప్రక్కత్రోవ పట్టించడానికి తీసుకున్న బూట్‌పాలిష్ టూక్‌మాలిష్ చర్యలు ఆ రకమైనది తప్ప దీనికి అంతకన్న ఎక్కువ విలువ లేదు వాస్తవం చెప్పాలి అంటే మన రాష్ట్ర పరిస్థితి అంతా, కార్మికుల నోరు కొట్టి పరిశ్రమలలో కొన్ని రకాల ఉత్పత్తి పెంచినా అది విడుదల కావడంలేదు. ఇంటర్నల్ మార్కెట్ డెవలప్ కాలేదు ఉన్న సరుకు విడుదల కావడంలేదు

తీవ్రమైన సంక్షోభము వచ్చింది. పండించిన రైతులకు గిట్టుపాటు ధర లేదు. రైతు పండించిన పంటకు పరిశ్రమలకు మధ్య ఉన్న తేడాను పోల్చడానికే ధరల విష

యములో స్టాండర్డైజేషన్ కావాలంటే ప్రభుత్వము మా మాటను ఖాతరు చేయలేదు. పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతముగా పెరుగుతున్నాయి రైతుకు గిట్టుబాటుధర రావడము లేదు. సామాన్య ప్రజలకు కొనుగోలుదారులకు మధ్య దళారీలు లాభపడు తున్నారు బ్లాక్‌మార్కెటర్స్, కల్తీదారుల ప్రభుత్వము విచ్చలవిడిగా ఎమర్జెన్సీక్రింద రక్షణ తీసుకొని రాజ్యపాలన చేశారు వ్యతిరేకించిన మమ్ములను ఇనుపపాదాలతో నొక్కారు. ఇప్పటికైనా ఈ ప్రజావ్యతిరేక విధానమును ప్రభుత్వము మార్చుకొన వలసి వుంటుంది ఈసారి ఎన్నికలలో ప్రజాస్వామ్యమా నియంతృత్వమా అనే రాజకీయ సమస్య వచ్చింది. ప్రజాస్వామ్యానికి విజయము కల్గింది నియంతృత్వానికి పరాజయము కలిగింది మన ఆంధ్రప్రదేశ్‌లో గెలిచిన గెలుపు కాదు ప్రభుత్వము జరిపిన అక్రమాలు వారికి మాయని మచ్చ రేపు ప్రజలు యిచ్చే తీర్పుకు ఇది భూమిక ప్రభుత్వము అనుమానపడవలసినదితప్ప ఇంకొకటి కాదని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను 1-00 p m.

Sri Ch. Parasuram Naidu (Parvathipuram) —Sir, I make bold to state that never before in the history of India had been committed such an atrocity against public life than since the year 1969 when the rule of Mrs Indira Gandhi had been set in I request you to kindly remember the picture of the first citizen of this country standing on the Himalayan height perpetrating crime and working against her own nominee, even the lowest in any village. If any one had resorted to this sort of conduct, what are we saying? "Well, what sorts of a man are you, what is your behaviour, what is your level? All sorts of abuse on the man, we are making. Then that is so, this lady sitting on the Himalayan tops, in the observation of the whole world, has the adaucity to commit this crime on her own nominee. She says Indiscipline has been set in, had been brought by persons of the opposition. Can there be a greater semblence of indiscipline, Sir? She threatened taking action against indiscipline, against every body, but having shown the seeds, she had to reap the fruit.

I am so sorry that the Governor's Address contains this sentence which reads. 'It is a matter of gratification that the Poll was conducted peacefully in all the parts of our State in the highest traditions of democracy which we all cherish" Sir, during Emergency, people have been put in jails illegally They were not allowed to come out even after declaration of elections They have been released in batches Such a distinguished parliamentarin, as Mr Madhu Limaye had been released only after a few days before elections. Mr. Raj Narayan who had filed nomination against her, was released long after election had commenced These are the traditions of fairness? Is it a fair conduct of election? In our State, when were the persons released? Are all the persons released at all

They had made preparation ever-since the conduct of the Narora camp They had equipped themselves with all the resources that were humanly possible. They have acquired money resources, material

resources They have the concentration of power at their disposal They have given the shortest time possible when were the elections announced ? It was on January 18th And then the last date for nomination was February 17th What was the time given ? 14 March was the last date when the meetings could be held Therefore, 21 days' time was given for meeting this formidable challenge and concentration of money resources Lakhs and lakhs of rupees have flown in I can show concretely one instance In the month of February, 50 thousand rupee notes were encashed into Rs 5 and Rs 10 notes by my good friend, the local Minister from Srikakulam area It was done at the State Bank of India It is a matter of record It cannot be denied, or questioned I am making a statment of fact What is the limit of election expenditure? It is Rs 35, 000, and my good friend the local Minister had cashed during the course of elections period Rs 50000 That is certainly an excess of the limit fixed In that constitutency, Rs 50,000 is the amount that had been spent If that is done, is it not corrupting elections Then what right have they to speak of morality and high standard of democracy? Democracy is a very hard task master and we cannot dis-serve it

One more point What is the other side of the picture? These people were given 21 days to tour about the constituencies which are, in some cases running over 150 mils in length and in some cases 60 miles in breadth with a population of approximately 9 lakhs, and many villages A candidate has no jeep, no car All cars in that area were mobilised Even the R T O has mobilised every vehicle available The man had to go on rickshaw I had some times to go on rickshaw Not even a vehicle was available This is, speaking of elections and high traditions of democracy We have known elections in other Countries that have been held Here it is really a matter of disgrace and shame that we speak of high traditions of democracy. that have been claimed to have been observed in the course of these parliamentary elections I am not really, blaming any indiv dual I am only saying how the public life in this country should have been so corroded with all sort of things Is there any sin in public life which has been left undone or which has not been left done during the course of these six years ? I do not confine myself only to the 19 months of Emergency

Now, Sir, coming to ths South, I submit that there is no doubt that 41 Seats had been secured out of 42 Is it really some thing of which credit can be taken? I really doubt it. I know how it was done. I know that that there is the Janatha wave also in the south in Andhra Pradesh also.

In Andhra Pradesh also what had happened during the last four days, everybody knows Everybody who had been in the election knows the ower and resource and corroding influence that has been

brought upon the middle sector of the electorate I submit with all humility that the days of good traditions of democracy have come in to sweep off those who have corroded and really corrupted the atmosphere of elections There is already a movement set afoot and I see the picture of many State Governments going off-Andhra will not be isolated Andhra and Karnataka will certainly be affected and the battle for fairness will be sharply fought out between the two opposing forces and that day is not far off My good friends sitting on the other side enjoying all those wrong practices-I do not want to use any strong language-enjoying these wrong places will certainly have to transfer themselves to this side, many of them are not finding a place here 1-10 p m

